ఁతి తీవ్రాలు, ఉత్తరాంగంలో దనిలు అతికోమలాలు. ఈ
చాలా సాధన చేయాలి.

ఉత్తరాంగం కనకాంగి స్వరాలు ఈ మేళంరాగం కాదు
వాది మయం. పూర్వాంగంలో రి, ఉత్తరాంగలో ని,
అంటే సాధారణ గాంధారమే, సాధారణగాంధారం,
ం వరుస స్వరాలు కనుకనే పాడటం కష్టం.ఉత్తరాంగంలో
ఁశృతిరిషభమై వరుసగా శుద్ధధైవతం, చతుశృతిదైవతాన్ని
వివాదిరాగంలో సంగీతవిలువలు తక్కువ ఉంటాయి.
వివాదిత్వం అంటే ఆదీ అర్ధం.

యంలో ఈరాగానికి కలావతిఅని పేరు. మూర్ఛన
దపమరిగమరిన రాగాంగం. సంపూర్ణం, షడ్జగ్రహం,
గును.

వ ఝంప వెంకటముఖి

ఖవతీ ఆది దీక్షితర్
రామదీక్షితర్ ఇది మూర్ఛనకారకమేళం కాదు.

ఈ గ్రంధ ముద్రణకు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారు
దయతో ధన సహాయము నొనర్చిరి.

వారికి నా కృతజ్ఞతా వందనములర్పించుకొనుచున్నాను.

ఇట్లు
బుధజన విధేయుడు:
నూకలచిన్నసత్యనారాయణ

దర్బారు.

దర్బారు 22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం. ఉపాంగరాగం రక్తిరాగం, వీర రసప్రధానమైనరాగం పురుషరాగం.

స్వరస్థానములు స,ప, లు గాక, చరి, సాగా, శుమ, చద్రై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

మూర్ఛన

ఆరోహణ స రి మ ప ద ని సా

అవరోహణ స ని స ద ప మ రి గా రి స

దర్బారు, నాయకి రాగాలు కవల రాగాలు దర్బారు పురుషరాగం వీరరసం, నాయకి స్త్రీరాగం. కోమలంగా ఉండి, శృంగారరసప్రధానరాగం.

షాడవ, వక్ర సంపూర్ణరాగం, వర్జ్యరాగం. ఆరోహణయందు 'గ' లేదు. కర్ణాటక శుద్ధమైన రాగం.

నీనీదప గాగారిస అన్యప్రయోగాలు రాగరంజకాలు

నీనీదప । అనునప్పుడు దసదా దసదస దప,
గాగారి స అనునప్పుడు రిమరీ రిమరిమ రిస అని పలుకుతుంది

ఇందలి గాంధారాన్ని దర్బారు గాంధారం అంటారు. నిషాధాన్ని కూడా దర్బారు నిషాదం అనవచ్చు.

ఈ రెండు కంపిత గమకాలు, ఇంకొక విశేషం ఏమిటంటే గాగారిస అనునప్పుడు కంపిత గమకం రిషభ మధ్యమాలయందు ఒక నిర్దిష్టలయయందు కంపిస్తూ, గాంధార స్థానాన్ని తగలదు. అలాగే నిషాధంకూడా. అంటే గాంధారంలో గాంధారం గాని, రిషభంలో రిషభంగాని లేక పోయినా ఈకంపించినప్పుడు గాంధారనిషాధాల ఛాయలు, శ్రోతలకు తోచేటట్లు చేస్తాయి. (భ్రమనుకలుగచేస్తాయి) (illusion) నిజానికి గమకం

ముఖ్యం. స్వరం ప్రాతిపదికమాత్రమే. రాగస్వరూపం ముఖ్యం. గాంధార నిషాదాలు దీర్ఘాలుగా గమకంగా పైవిధంగా పాడక, ఖరహరప్రియలో లాగా లేక హిందోళలాగానూ, పాడితే దర్బారు రాగస్వరూపానికి భంగం చేకూరుతుంది. కర్ణాటకసంప్రదాయంలో ఇట్లాంటి విశేషాలు ప్రత్యేకాలు అనేకంగా ఉన్నాయి.

రాగాలాపన మొదలైన మనోధర్మసంగీత శాఖలు పాడటానికి అనుకూలమైన రాగం. ఎక్కువ సేపు బాగుండదు. తగుమాత్రంగా బాగుంటుంది. చిన్నరాగం అయినా ఆకర్షణ కలిగిన రాగం.

దర్బారురాగంలో తానవర్ణం దర్బారురాగానికి లక్షణ లక్ష్య రచన. దర్బారు వర్ణాన్ని పాడితే రాగం అవగాహన అవుతుంది.

జీవస్వరాలు గ,ని
వాదిస్వరాలు గ,ని
గ్రహన్యాసస్వరాలు స,రి,ప,ద,
గ నిలు గ్రహన్యాసాలు కావు.

ఈ రాగనిడివి మంద్రపంచమం నుండి తారపంచమం వరకు గలదు.
ప̣ధ̣ని̣సరిమపదనిసరిమపి ।

పమరిగాగారిస । నిసధపమరి । సాసారిసనినిసదపదనిసా ।

ఉదయరాగం. అయిననూ ఎల్లవేళలా పాడవచ్చును.

సంక్షిప్తరాగలాపన

స్థా । రీపమరీగాగారిసరీస్థా । రిసనిసాప̣ । ధ̣ని̣సరీ । రీపమాదపమరీ। గాగారీసరీసా । రిసారీపమపా । మపదనిసాపా పదనీపా । దదపమ పపమరిగగరిస । రిసని̣సా । రిమపదనీసా । సానిరిసనిస। దప । మపదనిసరీసానిసా । పాదనిసరీరీస్గరిగాగారిసరి। రిపమరీగాగారిసరిసా। రిసని̣సధ̣ప̣ । మ̣ప̣ధ̣ని̣సాపా । పదనీసపా మదపమరీ గాగారిసరీ । రిసని̣సా ప̣ధ̣ని̣సరీ। రిసని̣సా।

రచనలు

1. ఆదితాళవర్ణం.
2. యోచన ఆది త్యాగరాజు
3. ముందువెనుక " "
4. రామభిరామ చాపు "

దివ్యమణి (జీవంతికా)

దివ్యమణి 48వ మేళం 8వవను చక్రంలో 6.వరాగం 'ష' ప్రస్తారం. సంపూర్ణం వివాదిరాగం.

స్వరస్థానాలు. స. ప, గాక, శురి. సాగా, ప్రమ, షద్రై, కాని.

స	రి	.	గ	.	.	మ	ప	.	.	ద	ని	స

పూర్వాంగం(సరిగమప) శుభపంతువరాళిస్వరాలు.

ఉత్తరాంగం లేక పదనిస నాటస్వరాలు.

ష ధై ఉండుటచేత ఇది వివాది రాగం అయింది.

పూర్వాంగం ఉత్తరాంగం స్వరాలు కలిపి పాడాలి. పదప । నిసరిగరిస । అని షద్రై, కా ని విడదీసి, పాడాలి.

వేంకటముఖి సంప్రదాయంలో ఈ రాగం 'జీపంతికా' రాగం, సంపూర్ణం, షడ్జ గ్రహం,

మూర్ఛన
ఆరోహణ స రి గ మ ప ద ని స
అవరోహణ స ని ప మ గ రి స
అవరోహణ యందు ధైవతం వర్జ్యం, ఎల్లప్పుడును గానము సేయదగును.

రచనలు
1.లక్ష్యగీతం క్షీరాబ్ధికన్యే త్రిపుట వేంకటముఖి.
2.కృతి · బృహదీశకటేక్షణ. ముద్దుస్వామిదీక్షితర్.
3. సంచారి మర్త్య సుబ్బరాయదీక్షితర్

జన్యరాగ మూర్ఛనలు.

1. జీవంతిని - సమపదనిస । సనిపమగస
2. శుద్ధగాంధారి - సరిగమనిస । సనిదనిప మ రిస
3. అమృతపంచమం - సరిగమదనిస । సనిదమగరిస
4. ఆదిపంచమం - సరిపదనిస । సనిదనిపమగరిస
5. కుంతలదీపకము - సమపదనిస । సనిదనిపమగస.

దీపకం

దీపకం 51వ మేళకర్త కామవర్ధని జన్యం
ఆరోహణ-స గ మ ప ద ప స
అవరోహణ-స ని ద ని ప మ గ రి స

స్వరస్థానాలు స, ప, గాక, శురి, అంగా, ప్రమ, శుధై, కాని

స	రి	.	.	గ	.	మ	ప	ద	.	.	ని	స

ఉపాంగరాగం, అపూర్వరాగం వక్రజౌడవ వక్రసంపూర్ణం. ఈరాగం త్యాగరాజస్వామి వారి సృష్టియే. ఈరాగమున ఇతర వాగ్గేయకారుల రచనలు కనిపించుటలేదు.

'కళలనేర్చిన' అను త్యాగరాజువారి కృతి యందు గల సడకలు, ప్రయోగములను బట్టి, మూర్చనను బట్టియును రాగామును ఏర్పరచుకొని పాడవలెను. రాగము స్వరకల్పన మితముగా పాడవచ్చును.

సంక్షిప్తరాగాలాపన. :-

సా । సగమపామగరిసా । సనిదనీ పదపసా । గమపా । పదపపాసా ।
సనిదని । పదపపసా । సనిదనీ పదపమగమగా । పమగరీసా । సగమపా ।
దపసా । సాగామాపా । పామగరీసా । సనిదా । నిపా । మపదపదాపసా ।
సనిదానీపా । పమగమగరిస । సనిదనీపా । దపసా । .

రచన

కళలనేర్చిన ఆది త్యాగరాజస్వామి.

ద్విజావంతి

ద్విజావంతి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం.

ఆరో స రి గ మ ప ద ని స

అవ స ని ద ని ద ప మ గ రి గ రి స ని ద ప రి స

స్వరస్థానాలు స.ప,గాక, చరి, అంగా శుమ, చద్రై, కైని, (సాగాఅన్యస్వరం)

స	.	రి	గ	గ	మ	. .	ప	.	ద	ని	.	స

భాషాంగరాగం, అపూర్వరాగం, ఔత్తరాహికరాగం. దేశీరాగం. దీక్షితర్ ఈరాగాన్ని హిందూస్థానీ సంగీతం నుండి కకర్ణాటకసంగీతంలోకి కి చొప్పించారు ఈరాగంలో త్యాగరాజస్వామి గాని, శ్యామశాస్త్రి వారు గాని రచనలు చేయలేదని తెలుస్తూంది.

ఆధునిక యుగంలో ద్విజావంతిరాగం కర్ణాటక సంగీతంలో ఒకభాగంగా అయి కర్ణాటకరాగం అయింది. ఈ ద్విజావంతి రాగాన్ని ఔత్తరాహిక సంగీత విద్వాంసులు "జైజైవంతి" అని వాడతారు. మనోధర్మసంగీత శాఖలు విజృంభించి, ఎక్కువసేపు పాడటానికి వీలులేదు. చిన్నరాగం. ఈవిధమైనరాగాలు వాటియందుండు ప్రసిద్ధమైన, రసవంతమైన కృతులమీద ఆధారపడి, వాటిద్వారా ప్రకాశిస్తో ఉంటాయి. అన్యస్వరమైన సాధారణగాంధారం మూర్ఛనలోనే ఉంది. ఆస్వరమే జీవస్వరం.

సంక్షిప్తరాగాలాపన.

స్థా । రిగమపమగమాగరీగారిసా । ససనిదప । రీ । రిరిగాసా । సానిధనిరీ ।
రిగమగారీ । రిగాస । రిగమపా । రీగమాదపపా । మానిదానీసా ।
సనిదపరీరీ । రిగమగగారిరీ । రిగాసా । సానినిదప । రీ;; సా । రిగమాగగారి
రిగారీసా । సారిస నీదాదపా । పాదపమగగారరీ । రిగమప మగమగ రీగారిసాని ।
ధనిరీ । రిగారీసా ।

రచనలు

చేత శ్రీబాలకృష్ణం <u>రూపకం</u> దీక్షితర్

అఖిలాండేశ్వరి ఆది దీక్షితర్

దుందుభి

దుందుభి 48వ మేళకర్త దివ్యమణి జన్యం

ఆరోహణ స రి గ మ ప ద ని స

అవరోహణ స ని ప మ గ రి స

స్వరస్థానాలు స.ప,గాక, శురి, సాగా, ప్రమ, షద్రై, కాని

స	రి	.	గ	.	.	మ	ప	.	.	ద	ని	స

ఉపాంగరాగం అపూర్వరాగం. ష ద్రై ఉంది కనుక, వివాదిరాగం. సంపూర్ణ జౌడవ రాగం.

ఈ రాగమునందు ఇతర వాగ్గేయ కారులరచనలు కాన వచ్చుట లేదు. ఈ రాగము త్యాగరాజస్వామి వారి సృష్టియే కావచ్చును.

సంక్షిప్తరాగాలాపన :—

స్తా । సరిగారిసనిప । ధనిసా । నిరిగారి । గమపా । దపమ
పదనిసనిసపమగారిగమపాదప పమగారిసా । సనిగారి । గమపా । గమపదనిసా ।
పదనిసారి । సరిగామాగారిసానసనిపదనిసా । నిపమ । పాదపమపాదనిపా ।
మపదనిసారిస సా నిపా । దదపామ । గా గమపదపమగారి రిసాసాని సారిససనిపా ।
పధనీసా । సనిసరీగారిస్తా । .

'ను జూచే కులశీలుల ఆది త్యాగయ్య.

దేవక్రియ

దేవక్రియ 22 ఖరహరప్రియ జన్యం.

మూర్ఛన

ఆరోహణ- స రి గ రి మ ప ద ప ని స

అవరోహణ- స ని ద ని ప మ గ రి స

స్వరస్థానాలు స.ప, గాక, చర్శి, సాగా, శుమ, చధై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం అపూర్వరాగం ఉభయవక్ర సంపూర్ణరాగం. ఈరాగం త్యాగరాజస్వామి వారు సృష్టించిన శతరాగ రత్నమాలికలో ఒకటి.

ఈ దేవక్రియ పేరుతో వేంకటమఖివారి సంప్రదాయంలో ఇంకొక రాగం ఉంది ఆ రాగం శుద్ధసావేరి. వేంకటముఖి వారి సంప్రదాయంలోనే శుద్ధసావేరి అని మరి యొక రాగం కలదు. మూర్ఛన సరిమపదన /సదపమరిస. కాని రిషభదైవతాలు శుద్ధాలుగా ఉంటాయి.

గ్రహస్వరాలు స

వాదిస్వరాలు స, ప, మ, రి, గ, ద, ని

జీవస్వరాలు అన్నిస్వరాలు జీవస్వరాలే,

వక్రం కనుక రాగం, స్వరకల్పన, కష్టం.

రచన

చిన్ననాటిమాట మరచితివో ఆది త్యాగయ్య.

దేవమనోహరి

దేవమనోహరి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం

మూర్ఛన
ఆరోహణ - స రి మ ప ద ని సా
అవరోహణ-స ని ద ని ప మ రి సా

స్వరస్థానాలు స, ప, గాక, చరి, శుమ, చధై, కైని.

స	.	రి	.	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగం, వర్జ్యరాగం ఆరోహణలోనూ అవరోహణలోనూ 'గ' లేదు. షాడవ వక్ర షాడవం

వాది స

సంవాదులు స - ప ; రి - ప ; రి - ద ; మ - ని ; మ - స ; ప-స ;

జీవస్వరాలు స,మ,ని.

గ్రహ న్యాసాదులు, స,రి,మ,ప,ద,ని. శృంగార రసప్రధానమైనది, రక్తిరాగం చిన్నరాగం. రాగం మొదలైన మనోధర్మ సంగీతరీతులు పాడవచ్చు. ఉప ముఖ్య రాగం గా పాడవచ్చు. రక్తిరాగాల్లో రెండవతరహాకి చెందినది. ఎక్కువ సేపు పాడటం ఉచితంకాదు.

మూర్ఛనని బట్టి - కృతిని బట్టి రాగమును పాడవచ్చు.
రచనలు
1. పలుకవదేమిరా ఆది త్యాగయ్య
2. నీకేల నాయెడ " "
3. ఎవరికై అవతార. చాపు "

దేవగాంధారి

దేవగాంధారి **29**వ మేళకర్త ధీరశంకరాభరణం జన్యం. భాషాంగరాగం కైశికనిషాదం అన్యస్వరం వీరరసప్రధానమైనరాగం.

మూర్ఛన
ఆరోహణ - స రి మ ప ద స - ఔడవం
అవరోహణ -1. ṡ ని ద నీ ద ప మా గా రీ స̣ వక్రసంపూర్ణం
2. ṡ ని ద ప మ గ రి స

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ṇ	ని	స	

స్వరస్థానములు స,ప,గాక చరి, అంగా, శుమ, చధై, కాని. కైశికనిషాదం అన్యస్వరం.

దనీదప అనేప్రయోగంలో కైశికనిషాధం వస్తుంది.

వర్జ్యరాగం. అరోహణలో గ,ని, లేవు అపురూపరాగం.

అవరోహణలో వక్రసంపూర్ణం. ఔడవ వక్రసంపూర్ణం, నిర్దుష్టమైన రూపం గల రాగం.

దేవగాంధారి, ఆరభి, కవల రాగాలు (Twins)

వాది స్వరాలు స, ప

సంవాదులు. స-ప ; స-మ ; రి-ద ; గ-ని ;
మ-ని ; ప-సే ;మ-సే ; గ-ద ;

జీవస్వరాలు - అంశస్వరాలు	రి, గ, మ, ని

గ్రహన్యాసస్వరాలు స, రి, ప

గ, మ, ద, ని,లు గ్రహన్యాసస్వరాలు కావు.

విశేషప్రయోగాలు. రీరీ గామప మగగారిరీస

రిమాగమాగగారిరీ,స

దనిసారిస నిసాని దనీదపా

నిదపమదా దనిసారిసనీసని దానిద పదనీసని దానిద పాదప.

సంక్షిప్తరాగాలాపన.

రీరీరీరీ రిమాగమాగగారీరీస । సారిగసారిగరీగరిసనిధా । ధనిసరీ । మపదా । నిసరీ । గమాగగారీరిసా । సారిగాసరిగరీగ రిససా దనిసారిస నిసాని ద నీదపా । పాదనిద మపదప పదనిద దపదప పమపమ మరిమరి రిసరిసధా

రిసా రీరీపామపా పాపా । పానిదనీదదాపా । నిదపమమదా ;; । నిదపమగరీ । ( ) । మాగగారిరీసా । సారిగా సారిగరీగరిసని దా । దనీదాపా పాదప మా... ,;;స । సారీ ;; గామపమాగగారీరీస సారిగాసా । సారిగరిసనిదా రీదాసా ।

రచనలు

1. క్షీరసాగరశయన ఆది త్యాగరాజు
2. సీతావర సంగీతజ్ఞానము ఆది త్యాగరాజు
3. క్షితిజారమణం ఆది దీక్షితర్
4. కరుణాసముద్రా ఆది త్యాగరాజు.
5. కొలువైయున్నడే ఆది త్యాగరాజు.

దేవామృతవర్షిణి

దేవామృతవర్షిణి 22 వ మేళకర్త ఖరహరప్రియజన్యం

మూర్ఛన

ఆరోహణ స రి గ మ ని ద ని స (సరిగమనిదనిపదనిస)

అవరోహణ సని ద ప మ గ రి స

స్వరస్థానాలు స, ప, గాక, చరి, సాగా శుమ; చద్వై, కైని.

స		రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం (వక్రసంపూర్ణం) వక్రషాడవ సంపూర్ణం. ఈరాగానికి ఖరహరప్రియకి చాలా సూక్ష్మమైన భేదం. నిదనిసా అనే వక్రప్రయోగం ఈరాగానికి ఉంది. సంపూర్ణరాగం అయిన ఖరహరప్రియలో కూడా ఇట్లాంటి వక్రాలు వేయటం ఉచితమే. అయితే ఈరాగంలో ఈ వక్రం వేసితీరాలి. రాగాలాపన మొదలైనవి ఈ రాగంలో వీలు లేదు. పదనిస, పదనీదనిసానిసా అనేవి విశేషప్రయోగాలు.

వాది స

సంవాదులు స - మ; రి - ద; గ - ని; మ - స;ప - స.

జీవస్వరాలు స,మ,ప,ని

గ్రహన్యాసాదులు: స, రి, మ, ప, ద.

రాగాలాపనకు, స్వరకల్పన నెరవు మొదలైన వాటికి ఉచితమైనరాగం కాదు. ఈ రాగం త్యాగరాజ-వారి సృష్టి

ఎవరని నిర్ణయించేదిరా ఆది త్యాగరాజు.

ధవళాంబరి (ధవళాంగ)

ధవళాంబరి 49వ మేళం. 9వ బ్రహ్మ చక్రంలో 1వరాగం 'ప' ప్రస్తారం సంపూర్ణం, వివాది. 'శుని' ఉంది కనుక వివాది.

స్వరస్థానాలు స,ప,గాక, శురి, అంగా, ప్రమ, శుధై, శుని

స	రి	.	.	గ	.	మ	ప	ద	ని	.	.	స

పూర్వాంగం కామవర్ధని స్వరాలు, ఉత్తరాంగం కనకాంగి స్వరాలు.

గమపదపామగరిగా । మపదపదా । సనిసరిగాగారిగారిసా। నినిసరిసనిసరిసనిసా। దపమగ మగారిసానిసా ।

పూర్వాంగం ఉత్తరాంగం కలుపుతో, పాడాలి. ద,ని లను విడ దీసిగాని, దీర్ఘాలుగాగాని పాడాలి.

వేంకటమఖి సంప్రదాయంలో ఈరాగం 'ధవళాంగ'రాగాంగం సంపూర్ణం షడ్జగ్రహం. ఆరోహణ యందు నిషాధం వర్జ్యం, ఎల్లప్పుడును గానం చేయదగును.

మూర్ఛన సరిగమపదసా । సనిదపమగరిస

చనలు

లక్ష్యగీతం - రాధాశుభగుణగణ, త్రిపుట వేంకటముఖి.

. కృతి - శృంగారాదినవరసాంబా - ఖండ ఏక, ముద్దుస్వామిదీక్షితర్

3. సంచారి మత్య - సుబ్బరాయదీక్షితర్.

జన్యరాగమూర్ఛనలు

ధవళాంగి — సమగమపదనిదస । సనిదపమగరిస

భిన్నహేరాళి — సమపదనిదస । సనిదపమగరిస

3. దేవగిరి — సరిమపదస । సనిదపమగరిగస

4. ధర్మిణి — సరిగమదనిస । సనిదమగరిస

5. ఛాయామారువ — సగరిగమదనిదస । సదనిపమగరిస

6. ధీరస్వరూపిణి — సరిగమపదనిస । సదనిదపమగస

7. దేవాభరణం సగరిగమదనిస | సనిదనిపమగరిస
8. నవరసచంద్రిక సరిగమదనిస | సదపగరిస
9. నవరస ఆంధాళి సగరిగమపదస | సదపమగరిగస
10. స్వరాభరణం సగమపదనిస | సనిదపమస.

ధన్యాసి

ధన్యాసి 8వ మేళకర్త హనుమత్తోడి జన్యం ఉపాంగం

మూర్ఛన

ఆరోహణ స గ మ ప ని స

అవరోహణ స ని ద ప మ గ రి స

వర్జ్యరాగం, ఆరోహణలో రి,ధ, లు లేవు ఔడవసంపూర్ణం కరుణ, భక్తి శాంతి రసప్రధానమైనది. ఎల్లప్పుడు పాడవచ్చు.

ఉదయం శ్రేష్ఠం స్వరస్థానాలు స,ప,లు గాక శుద్ధరిషభం, సాధారణ గాంధారం శుద్ధదైవతం,కైశికనిషాధం

స	రి	.	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

గమకంగా మూర్ఛన

ఆరోహణ సా గమగా మ పా పానినిసనీ సా
సా గా మ పా నీ సా

అవరోహణ స సని పధ ప మ మగ సరి సా
స ని ద ప మ గ రి స

వాది స్వరాలు స,ప

సంవాదులు స-ప; స-మ; గ-ని; మ-ని; మ-స; ప-స; రి-ద; గ-ద;

జీవస్వరాలు అన్ని జీవస్వరాలే

గ్రహన్యాసస్వరాలు స, గ, మ, ప, ని
రి, ద, లు గ్రహన్యాసాలుకావు.

అరుదుగా రి, ద లతో మధ్యమదురితకాలాల్లో సంగతి ప్రారంభించవచ్చును.; కాని న్యాసంఎప్పుడూ చేయకూడదు.

నాజూకైన రాగం నిర్దుష్టమైన రూపం, రసం, కలిగినరాగం. రాగంమూడుస్థాయిల్లో మంద్ర , మధ్య, తారస్థాయిల్లో విళంబ, మధ్య, ద్రుతలయల్లో చక్కగా రాణించే రాగం. సర్వ స్వరగమక, వరీక, రక్తిరాగం. భక్తిరసమైన పద్య ,శ్లోకపఠనానికి అనుకూలమైన రాగం కర్ణాటక శైలిలో ప్రత్యేకత కలిగినరాగం. కర్ణాటక శైలిని ప్రస్ఫుటించేరాగం. హనుమత్తోడి జన్యరాగాల్లో ముఖ్యమైనది. తోడి కుటుంబంలో రెండవ స్థానం కలిగినది ఉపముఖ్యరాగంగానూ, సందర్భాన్ని, విద్వాంసుని ప్రతిభని బట్టి ముఖ్య రాగంగాను కచ్చేరీలో పాడటానికి అవకాశం (scope) ఉన్నరాగం, ధన్యాసి. దీనిని విన్న తరువాత "ధన్యోస్మి" అనుకునేంత తృప్తిని ఇస్తుంది. రాగాలాపన, నెరవు స్వరకల్పన, తానం, పల్లవి బాగా పాడటానికి వీలున్నరాగం. పెద్దరాగాల్లో లెక్కపెట్టతగ్గది.

పనిసేదాప సగమరీస నిసససనిప పనినిపామగా సరినిసేపా ఇవి అపూర్వ ప్రయోగాలు.

రంజక ప్రయోగసహితక సంక్షిప్తరాగాలాపన.

సాగాపమగారిసాసారినిసాపాపాసానిసా | సగమపామగా | మగాగారీరీసా |
సగమపామగా | గమపదాప | పమగా | గమపనీనీ | నీసదాప | పాసనిసా |
పనిసారి సససనినీపనిసా | పనిసగరీస | సనిసదాప | పనిసామగరీసా |
సనిసాగమరీసా | పనిసరిసానినిసనీప | పనిపమగా | గమపనిసాగరిరిసాని
దపమగా | గమపనీనిసగరిరిసానిదపమగా | గమపనీసదాపమగా గమపనిదాపమగా
పమగారిసా | సారినిసాసాసనిసా |

రచనలు

1. శ్యామసుందరాంగ రూపకం త్యాగరాజు.
2. సంగీతజ్ఞానము ఆది "
3. నీచిత్తమునిర్మలమని చాపు "
4. మీనలోచనా చాపు శ్యామశాస్త్రి.

ధర్మవతి (ధామవతి)

ధర్మవతి 59వ మేళరాగం, 10యవదిశిచక్రంలో 5వరాగం. 'మ' ప్రస్థారం రాగాంగం సంపూర్ణం, సువాది.

స్వరస్థానాలు   స,ప,గాక, చరి, సాగా, ప్రమ, చద్రై, కాని

స	.	రి	గ	.	.	మ	ప	.	ద	ని	స

గ్రహం,వాది స.

సంవాదులు స -ప;   రి - ప;   రి - ద;   మ ని;   ప - స;

అన్నిగ్రహన్యాన స్వరాలే

ఈ మేళం రాగదశకుచేరుకుంటున్నది. ఈరాగం లో రెండు మూడు కృతులు ప్రచారంలోకి రావడంమూలంగా ఈరాగం ఒక రూపం సంతరించుకుంటున్నది.

పూర్వ ఉత్తరాంగ స్వరాలను కలుపుతూ దీర్ఘస్వర సమాసాలను పాడితే శ్రావ్యంగా ఉంటుంది. ఈరాగ రూపం కూడా తీసుకురావచ్చు. ఈరాగం చాలా 'అందంగా' క్రొత్తగా, వయ్యారంగా ఉంటుంది. కర్ణాటకబాణీలోని రంజని, మధువంతి అనే హిందుస్థానీరాగం ఈరాగ జన్యాలే.

ఈ రాగం 'రి' గ్రహంచేస్తే 16వ మేళం చక్రవాకం వస్తుంది.
'ప'   "   "   27వ   "   సరసాంగి   "

వేంకటమఖి సంప్రదాయంలో ఈరాగం 'ధామవతి' రాగం , షడ్జగ్రహం, సంపూర్ణం ఎల్లప్పుడుగానముసేయదగును. సగరిగమప, దపమపద సదాగరిస సదపమపగరిస అనునవి విశేషప్రయోగాలు.

రచనలు

1.లక్ష్యగీతం - హిమగిరీంద్రాత్మజే ఝంప. - వెంకటముఖి.

2.కృతి - పరంధామవతీజయతి త్రిసవికక దీక్షితర్

3.సంచారి - రూపకం, -సుబ్బరాయదీక్షితర్

4.భజన సేయరాదా - రూపకం -వాసుదేవాచారి.

ఇందు జన్యరాగములు

1.	ధౌమ్యరాగము	సరిగమపదస	I	సనిదపమగరిస
2.	రంజని	సరిగమదస	I	సనిదమగసరిస
3.	విజయశ్రీకంఠి	సగమపస	I	సనిదమగరిస
4.	విజయనాగరి	సరిగమపదస	I	సదపమగరిస

ధాతువర్ధని (ధైతపంచమరాగం)

ధాతువర్ధని 69వ మేళం 12వ ఆదిత్య చక్రము నందు 3వరాగం 'గో' ప్రస్థారం వివాదిరాగం, సంపూర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక, షరి, అంగా, ప్రమ, శుద్దై, కాని.

స	.	.	రి	గ	.	మ	ప	ద	.	.	ని	స

పూర్వాంగంలో షట్శ్రుతి రిషభం ఉందిగాన ఇదివివాదిరాగం. ఉత్తరాంగంలో మయామాళవగౌళ స్వరాలు ఉన్నాయి.

సరీగామపమగారీసా । గారిగామపా । పదని సారీసా సనిదపమ । గమగా । రీగారీ । సారీసా । సానిదపా । పదనిసరీసా । గారి గా । మపదపమగా । రీగామపా । పదనిస రీరీసా । నిసనిదపమగా రిగారిసాసా నిదపదనీదనీసరీసా

ఈ ప్రయోగాలు పాడాలి.

వేంకటమఖి సంప్రదాయంలో ఈరాగం "ధైతపంచమం"

మూర్ఛన సరిగమపదనిస సనిదపమరిగాస

రాగాంగం, సంపూర్ణం, షడ్జగ్రహం. అవరోహణయందు రిషభంవక్రం. అన్నివేళల గానము సేయదగును.

ఇందు, మ ప ద సా, నిపనిసా, సనిపమప, దపమపరిగసా అను ప్రయోగములు కలవు.

రచనలు

1.లక్ష్యగీతం - రుద్రతురూర-ధృవ-వెంకటమఖి.

2.కృతి -మాతంగీమరకతాంగి – సుబ్బరామదీక్షితర్

3.సంచారి -రూపకం _ సుబ్బరాయదీక్షితర్.

ఈరాగనిషాధమును గ్రహముచేసిన 13వమేళం గాయకప్రియవచ్చును.

ఇందు జన్యరాగమూర్ఛనలు

1.ధైతపంచమము సరిగమపనిపస । సనిదనిపమరిగమరిస

2.కుంతలసింహారవము సరిమపమదనిస । సదపమరిస.

ధీరశంకరాభరణం

ధీరశంకరాభరణం 29 వ మేళకర్తరాగం 5 వ బాణచక్రం 5 వ రాగం, ము ప్రస్తారం, సంపూర్ణం.

స్వరస్థానాలు స, ప, గాక, చరి, అంగా, శుమ, చద్రై, కాని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	.	ని	స

ధీర అనేపదం శంకరాభరణానికి చేర్చి 72 వ మేళకర్త పధకానికి సరిపోయేటట్లుగా చేసేరు కాని ఇది శంకరాభరణమే ఇది మూర్ఛన అదిరాగం ధీరశంకరాభరణం మూర్ఛన, శంకరాభరణంరాగం ధీర అను పదం చేర్చటంతో మేళసంఖ్యచక్రం, ప్రస్తారం తెలుస్తాయి. శంకరాభరణం గూర్చి విపులంగా ప్రసిద్ధరాగాలలో ఉన్నది.

ధీర శంకరాభరణంలో అనేక జన్యాలు ఉన్నాయి. ఇది కూడా సర్వస్వర మూర్ఛన కారకమేళం.

శంకరాభరణ రాగలక్షణంలో మూర్ఛనలు ఈయడం జరిగింది.

వెంకటమఖి సంప్రదాయంలో కూడా ఈరాగాన్ని ధీరశంకరాభరణం అంటారు

రచనలు

1. లక్ష్యగీతం రిపుబలఖండనురే మఠ్య వెంకటముఖి
2. కృతి సదాశివముపాస్మహే ఆది దీక్షితర్
3. "అక్షయలింగలిభో — మిశ్రేక"
4. "శ్రీదక్షిణామూర్తి — ఝంప"
5. "నాగలింగంది" — ఆది
6. "శ్రీకమలాంబికయా రూపకం"
7. "శంకరాచార్యం ఆది సుబ్బరాయ దీక్షితర్
8. "మహాశక్తి రూపకం"
9. అష్టాంగయోగ ఆది ఎట్టప్పమహరాజు
10. శారదే సదా్నయే త్రిసఏక కృష్ణస్వామి అయ్యర్

11. శంకరాభరణ ఏక" కృష్ణస్వామి అయ్యర్

12. శంభోజగదీశ ఆది రామస్వామిదీక్షితర్

13. వాహనావళ్లీమణావా ఆది ఎట్టపురం రామదాసు

14. తాన వర్ణం ఆట

15. సంచారి రగణమఠ్యతాళం - సుబ్బరాయదీక్షితర్.

ధీరశంకరాభరణ రాగంలో జన్యరాగాలు వాటి మూర్ఛనలు

1. కేదారము సమగమపనిస । సనిపమగమదమగరిస
2. ఆహిరినాట సమగమపదనిస । సనిపదనిపగమగస
3. మాహుం సరిగరిమపని । దపమగరిస
4. కోలాహలము సపమగమపదనిస । సనిదపమగరిస
5. జనరంజని సరిగమపదపనిస । సదపమరిస
6. బ్యాగు (బేహగ్) సగమపనిదనిస । సనిదపమగరిస
7. హంసధ్వని సరిగపనిస । సనిపగరిస
8. పూర్ణచంద్రిక సరిగమపదపస । సనిపదపమగమరిస
9. దేవగాంధరి సరిమపదస । సనిదపమగరిస
10. ఆరభి సరిమపదస । సనిదపమగరిస
11. నవరోజు సదనిసరిగమప । మగరిసనిదప
12. అఠాణా సరిమపనిస । సనిదపమగరిస
13. జులావు పనిసరిగమప । మగరిసనిపని
14. కన్నడ గరిసరిగమపమదనిస । సనిసదపమపగమరిస
15. బిలహరి సరిగపదస । సనిదపమగరిస
16. శుద్ధసావేరి సరిమపదస । సదపమరిస
17. నాగధ్వని సరిసమగమపనిదమపనినిస । సనిదనిపమగస

18. శుద్ధవసంతం సరిగమపనిస । సదనిపమగరిస

19. ధీరమతి సగరిగమపమనిదస । సనిపదసపమగరిస

20. బేగడ సగరిగమపదనిదపస । సనిదపమగరిస

21. వివర్ధని సరిమపస । సనిదపనిదమగరిస

22. సింధురాగం సరిగరిమపస । సనిదపనిదమగరిస

23. పూర్వగౌళ సరిమగరిమపనిదనిస । సనిదపమగరిస

24. శుంభక్రియ సగరిమపనిస । సనిపనిమగరిస

25. గౌతమల్లారు సరిమపదస । సనిదమగరిస

26. గరుడధ్వని సరిగమపదనిస । సదపగరిస

ధేనుక

ధేనుక 72 వ మేళకర్తల పథకంలో 9 వ రాగం, 2 వ నేత్రచక్రం 'గో'ప్రస్థ

స్వరస్థానాలు స,ర,గి,మ,ప,ద,ను. స, ప,గాక, శురి, సాగా, శుమ, శుద్రై, కాని

స	రి	.	గ	.	మ	.	ప	ద	.	.	ని	స

తోడికి కాకలినిషాదం

పూర్వాంగం తోడి ఉత్తరాంగం మాయమాళవగౌళ

అనుకుంబ పాడటం సులభం

నిర్దుష్టరూపం కలిగినరాగం ఈ మేళాన్ని రాగంగాప్రసిద్ధికి తెచ్చిన ఫ త్యాగరాజస్వామి వారిదే.

ఈరాగంలో గల సాధారణ గాంధారాన్ని గమకం లేకుండా పాడటం సంప్రదా అయింది. అలాగైతే ధేనుక రూపాన్ని తీసుకురావచ్చు. పూర్వాంగస్వరాలు ఉత్తరాం రాలు కలిపి సంగతులుగా పాడితే ధేనుక ప్రత్యేకరూపం వస్తుంది. లేకపోతే ఆ తోడి పాడుతో కాకలినిషాధం పాడుతోన్నట్లు ఉంటుంది.

గమపదనిదప। గారిసనీదవ। పమగారిసనిధా।

సరిసనిదపమగా। పదనీదపమగారిస।

ఈ ప్రకారం పొడవుగా ఉండే స్వరసముదాయాలు పాడితే శ్రోతలలో రాగం గురి సందేహాలు రావు. రాగం ప్రతిపాదన జరుగుతుంది.

జీవస్వరాలు గ, ని,

వాదిస స.

సంవాదులు స- మ; స - ప ; రి - ద ;

ఈ రాగాన్ని (మేళాన్ని) వెంకటమఖివారి సంప్రదాయంలో ధునిభిన్నషడ్జం అంట

రచనలు

1. గీతం రసికకుశలవ ఝంప వెంకటమఖి
2. తానం వెంకటమఖి

3. కీర్తన శ్రీగురుగుహమూర్తికి నేశిష్యుడైయున్నానురా త్రిసేక పొన్నయ్య.

4. సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్

5. తెలియలేదు రామ ఆది త్యాగరాజు

ఇందు జన్యాలు

1. శోకవరాళి సగమనిదపమగరిస

2. టక్క- సగమపమదనిస - సనిదపమగరిస

3. మోహననాట సగామపదపమపనిసా సనిపదపమగస

4. భూపాలం సరిగమపదస సదపగరిస (వేంకటమఖి సంప్రదాయ ప్రదర్శిని)

5. ఉదయరవిచంద్రిక సగమపనిస సనిపమగస సం" సం" ప్ర"

ఇది మూర్ఛన కారకు రాగము

ఈరాగం రిషభగ్రహం చేస్తే 66 వ మేళం చిత్రాంబరి

" మధ్యమం " 55 వ షణ్ముఖప్రియ

" ధైవతం " 35 వ రాగం శూలిని, వస్తాయి.

నఠభైరవి (నారీరీతిగౌళ)

నఠభైరవి 20వ మేళరాగం. 4వ వేద చక్రంలో 2వ రాగం, శ్రీప్రస్తారం. సంపూర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక, చరి, సాగా, శుమ, శుద్దైకైని.

స	.	రి	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

వివాదిస్వరాలు లేని రాగాలను సువాది రాగాలనవచ్చు. ఇది సువాదిరాగం.

ఈరాగం భైరవి యొక్క జనకరాగం. మూర్ఛన కారక మేళరాగం.

స . రిగ . మ . పద . ని . స. నఠభైరవి.

ని . సరి . గ . మమ . ద . ని చ్యుతపంచమతోడి

ద . నిస . రి . గమ .. ప.ద శంకరాభరణం

ప . దని . స . రిగ . మ . ప ఖరహరప్రియ.

మ . పద . ని .సరి . గ . మ తోడి.

గ . మప . ద.ని స.రి . గ కళ్యాణి

రి. గమ . ప . దని . స.రి హరికాంభోజి

ఈరాగంలో కొన్ని కృతులు ఉండటంచేతనూ సువాదిరాగం అవటంచేతను ఈ గం రాగదశను చాలావరకు చేరుకొన్నది. చాల అందమైన సుకుమారమైనరాగం .

గ్రహన్యాసం స, అన్నిస్వరాలు గ్రహన్యాసస్వరాలే.

వాదిస్వరం స,

సంవాదులు స-మ; స-ప; రి-ప; గ-ద; గ-ని; మ-ని; మ-స; ప-స;

ఈమేళంలో అనేక జన్యరాగాలు ఉన్నాయి. సంవాదులు ఎక్కువగా ఉండటం సంగీతవిలువలు సహజంగా అధికంగా ఉన్నరాగం. ప్రపంచసంగీత రీతులలో

ఎక్కువగా వాడేరాగాల్లో ఇది ముఖ్యమైనది.

ఈ రాగం గమకయుక్తంగానూ బాగుంటుంది.

గమకంలేకపోయినా శ్రావ్యంగానే ఉంటుంది.

సంక్షిప్తరాగాలాపన

స్సారిగమపదనిదపా | మగరీ | సనిధనిధనిసా | రిగపమగరిసా | రిగమా | పదనీ దధ పా | పాదపమాగారీ | గమపదనీదాపా | దపమపదనీ | దపమా | పదనిసా | దనిసా నిసరినీదపమగరిగస | నిధప్పా | పధనిసరిగమాపదనిసా | పదనిసరీ గారీ గరిసనిదానిసరిగమాగారీ | గరిసనిసా | సనిదపపదనీదపమా | మపదమ పమగరీ గరిసనిధదనిధనిసా. |

వేంకటముఖి సంప్రదాయంలో ఈరాగం పేరు 'నారీరీతిగౌళ' మూర్ఛన సారిగామనిదపనినిసా సనినీదమాగగరిస. రాగాంగం సంపూర్ణం, నిషాధగ్రహం అరోహణయందు ధైవతం వర్జ్యం ఘనరాగం సా.యంకాలము గానము సేయదగును. ఈ రీతిగౌళరాగమునకు నీ, సా, గ, గా, మా, జీవస్వరాలు న్యాసస్వరములు రచనలు

1. లక్ష్యగీతం ఈశ్వరీలక్కుమా గీర్వాణి ఝంప వేంకటముఖి.
2. చిట్టతానము.
3. శ్రీనీలోత్పలనాయికే రూపకం దీక్షితర్
4. సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్.

ఈపైరచనలు రీతిగౌళరాగమునందు ఉన్నవి. ఆధునిక కాలములో రీతి ఖరహరప్రియ నందు 'నారీరీతిగౌళ' అసంపూర్ణమేళ మేగాక శుద్ధధైవతము గమనార్హము.

ఇందు జన్యరాగాములు

1. అమృతవాహిని సరిమపదనిస | సనిదమగరిస
2.అభేరి సగమపనిస | సనిదపమగరిస
3. ఆనందభైరవి సగరిగమపదపనిస | సనిదపమగరిస
4.ఇందు ఘంటారవము సగమపదపని | దపమగరిసని
5.ఉదయరవిచంద్రిక సగమపనిస | సనిపమగస
6.కమాలాతరంగిణి సరిగమపదనిస | సనిదపమరిస
7.కన్నడ సగమపదస | సనిదమగస. జన్యరాగాలు.
8.కనకవసంతం సగమపనిదస | సనిదపమగరిస
9.కోకిలవరాళి సరిగరిమపదనిదస సదనిదపమరిగరిస
10. ఘంటారవము సరిసగమపనిస | సనిదపమగరిస
11. చాపఘంటారవము సగామపనీ | దమాగరిసని
12. జింగ్లా సరిగమపదనిదసప | సనిదపమగరిస
13. దేవక్రియ సరిగమనిదని | పదమగరిసని
14. నారాయణదేశాక్షి సరిగమపదని | నిదపమగరిసని
16. నీలవేణి సరిగమపదనిదస | సదపమగరిస
17. పూర్వభైరవి సరిగమపనిదనిస | సనిదపమగరిస
18. పూర్ణషడ్జమం సపమపదపస | సనిదమగరిసా
19.భైరవి సరిగమనిదనిస | సనిదమగరిస
20.భువనగాంధారి సరిమపనిస | సనిదపమగస
21.మాంజి సరిగమపదనిస | సనిదపమగారిస
22. మార్గహిందోళం సరిగమపదనిస | సనిదపమగస
23.రాజరాజేశ్వరి సరిమపదస | సనిదపమగరిస
24.రీతిగౌళ సగరిగమనిదమనినిస | సనిదమగమపమగరిస
25.శుద్దదేశి సరిమపదనిస | సనిదపమగరిస
26.శుద్ధసాళవి సగమపనిస | సనిపమరిస
27.సారమతి సరిగమపదనిస | సనిదమగసరిస

28.సారంగకాపి సరిపమరిపరిమపనిస | సనిదపమగరిస

29. హిందోళవసంతం. సగమపదనిదస | సనిదపమగదమ

30.హిందోళం సమగమదనిస | సనిదమగస.

నభోమణి

నభోమణి 40వ మేళకర్త నవనీతము జన్యం

ఆరోహణ సగరిగమపస

అవరోహణ సనిదపమగరిస

స్వరస్థానాలు స,ప,గాక, శురి,శుగా, ప్రమ, చద్రై,కైని.

స	రి	గ	.	.	.	మ	ప	.	ద	ని	.	స

అపూర్వరాగం ఉపాంగరాగం. శుద్ధగాంధారం ఉంది గనుక వివాదిరాగం. వక్రఔడవ సంపూర్ణరాగం. ప్రాచీనరాగం కాదు. త్యాగరాజస్వామివారే ఈ రాగన్ని సృష్టించారు. ఈ రాగమున ఇతర వాగ్గేయకారుల రచనలు లేవు.

సంక్షిప్తరాగాలాపన.

సా । నగారీగమా । మామగగా । గరిరీసా । సానిదాపాసా । పాసారిరిసా । గా।గా రిగమా । పాసనిదపమగామా । పససనినిదాదప । పమగరిగామా । పాసా । పాసా రిసరీరీ। గారిగమా। గమపమగరీసా । సానీదా। పనినిదప। పనిదప । మదపమగా । గామపమగా। రీసా। సారిరినినిదపాస్తా రీరీరీ,రిససా ।

రచన

నాయెడవంచన సేయకురా ఆది త్యాగరాజు.

నవనీతం, (నభోమణి)

నవనీతం 40వ మేళకర్త 7వ ఋషిచక్రంలో 4వరాగం భూప్రస్తారం. సంపూర్ణం వివాది.

పూర్వాంగం వివాది(శుగ) ఉత్తరాంగం సంవాది. స్వరస్థానాలు స,ప, గాక, శురి, శుగ. ప్రమ, చద్రై, కైని.

స	రి	గ	.	.	.	మ	ప	.	ద	ని	.	ṡ

పూర్వాంగంలో శుగ ఉండటం చేత వివాదిరాగం.

గమపదనిసా | నిదపమగమాగాసరిస | పమగాసరిస | దనిసరిసా | గమపమగా| నరిసాగామపామ| అనే ప్రయోగాలు శ్రావ్యంగా, సులభంగా, వివాదిత్వం లేకుండా ఉంటాయి.

వేంకటముఖి వారి సంప్రదాయంలో (సంప్రదాయప్రదర్శిని ప్రకారం) దీనిని నభోమణి అంటారు.

మూర్ఛన సగరిమపదనిస| సనిదపమగరిస రాగాంగం సంపూర్ణం, షడ్జగ్రహం, ఎల్లప్పుడు పాడదగును..

రచనలు

1. లక్ష్యగీతం హేరంబ త్రిపుట వేంకటముఖి.
2. చిట్టతానం
3. కృతి నభోమణిచంద్రాగ్నినయనం త్రిపుట ముద్దుస్వామి దీక్షితర్
4. సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్

జన్యరాగాలు

1. నభోమణి సరిసరిమపస| సనిదపమగరిస
2. నవరసకుంతలి సమపదనిస| సనినపదమగరిస
3. నాగవేళావళి సరిగమదస| సనిదమగరిస

నవరసకన్నడ

నవరసకన్నడ, 28వ మేళకర్త .హరికాంభోజ జన్యం

మూర్ఛన

ఆరోహణ సగమపసా

అవరోహణ సనిదమరిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి, అంగా, శుమ, చద్రై, కైని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగం వర్జ్యరాగం, ఆరోహణలో రి,ద,ని లేవు అవరోహణలో, ప లేదు స్వరాంతర షాడవరాగం

అవరోహణలో గాని ఆరోహణలోగాని నాలుగు స్వరాలే ఉంటే దాన్ని స్వరాంతరం అంటారు. ఈరాగంలో ఆరోహణలో నాలుగు స్వరాలు ఉండటం విశేషం స్వరాంతరం చాలా అరుదుగా ఉంటుంది.

ఈరాగం క్రియాంగ రాగాలకోవలోకి వస్తుంది. వీరరస ప్రధానమైనది. దీనికి నిర్దిష్టమైన రూపం ఉంది. కంపవిహీనరాగం. గాత్రంకంటేకూడా వాద్యం మీద ఈరాగం విశేషంగా రాణిస్తుంది.

వాది స

సంవాదులు స-మ; స ప; మ స; ప స; ని-మ; ప రి;

జీవస్వరాలు స,గ,ప,ని.

గ్రహన్యాసాదులు స,గ,ప.

రాగం పాడటం బాగుండదు. వాద్యంమీదన వాయించవచ్చు. మధ్యమకాలందురిత కాలల్లో రాగం బాగుంటుంది.

రచనలు

నినువినానామదెందు రూపకం త్యాగరాజు.

నళినీకాంతి

నళినికాంతి రాగం 29వ మేళకర్త ధీర శంకరాభరణజన్యంహ్యం
మూర్ఛన

ఆరోహణ సగరిమపనిసా సనిపమగరిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి;అంగా; శుమ;కాని ఉపాంగం, వర్జ్యరాగం మూర్ఛనలో 'ద' లేదు. వక్రషాడవషాడవరాగం. రక్తిరాగం. అర్ధకంపితరాగం. అనగా ఎక్కువగా గమకం ఇవ్వనక్కరలేదు. గమకరాగంకాదు.. వరీకరాగం. స్వరాలు శుద్ధంగా (plain) పడితేనే రాగచిత్రాన్ని బాగా చిత్రీకరించవచ్చు చాలా రక్తిరాగాలకు త్యాగరాజస్వామి రూపం, గౌరవం ప్రసాదించారు. అట్లాంటిరాగాల్లో ఇది ఒకటి.

స్వరస్థానాలు

స	.	రి	.	గ	మ	.	ప	.	.	.	ని	స

గమగంగా మూర్ఛన

ఆరోహణ

స గ <u>గరి</u> మ ప <u>సని</u> సా

స గ రి మ ప ని సా

అవరోహణ

స సని ప పమమా గ గరి రిససా

స ని ప మ గ రి స

రాగాలాపన స్వరకల్పనమాత్రం చాలాసేపు పాడవచ్చు నెరవు తానం పల్లవి పాడడం ఆచారంలేదు కాని పాడగలిగితే పాడటానికి అవకాశం ఉన్న రాగంమంద్ర మద్యతార స్థాయిలో మధ్యమ దురిత కాలాల్లో పాడవచ్చు.

వాది స

సంవాదులు స-ప; రి-ప; స-మ గ - ని; ప-సా; మ-స;

అన్నిస్వరాలు గ్రహ, అంశ, న్యాసస్వరాలే.

సంక్షిప్తరాగాలాపన.

గారీమపా | మపనీపా | మమగరీ | మాగారీసా | నిపనిసగరీ | నిసగారిమాపా | మనీమామగగారి రిసా | గారీమాపానీసానీపా నీసా | సనిపా నిసా | సాసాగారీ పగారిససానిసా | పనిసాగారీమాగారిససా నిసగారిమపమగ రిసా | నిసగరిస నిపనిసరినిసా | పానిమపా మగగారిసా నిసగరిసనిపా నిసరీససా..|

రచనలు

1. మనవి ఆలకించరా ఆది త్యాగరాజు

2. శిరిశిరక్కుమేని త్రిపుట అరుజగిరినాధర్

3. నీ పాదమేగతి రూపకం జి.యస్. బాలసుబ్రహ్మణ్యం

నాగగాంధారి

నాగగాంధారి 20వ మేళకర్త నఠభైరవి జన్యం
మూర్ఛన
ఆరోహణ సరిమపనిదమపనిసా
అవరోహణ సనిదపదమగరిగస

స్వరస్థానాలు స,పగాక, చరి.సాగా శుమ, శుధై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

ఉపాంగరాగం వర్జ్యరాగం ఆరోహణలో 'గ' లేదు వక్రషాడవ

వక్రసంపూర్ణం

వాది స.

సంవాదులు సప; సమ; రిప; గ–ద; గని; మ–ని; మ–స; ప–స;

జీవస్వరాలు స,మ,గ,ప,ద,ని

గ్రహన్యాసాలు స,ప,రి,మ

చిన్నరాగం రాగాలాపన మొదలైన మనోధర్మసంగీతరీతులకు అనుకూలమైనరాగం కాదు. కృతి మీద ఆధారం అయినరాగం.

రచనలు
సరసిజనాభసోదరి రూపకం దీక్షితర్

ఈ రాగం 28వ మేళకర్త హరికాంభోజ జన్యం

ఉపాంగరాగం వర్జ్యరాగం, రిషభం,. నిషాధం వర్జ్యం ఔడవరాగం
మూర్ఛన
ఆరోహణ సగమపదస
అవరోహణ సదపమగస
స్వరస్థానాలు స,ప,గాక అంతరగాంధారం, శుద్ధమధ్యమం. చతుశ్రుతి ధైవతం,

స్వరస్థానాలు

స	.	.	.	గ	మ	.	ప	.	ద	.	.	స

ఈరాగం మధ్యమం గ్రహం చేస్తే హంసధ్వని వస్తుంది.

నాగస్వరావళి స .. .. . గమ . ప . ద .. స

హంసధ్వని ప . . . నిస . స . రి . గ

రక్తిరాగం. అపూర్వరాగం అన్నివేళలా పాడవచ్చు. మూడుస్థాయిలులోనూ మూడు లయల్లోనూ పాడవచ్చు. భక్తిరసప్రధమైనరాగం.

వాది స; సంవాదులు స-ప; గ-ద; స-మ; ప-స; మ-స;

అన్ని జీవస్వరాలే

నిర్దుష్టమైన రూపం ఉంది రసభావాలు ఉన్నాయి. శ్రోతలలో ఎక్కువ పరిచయం ఉన్నరాగం కాకపోయినా అందంగా ఉంటుంది.

రాగాలవన మొదలైన అన్ని మనోధర్మసంగీతశాఖలకు అవకాశం ఉన్నరాగం

గమకంగా మూర్ఛన

ఆరోహణ

స గ గాపమ పపసదా దసా
స గ మ ప ద స

అవరోహణ

స దనదా ప పమమా గ గసా
స ప మ గ స

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

గామపమమ గాసా । సాగగదసా । దనగమపమగా । మగమపా మగపప మగసా దాసా గమపా । గమపదనదాప । మాగా । గమపాదదపమగా । గమపదనదస దా పమ ; మపదసా సదపమగా । గమపదసా పనదసా । సగమగ సగదసా దనగ మపమగాసా । సగమగసద సగాసా దసదాపమా; గమపామపదా పదసాద సదాప మాగపమగసాసగాదసా పసదసా.।

రచనలు

శ్రీశంకరగురువరం రూపకం.

నాగానందిని (నాగాభరణము)

సారిగానందిని 30 వ మేళకర్త 5 వ బాణచక్రంలో 6 వ రాగం. సంపూర్ణం స్వరస్థానాలు స, ప, గాక, చరి, అంగ, శుమ, షట్టై, కాని

స	.	రి	.	గ	మ	.	ప	.	.	ద	ని	సఀ

ఇది వివాదిరాగం. పూర్వాంగం శంకరాభరణం స్వరస్థానాలు కలిగి ఉంది. ఉత్తరాంగంలో 'ప' షట్శ్రుతి ధైవతం అనగా కైశికనిషాధం. షట్టై కాకలినిషాదం వెంటనే పై షడ్జమం పాడటం కష్టం అలవాటు చేసుకోవాలి. స్వరస్థానాలు మీద పూర్తిగా అధికారం కావాలి. ఆ యా నాదాలు మనస్సుకి పట్టాలి. గొంతులో పలికించాలి ఆ సూక్ష్మభేదం గుర్తించడమే సంగీత జ్ఞానంలో ఒక అంశం.

పూర్వాంగ ఉత్తరాంగాలు కలిపిపాడాలి. ఇది రాగదశకు చేరుకోలేదు. ప్రతిభతో పాడి లకు రాగాన్ని పరిచయం చేయాలి.

పదాప, నిసరీస సనిస। దాప, నిసరినిసా।

పదపమపా। మగరిసనిసా। అని ద, ని, లను విడదీస్తూ పాడితే సులభం. దనిస లు వరుసగా పాడటం కష్టమేగాక, వివాదిత్వం కూడా ఉంటుంది. దీన్ని కూడా అందంగా సుందరంగా పాడుతూ సంగీత రసానికి తోడు అద్భుత రసాన్ని శ్రోతలలో నెలకొల్పవచ్చును. నిలు దీర్ఘాలుగా పాడవచ్చు. నిదనిపదనిసనిదాప మగరిసనిద్దాప దానిసరిగమపదాపమప దానీ నీదానీదాప దామపాదానీసా మగరిసనిదాప అని పాడగలిగితే అందంగా ఉంటుంది.

ఇది మూర్ఛన కారకమేళం గాంధారాన్ని గ్రహంచేస్తే 44 వ మేళకర్త 'భవప్రియ వస్తుంది. పంచమాన్ని గ్రహం చేస్తే 34 వ మేళకర్త వాగధీశ్వరి వస్తుంది.

వెంకటముఖి సంప్రదాయంలో ఈ మేళాన్ని నాగాభరణము అంటారు. మూర్ఛన సరిగమపనిదనిస సనిపమగమరిస మగరిస రాగంగం సంపూర్ణం షడ్జగ్రహం ఎల్లప్పుడు పాడదగును.

రచనలు

1. లక్ష్యగీతం శ్రీరంగధామ రగణమఠ్య వెంకటమఖి.
2. చిట్టతానం

3. కీర్తన నాగాభరణం 'నాగభరణం' ఆది దీక్షితర్

4. సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్

5. సత్తలేనిదినము ఆది త్యాగరాజు.

ఈరాగంలో జన్యం

1. సామంతం సరిగమపదనిస । సనిదనిపమగరిస

2. ప్రతాపకోకిలం దపమపదనిస । సనిపమగస

3. సోమభూపాలం సరిమపమదస । సదనిపమగరిస

4. హంస గాంధర్వము. సరిగమపస । సనిదనిపమరిస

నాటరాగం 36వమేళకర్త చలనాట జన్యం 72మేళకర్తల పథకంలో సరిపోవడం కోసం నాటరాగాన్నే సంపూర్ణంగా చేసి 'చల' అనేపదాన్ని కపటయాది సూత్రానికి సరిపోయేటట్లు చేర్చారు. నాట చాల పురాతనరాగమే. నాట ఘనరాగం ఘనరాగాలు అయిదు అవి వరుసగా నాట, గౌళ, ఆరభి, వరాళి, శ్రీరాగం ఘనం అన్నా మధ్యమకాలం అన్నాతానం అని అర్థం ఈ అయిదు రాగాలు వీణ మీద తానం వాయించడం మొదటినుంచి ఆచారం సంప్రదాయం ఘనంఅంటే అసలు అర్థం గొప్పది ఉదాత్తమైనది అని అర్థం ఈరాగాలు అయిదు గొప్పవి అవడంమూలంగా ఈ అర్థం కూడా సరిపోతుంది.

మూర్ఛన

సరిగమపదనిస 1.

ఆరో సరీగమపనిస 2.

ఆరో సగమపనిస 3.

అవరోహణ

సనిపమగమరీస 1.

అవ సనిపమరిసా 2.

స్వరస్థానాలు స,పలు కాక

షట్శ్రుతి రిషభం; అంతరగాంధారం, శుద్ధమధ్యమం.

స	.	.	రి	గ	మ	.	ప	.	.	ద	ని	స

గమకంలో ఈరాగమూర్ఛన

ఆరోహణ

సరీ, గ మ ప పదా, నిస
రీ గ మ ప ద నిస

సని ప పపమా రీ రిసా
సని ప మ రీ సా

"ఆది నాట అంత్య సురటి" అనే నుడి ఉంది. సంగీతకచ్చేరి ఆరంభం నాటతో ాలి సమాప్తం సురటితో చేయాలి. నాటశుభ్రపదం నాటపాడగానే విఘ్నేశ్వరుడు మన స్సులలో ప్రత్యక్షం అవుతాడు ఇప్పటికి నృత్య, నాట్య ప్రదర్శనలలో సంగీతనాటకాల్లో నాటతో విఘ్నేశ్వర ప్రార్థనతో ప్రారంభిస్తారు.

వీణమీద ఈఘనరాగతానం వాయిస్తో ఉంటే వినడానికి మనోహరంగా ఉంటుంది.

షట్శ్రుతిరిషభం, షట్శ్రుతి ధైవతం ఉండడం మూలంగా ఈ రాగాన్ని వివాదిరాగం రు.

ఆరోహణలో రిషభాన్ని ధైవతాన్ని నొక్కి పలికితే ఆవివాదిత్వంపోతుంది.

స సరి గమ ; ప పద నిస

స రి గమ; ప ద నిస అని పలకాలి సరీగమ, పదానిసా అని కూడా ఘుంది పాడతారు అదీ అందంగానే ఉంటుంది.

అవరోహణలో ధైవతంలేదు. పమ రీస అన్నప్పుడు పమ సరీ స అని ారు. పమరిసా అని పాడినా బాగుంటుంది.

అవరోహణలో ధైవతం లేదు కనుక ఈ రాగం వర్జ్యరాగం సంపూర్ణ వక్రషా ాగం సనిపమగమరిస అవరోహణ అయితే సంపూర్ణ ఔడవం సనిపమరిస హణ అయితే ఉపాంగరాగం శుద్ధరాగం. నిర్దుష్టమైన రూప రసాలు ఈరాగానికి యి. వీరరసప్రధానమైనరాగం. దీనిలో ఉండే స్వరాల చేరికను బట్టి.

ఈరాగాన్ని సంగీత కచ్చేరిలో మధ్యను పాడటం గాని విస్తృతంగాగాని. పాడటం బాగుండదు. ఈరాగాన్ని మొదటలోనే బహు కొంచెంసేపు పాడితే బాగుంటుంది. ఘనరాగాలు అయిదు పాడి. పల్లవి ఘనరాగమ్మాలికలో పాడితే బాగుంటుంది.

మధ్యమం తప్ప ఈరాగంలో తక్కిన స్వరాలు అన్ని అతితీవ్ర స్వరాలు.

ఈ రాగంలో రచనలు తక్కువే. ముఖ్యంగా పదాలు, జావళీలు అసలు ఉండవు ఇది శృంగారరస ప్రధానమైనది కాదు.

వాది స్వరాలు షడ్జమం, పంచమం.

సంవాదులు స-మ; స-ప; రి-ద; గ-ని; ప-స; మ-స;

జీవస్వరాలు స,రి,మ,ప,ని. జీవన్యాసస్వరాలు స,రి,మ,ప,ని.

గాంధార ధైవతాలు గ్రహన్యాస స్వరాలు కావు. మంద్రపంచమంనుండి తార పంచమంవరకు పాడవచ్చు. సాయంకాలం రాగం కాని ఎల్లప్పుడు పాడవచ్చు. మధ్యదృతలయల్లో ఈ రాగం బాగుంటుంది.

రాగంతానం పల్లవి స్వరకల్పన ఈరాగంలో బాగుంటుంది. నైరవు పల్లవిలో చేయువచ్చు.

యవచ్చు

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

గమపా మా మాగ పమమా రీసా సనిరిసనిపా పాసానిసరీస సారిగామపానిపమమా గమపనీపసాని సరీససా సానిసారిసనిప పానినిపపమమమ గమపామపనీప పనిసరీనీసనిపా సానిపమరీ ; పమరీసాసాని సారిసనిప పసనా నిసరీససా.

నాటరాగంలో ప్రసిద్ధకృతులలో కొన్ని

1. జగదానందకారక ఆది త్యాగరాజు (పంచరత్నకీర్తన)

2.స్వామినాథపరిపాలయసుమం ఆది దీక్షితర్

3.మహాగణపతిం " "

4. నిన్నేభజన " త్యాగరాజు.

నాటకప్రియ. (నటాభరణం)

నాటకప్రియ. 72మేళకర్తల పథకంలో 10వ మేళరాగం. రెండవ నేత్రచక్రంలో నాల్గవరాగం భూప్రస్థారం.

స్వరస్థానాలు స,ర,గి,ము,ప,ది,ని,

స,ప,గాక,శురి,సాగా, శుమ, చద్రైకై ని.

స	రి	.	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

పూర్వాంగం తోడి, ఉత్తరాంగం ఖరహరప్రియ అని అనుకుంటే పాడటం సులభం.

ఈ రెండురాగాలమిశ్రమంగా కాకుండా ప్రత్యేకరూపాన్ని ఇచ్చి పాడాలంటే పూర్వాంగ, ఉత్తరాంగాల్లో ఉండే స్వరాలతో సంగతులను పాడితే నాటకప్రియరాగంగా ప్రకాశిస్తుంది.

సానిధనీసరిగమా పా। సారిగమాపదనీదప। నిదపమగారి సనీ। గమపదనిసారి సనిదనీ। దపమగా। పమగారి సనిధనిసా।

వెంకటముఖి వారి సంప్రదాయంలో ఈరాగానికి నటాభరణం అంటారు.

రచనలు

1.గీతం రవితేజా రూపకధృవం వెంకటముఖి

2. తానము

3.కృతి విశ్వనాధంభజేహం ఆది ముద్దుస్వామిదీక్షితర్

4.సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్

జన్యరాగలు

దీపరము సరిగమపదనిస సనిదనిపమగరిస

మాగధశ్రీ సగరిమపదస సనిపగస

ఈరాగము మూర్ఛనాకారకము, ఈరాగ, గాంధారము గ్రహము చేసినచో 64 వ మేళకర్త వాచస్పతి మధ్యమము గ్రహము చేసినచో 26 వ మేళకర్త చారుకేశి నిషాధము గ్రహము చేసినచో 23 వ మేళకర్త గౌరిమనోహరి రాగములు వచ్చును.

నాటకురంజ

నాటకురంజి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం ఉపాంగం వర్జ్యరాగం అవరోహణలో రిషభంవర్జ్యం భక్తిరసప్రధానమైనరాగం.

మూర్ఛన

ఆరోహణ సరిగమనిదనిపదనిసా

అవరోహణ

1. సనిదమగస "
2. సనిదమపమగసా "
3. సనిదమగరిగమగసా "
4. సనిదమపగరిసా

స్వరస్థానాలు స,ప,గాకచ చతుశ్రృతి రిషభం, అంతరగాంధారం, శుద్ధమధ్యమం. చతుశ్రృతిధైవతం, కైశికనిషాధం.

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

గమకంగా మూర్ఛన

అవరోహణ

సా సరి గమ మని ద దని నిప ద దని నిసా

స రి గమ ని ద ని ప ద ని సా

అవరోహణ

స సస నిద మప మగ స

స ని ద మ గ స

అవరోహణ విషయంలో అనేక అభిప్రాయాలు విద్వాంసులలో ఉన్నాయి. అన్ని అభిప్రాయాలు: కూడా రాగభావాన్ని చిత్రీకరించటానికి తోడ్పడేవిగానే ఉన్నాయి .

"సదపగమపగరిసా". అనే ప్రయోగం మూర్ఛనకి భిన్నంగా ఉంది. దీనిని రాగ(చివరగా పాడటం సంప్రదాయం.

"నీదపదనిదామ గామపగరిన" " రిగమపమగ' "నీసదనిపదాపమ" పదనిసద పగమపగరిన" ఇవి అన్ని నాటకురంజి ఆది తాళవర్ణంలోనివి.

ఈ వర్ణంపాఠం చేస్తే రాగం చక్కాగా అవగాహన అవుతుంది. ఈరాగాన్ని ఉప ప్రధానరాగంగా విద్వాంసుని ప్రతిభను బట్టి ముఖ్య రాగంగా కూడా కచ్చేరిలో పాడవచ్చు. రాగం తానం పల్లవి నెరవు స్వరకల్పన పాడటానికి ఈ రాగానికి మంచి అవకాశం (Scope) ఉంది. సొగసైన రాగం. నిర్దుష్టమైన రూపం, రసం, భావం ఉన్నరాగం, అపూర్వ రాగాలకోవలోకి వస్తుంది. ఒక సంగీతానుభూతిని కలుగజేసే రాగం ఇది. ఈ రాగం 'నాట' కురంజి అనేరెండు రాగాలు పేర్లకలయిక, కాని ఆరెండురాగాలభావం ఏమాత్రం ఈరాగంలోలేదు. ఈరాగానికి ప్రత్యేకమైన ఒక విలక్షణ మైన అనుభూతిఉంది .

మధ్య, ద్రుతలయల్లో, మంద్రమధ్య, తారాస్థాయిల్లోఈరాగం రాణిస్తుంది. కళాత్మకమైన, కల్పన, విద్వత్ ధర్మమైన సంప్రదాయ అవగాహన కావాలి ఈరాగం పాడటానికి; విన్యసించి పాడటానికి

వాదిస్వరాలు స. ప.

సంవాదులు స ప; రి ప; గ ద; మ ని; మ స; మ స; రి ద;

జీవస్వరాలు అన్నీ జీవస్వరాలే

'రి''గ' లు తప్ప అన్ని గ్రహన్యాసస్వరాలే.

గ,ద,లకు గమకాలు లేవు.

రంజక ప్రయోగాలతోకూడిన సంక్షిప్తరాగాల్లాపన

మగాసారిసనిద్నీస్ా । మగసరిగామగమా । మానీదా మాపమగసా । గమనిదనిపద నిసా । సనిరిసనిదదసనిసమా మా గమప మాప మగసా । సానీనిదదా । నిదప దనీదా । దామా । నీదానిసా । దనిసారిసనిదనీ; । దనిసారిగమాగసా । నిసరీగ రీసారీసనిదనీ । దనిసరీగామపమగసా । నీసమాగసా । సారీసనిదనీ । దనిసరీగామా రీగా మా సగ । గామరీ । రీసా । దనిసరిగమపగరిసా । దనిరిసదపా । గమపగరిసా సారిసనిద । నీసా.

గ

రచనలు

1. చలమేల తానవర్ణం ఆది
2. మనసు విషయ ఆది త్యాగరాజు
3. నీదుమూర్తిని కనుగొని ఆది పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్

నాదనామక్రియ

నాదనామక్రియ 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం.
నిషాధాంత్యరాగం.
మూర్ఛన
ఆరోహణ సరిగమపదని
అవరోహణ నిదపమగరి సనిసా
స్వరస్థానాలు స,ప,గాక, శురి; అంగా; శుమ; శుధై; కాని

స	రి	.	.	గ	మ	.	ప	ద	.	.	ని	స

వాదిస్వరాలు స,ప.

సంవాదులు స–ప; రి–ద; గ–ని; స–మ;

జీవస్వరాలు, స,మ,ని.

అన్ని స్వరాలు గ్రహన్యాసస్వరాలే

ఉపాంగం. జానపద సంగీతంనుండి శాస్త్రీయసంగీతానికి క్రమపరిణామంలో చేర్పబడింది. కరుణ రసప్రధానమైనది. ఉదయం సాయంకాలం పాడతగినది. దీని మండలం యొక్క నిడివి " నిసరిగమపదని" (Range) షడ్జమంమీదగాని మంద్రనిషాదం క్రిందగానీ పాడితే మాయామాళవగౌళ రాగం అవుతుంది. నిషాధాంత్య ధైవతరీత్యా పంచమాంత్యరాగాలు జానపద సంగీతం నుండి శాస్త్రీయ సంగీతంలోకి చొప్పించబడినవే. జానపద గీతాలు నాదనామక్రియరాగంలో చాలా హృద్యంగాఉంటాయి. పల్లె ప్రజల అమాయకత్వం ఈ రాగంలో గల పాటల్లో ప్రతిబింబిస్తుంది.

ఆరోహణ
స సరీసరి రిమాగమప పదపద దసాని)

స రి గమ పద ని

అవరోహణ
సనిపని పద ప పమమా మగమగ సరి సా

ని దప మ గ రి సా
ఈ రాగం పాడినప్పుడు మధ్యమశృతి చేసుకొని పాడాలి. అనగా నియమించుకొనిన శృతికి మధ్యమాన్ని షడ్జమంగా చేసుకొని పాడాలి. పాడితే రంజకంగా ఉంటుంది. తారస్థాయి షడ్జమం పైని ప్రస్తారంలేదు కనుక మధ్యమం చేస్తే పైన వినిపించి ఆకర్షణీయంగా ఉంటుంది. కచ్చేరీలో, ఒకరాగంగా రాగాలాపన,, స్వరకల్పన, నెరవు, తానం, పల్లవి మొదలైనవి చేయరు.. కాని చేయవచ్చు ఆక్షేపణ లేదు. తానంపల్లవి కాకపోయినా రాగం స్వరకల్పన చేయవచ్చు. ఇంతపరాకా అనేకృతి నాదనామక్రియలో ఉంది. పెద్దవిద్వాంసులు దినిలో రాగం, నెరవు, స్వరకల్పనవేయడం కద్దు. రాగమాలికలో ఒకరాగంగా బాగుంటుంది.

సంక్షిప్తరాగాలాపన.

సారిమామామాగమప మాపమగరీరిగరిసనిసా । సరీగమపమగమాగరిసని । సారిని । సరిగమా పగమాగరీ । పమగరి రిగరీసా । సరిగమాగరిమాగమపా । మమపదపాదమపగమాగ । రీగమాప దపదమాపా । గమపదనీదాపా । మపదానీపదమ పా । గమపదనీదపమ । గమపదదపమా గమదాచపమా । మగపమగమాగరిసని । సారిగారిగామగపమగరీ । పమగరీ;; రిగా రిసనిసా.

రచనలు

1. ఇంత పరాకా
2. ఏ తీరుగనను ఆది రామదాసు
3. పయ్యెదపై త్రిపుట క్షేత్రయ్యపదం.

నాదవరాంగిణి.

22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం.

మూర్ఛన
అరోహణ స ప మ ని ద ని స

అవరోహణ స ప ని ద ప మ గ రి గ స
స్వరస్థానాలు స,ప,గాక, చరి, స్గా, శుమ చధై, కైని

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం. అపూర్వరాగం. వర్జ్యరాగం ఆరోహణలో రి.గ వర్జ్యం ఉభయవక్ర జౌడవ సంపూర్ణరాగం ఉభయవక్రం ఉంటే రాగం స్వరకల్పన మొదలైన మనోధర్మ సంగీతానికి అనుకూలంకాదు. కృతి కూడా అంతంతమాత్రంగానే ఉంటుంది. విస్తృతంగా పాడటానికి వీలుఉండదు. హద్దులు ఎక్కువగా ఉంటాయి. గమకం కూడా తగ్గిపోతుంది.

గ్రహస్వరం స
వాదిస్వరాలు రి,గ,ద.ని
సపమప, గరిగస, నిదనిస, ప్రయోగాలు రాగరంజకాలు
సంవాదులు స–ప; స–మ; మ–ని; ప–స; మ–స;

ఈ రాగం త్యాగరాజస్వామి వారి సృష్టే. ఈరాగం విద్వాంసులుకూడా వినిఉండలేదు అనడం అతిశయోక్తికాదు. దీనిలో త్యాగయ్యవారి రచన తప్ప ఇంకే ఇతరరచనా లేదు. ఈరచనకూడా వినపడటం లేదు.

వాద్యం మీద ఈరచన బాగుంటుందేమో. ప్రయత్నం చేయవచ్చు.
రచన
కృపాలవాలకలాధర ఆది.

నామనారాయణి (నామదేశి)

నామనారాయణి 50వ బ్రహ్మచక్రంలో రెండవమేళం శ్రీ ప్రస్తారం. సంపూర్ణం సువాదిరాగం

స్వరస్థానాలు స.ప.గాక, శురి, అంగా, ప్రమ, శుని, కైని.

స	రి	.	.	గ	.	మ	ప	ద	.	ని	.	స

పూర్వాంగం కామవర్ధిని ఉత్తారాంగం తోడి స్వరాలు కలిగిఉంది. పూర్వాగం ఉత్తరాంగం కలుపుతూపాడాలి.

వాది, సంవాదులు, గ్రహన్యాసస్వరాలు ఈరాగానికి లేవు కారణం ఇది రాగ స్థాయికి చేరుకోలేదు. రాగాంగా రూపొందే స్థితి ఈ మేళానికి ఉన్నది. కృతులు రచింపబడాలి అవి మంచివి పెద్దవి రసవంతమైనవి అయిమంచి విద్వాంసుల నోటిలోనూ శ్రోతల చెవులలోనూ బాగాపడాలి. అప్పుడు ఈ మేళం రాగం అయ్యే అవకాశం ఉంది

వెంకటమఖి సంప్రదాయంలో ఈ రాగం 'నామదేశి'

మూర్ఛన సరిగమపదనిస సనిదపమగరిస

రాగాంగం, సంపూర్ణం, షడ్జగ్రహం, ఎల్లప్పుడు గానము సేయదగును.

ఈ రాగ మునకు'నర్మద' అని ఇంకొక పేరు కూడాకలదు. సరిగపదస; పనినిస్సా, సదపమగ, అనునవి విశేషప్రయోగములు.

రచనలు

1.లక్ష్యగీతము, అరాతరక్షక త్రిపుట వెంకటముఖి.

2.కృతి నర్మదాకావేరి త్రిపుట ముద్దుస్వామి దీక్షితర్

3.సంచారి ఏక సుబ్బరాయ దీక్షితర్.

జన్యరాగమూర్ఛనలు

1. నర్మద సరిగమదనిస సనిదమపమగరిస

2. మండారి సరిగమపనిస। సనిపమగరిస

3. ప్రతాపము సగమపదనిస। సనిదపమసరిస

4. మధుకరి సరిగమపదనిస। సనిదపమగరిస

5. గౌరిమారవ సరిమపదస। సనిదపమగరిగస

6. నవరసగాంధారి సరిగమపమదనిస। సదపమగరిగస

7. మేచకన్నడ సమపదనిస। సనిదపమగస.

నాయకి

నాయకి 22 వ మేళకర్త ఖరహరప్రియజన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిమపదపసా

అవరోహణ సదనీదపమరిగారిస

ఉపాంగం, ఉభయవక్ర ఔడవ సంపూర్ణం అరోహణలో గాంధారనిషాదాలు వర్జ్యా

స్వరస్థానాలు స, ప, గాక చరి, సాగా, శుమ, చద్రై, కైని

గమకంగా మూర్ఛన

అరోహణ

స రి రిమ ప ద ప సా శుమ; చధై ; కైని.

స రి మ ప ద ప సా

అవరోహణ

స సద దానిన దాని ప పమ మరి రీగమ రిగరిస
ప ద నీ ద ప మ రి గా రి స

అవరోహణలో నిషాధగాంధారాలు దీర్ఘాలుగా ఉన్నాయి.

ఇవే జీవస్వరాలు కూడాను.

స్వరస్థానాలు

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

వాదిస్వరాలు

స,. ప,

సంవాదులు స . ప : స మ; రి ద; రి ప; గ ని; ప మ; మ

గ్రన్యాసాలు స, రి, మ, ప, ద.

గాంధారనిషాధాలు గ్రహన్యాసస్వరాలు కావు. కాని, జీవస్వరాలు.

గాంధారం, నిషాధం. కోమలమైనరాగం చిన్నరాగం, దర్బారు, నాయకి కవలరాగాలు దర్బారు, అన్న నాయకి చెల్లెలు దర్బారు, పురుషరాగం, నాయకి, స్త్రీ రాగం దీనిగాంధార నిషాదాల గమకాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ గమకాలకు స్వరం పైన గమక మూర్ఛనలో ఉదహరించబడింది అలాగే పలకాలి. నాయకి పాడటం కష్టం. బా గా రాగ అవగాహన సూక్ష్మదృష్టిఉంటేగాని సరియైన నాయకి రూపం రాదు. నిర్ధుష్టమైన రూపం ఉంది. రసం ఉంది. శృంగారరస ప్రధానమైనది. నాయకి అనడంలోనే ఇది స్త్రీరాగం అని, దీనికి కోమలమైన స్త్రీలక్షణాలు ఉన్నాయి అని వెల్లడి అవుతుంది. కోమల గాంధార నిషాధలే ఈ లాలిత్యాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి. రాగాలాపన, స్వరకల్పన చక్కగా కొంత సేపు చేయవచ్చు. నెరవు తానం పల్లవి పాడటానికి అనువైనరాగం కాదునాయకి. ఎక్కువ అవకాశం లేకపోయినా ఇది చాలా సుందరమైన శ్రావ్యమైన, స్నిగ్ధసుకుమారమైనరాగం మధ్యమ, ద్రుతకాలాలో మంద్ర పంచమంనుండి తార పంచమంవరకు రెండుస్థాయిలలో సాయంకాలం ముఖ్యంగానూ ఎల్లప్పుడూ పాడేరాగం నాయకి.

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

సా రీపమదపమరి రిగారిసా । రిసనిసా । పదాపసా । రిమపామరి। రిమపదనీద పమరీ । రీసరిసా రిగరి రిగారిరీసా । రిమపదాప । పాదనీదాపపా పాదప మ పదాప । సా, ప । పాదనీదపమరి రిగారిరీసా । నిసరిమపదాపసా । మపదాపరీసా। నపాసానిరీసా రీ; సారిసనిరీగర రీగారిరీసా । రీపమమారి రీగారీసా । రీస దా । దపసాని సదా । దపాసనిరీసా । సారిస నిసాదపదాప । సాప । పాదనీ దపమరి రీగారీసా । సన్నిసా పదాపసానిరీసా;;

చనలు

. కనుగొనుసౌఖ్యము రూపకం త్యాగరాజు.

. నీభజనగాన ఆది "

. దయలేని బ్రతుకేమి చాపు "

నారాయణి

నారాయణి, 28 వ మేళకర్త హరికాంభోజి జన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిమపదస

అవరోహణ సనిదపమరిస

స్వరస్థానాలు స, ప, గాక చేరి, అంగా ; శుమ ; చద్రై ; కైని.

స		రి	.	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగం వర్జ్యరాగం ఆరోహణలో గాంధార మధ్యమాలు అవరోహణలో గాంధారం వర్జ్యం ఔడవషాడవరాగం.

వాది స

సంవాదులు స - ప ; స మ; రి షరి ద; మ ని; ప న; మ స ;

క్రమకంగా మూర్ఛన

ఆరోహణ

స రి రిమ ప ద దని సా స రి మ ప ద ని సా

అవరోహణ

స సనీస ద ప మ మరి రిసా, స నీ ద ప మ రి సా

జీవస్వరాలు స, ప, మ

నిషాధం తప్ప అన్ని గ్రహన్యాసస్వరాలే. అపూర్వరాగాల్లోకి వస్తుంది. పెద్ద స్థిష్టరూపం ఉన్నది కాదు. రసాన్ని నిర్ణయించడం కూడా కష్టం కరుణ భక్తి కొంచెం వ్యక్తం చేస్తుంది. పదసానిదసా నిదదపమరిమరిసనిదసా అనే ప్రయోగాలలో రాగాలాపన, స్వరకల్పన చేస్తేచాలు తక్కిన మనోధర్మ సంగీత శాఖలు పాడక్కర్లేదు. పాడలేరు అనికాదు. కాని దీనికి నిర్దుష్టమైన రూపం శ్రోతలలో ఇంకా కలుగలేదు కనుక కొంచెంసేపు పాడితే రక్తిగానే ఉంటుంది.

ాలాపన

ానిదపా | మదపమరీరీస | సారిమరిసనిదసా | సారీమారిరీసా

ాదదాపమామా | రిమపదసా నీదా | పదసా రిమారీసా | సారీసనీదా

ాపమా | మదపమరీరీ | సారిపమరీసా | సారిసనీదసా. |

నన్ను ఆది త్యాగరాజస్వామి.

నారాయణగౌళ

నారయణగౌళ 29వ మేళకర్త ధీరశంకరాభరణ జన్యం. ఉపాంగరాగం,రా
ఘనరాగం.ద్వితీయ ఘనరాగ పంచకంలో ఒకటి.

మూర్ఛన

ఆరోహణ

సరిమపనిదనిసా

అవరోహణ సనిదపమగరిగరిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి;అంగా;శుమ;చధై;గకైని.

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

క్రమకంగామూర్ఛన ఆరోహణ

స రి రీపమ ప పని ద దని నిసా

స రి మ ప ని ద ని సా

అవరోహణ

స సని ద ని దప పమా గ రీరిగ గరీగ రిసా

స ని ద ప మ గ రిగ రి సా

వర్జ్యరాగం ఆరోహణలో 'గ'లేదు.

ఉభయవక్ర, వర్జ్య, జౌడవసంపూర్ణ రాగం.

వాదిస్వరాలు స,ప.

సంవాదులు స–ప; స–మ; మ–ని; రి–ప; రి–ద; ప–స; మ–స;

గ్రహన్యాసస్వరాలు స,రి,మ,ప,ని.

జీవస్వరాలు స,రి,మ,ప,ని

రాగరంజక ప్రయోగాలు మగరిగరిసా పనిదనిసా చాలా అపూర్వరాగం రాగాలాపన మొదలైనవి ఏవి పాడటానికి అనువైనదికాదు. నిర్దుష్టమైన రూపం ఈరాగానికి ప్రస్తుతం లేదు. ఒకప్పుడు ఉండేదేమో. ఉండియుండ వచ్చును. లేకపోతే ఇది ద్వితీఘనరాగపంచ కంలో ఒక్కటి ఎలా అవుతుంది ? ఇది కాలచక్రంలో నలిగి నిర్దుష్టరూపం లేకుండా నామమాత్రంగా ఉంది. ఇందులో కృతులు కూడా చాలా తక్కువగా (ఒకటో రెండో) ఉన్నవి. త్యాగరాజస్వామి వారి కృతుల నాధారం చేసుకొనే ఇలాంటి రాగాలు సజీవంగా ఉన్నాయి. విద్వాంసులు విద్వత్తుకు కొలబద్దగా ఉన్నాయి. ఈ రాగాన్ని ఎక్కువగా పాడి, రచనలు చేస్తే మళ్ళీ ఈరాగం తన పూర్వరూపం , అంతస్తు పొందుతుంది.

కేదారగౌళ సురటి దేవమనోహరి మొదలైనవి ఈ రాగానికి దగ్గర రాగాలు ప్రసిద్ధి చెంది ఈరాగానికి గ్రహణం పట్టించాయి. ఈరాగం మంద్రపంచమసుం డి తార మధ్యమంవరకు మధ్య, దురితకాలాల్లో పాడవచ్చు.

సంక్షిప్తరాగాలాపన

సా రిమపానిదదపమగరిగరిసా సారిసనిదనీసా మగరిగరిసరిమపా రిమపనిదనిసా నిదనిసరీసా నీదనిసరీమగరిగరిసానిరినిదపా నిదదపమగరిగరి ససారిసనిదనీసా

రచనలు

కదిలేవాడుకాడే ఆది త్యాగరాజు

ఇందు జన్యరాగమూర్ఛనలు

1. నాసామణి సరిగమపమపస | సనిదనిపమరిస
2. నిగమసంచారి సగమపదనిస | సనిదనిపమరిస
3. నీతికుంతలి సమగమపదనిస | సదనిపమగస
4. కుంతలఘంటానము సరిగమపమపస | సనిపమరిస

నీతిమతి (నిషధ)

నీతిమతి 60వ మేళకర్త 10యవ దిశచక్రంలో 6వ మేళం 'షట్ప్రస్థారం, సంపూర్ణం , వివాదిరాగం షద్రై, ఉంది గనుక.

స్వరస్థానాలు స, ప, గాక చరి, సాగా, ప్ర మ, షద్రై, కైని.

స	.	రి	గ	.	.	మ	.	ప	.	.	ద	ని	స

నిసరిగమప పరకు పాడటం సులభం. షద్రై, దీర్ఘంగా పాడాలి లేకసనిపదప, ౹నిగాని పాడితే శ్రావ్యత, సౌలభ్యం చేకూరుతుంది.

వెంకటముఖి సంప్రదాయంలో ఈ రాగం, "నిషధ' రాగంగా, సంపూర్ణం, షడ్జగ్రహం ఎల్లప్పుడు పాడవచ్చు.

మూర్ఛన సరిగమపదనిస। సనిపమగరిస అవరోహణ యందు 'ద' వర్జ్యం.
సగరిగపపనినిసా । సనిసపమపగరిగస । పనినిసనిదనిస ఇవి విశేషప్రయోగములు.
ఇది మూర్ఛనకారకమేళం.
ఈరాగంయొక్క 'ప' గ్రహంచేస్తే 33వ రాగం, గాంగేయభూషణి వస్తుంది.

రచనలు

1. లక్ష్యగీతం త్రినయనదేవ ఏక వెంకటముఖి.
2. కృతి నిషాధాతి దేశాదిమతినుత త్రిపుట దీక్షతర్ తర్
3. సంచారి ఏక సుబ్బరాయదీక్షితర్

ఇందు జన్యరాగాలు

1.నిషధరాగము సగరిమపస । సనిదమపనిపమగరిస
2.హంసనాదము సరిమపదనిస । సనిదనిపమరిస
ప్రస్తుతంవాడుకలో ఉన్నమూర్ఛన సరిమపనిస । సనిపమరిస

3.గౌరిక్రియ నగమపదనిస | సనిదనిపమగస

4.కైకవశి సరిగమపదనిస | సనిపమగరిస

5.కనకశ్రీకంఠి సరిగమపస | సనిదనిపమరిస

6.దేవకుసుమావళి సమగమపస | సనిపమగరిస.

7.విజయరత్నాకరి సరిమపదనిస | సనిపమగస

8.శుద్ధగౌరిక్రియ సగమపనిదనిస | సనిదపమగస

నీలాంబరి

నీలాంబరి 29 వ మేళకర్త ధీర శంకరాభరణ జన్యం భాషాంగం కైశిక నిషాధం అన్యస్వరం

మూర్ఛన

ఆరోహణ

స,ుగమపనిక

సరిగమ పదనిసా

అవరోహణ

స,నిపమగసా

సనిపమగరిగమగసా

స్వరస్థానాలు స,ప,గాక, చతుశృతిరిషభం, అంతరగాంధారం శుద్ధమధ్యమం చతుశ్ర ధైవతం, కాకలినిషాధం కైశికనిషాధం అన్యస్వరం ప్రయోగంలో వస్తుంది.

స	.	రి	.	గ	మ	.	ప	.	ది	ని	ని	స

గమకంగా మూర్ఛన

సా నరి గమ ప పథ ని స అవరోహణ
స ం గ ప ద ని స

సా సని ప పమాత మగ రిగరిగ మగ గ సా
స ని ప మ గ రిగ మగ సా

వాదిస్వరాలు స, ప

సంవాదులు స ప; స మ; గ నీ; రి ప; రి ద; మ ప; ప మ ;

అంశ (లేక) జీవస్వరాలు గ, మ,, ప, ని.

గ్రహన్యాసస్వరాలు స, గ, మ, ప, రి, ద లు గ్రహన్యాసస్వరాలు కావు.

శాంతిరసప్రధానమైనది, రాత్రి గానం చేయాలి, లాలిపాటలు ఈరాగంలో ఊయల (ఊగే) అలంకారం ఉంది.

రిగమపదనిదపమగ . రిగమపదపమగ రిగమపమగ రిగమగ రిగసా

ఊయలను ఒకసారి తోసి ఒదిల్తే ఒక ప్రక్క పైకి వెళ్ళి రెండువప్రక్క నుండి ..త్తు తగ్గుతూ వచ్చి ఆగుతుంది. అప్పరకారంగానే ఈ స్వరాలు ఉన్నాయి. అందుకే దీనిని ..యల అలంకారం అని అంటారు. ఈ అలంకారం నీలాంబరి ఒక ప్రత్యేకత

రి గ మ ప ద ని
ద ప మ గ రి గ మ ప ద
ప మ గ రి గ మ
గ రి గ
స

అన్యస్వర (కైశినిషాధ) ప్రయోగాలు

పాదనిదనిప ; పాదనిదనిసారిసనదాప పనిదని ; పనిప ; రిగమపదనిదపమ

అపూర్వరూపప్రయోగాలు

పాదనిసారిస సదాప గమపపద నీసాని రిగరిపమా ;

మంద్రనిషాదం నుంచి తార మధ్యమంవరకు ఈ రాగం పాడాలి నినరిగమనిసా రి గమగరిగసా దీనికి పైనకాని క్రిందగాని ఈరాగంలో ప్రయోగాలు లేవు.

నిర్దుష్టమైన రూపం రసభావాలు ఉన్నరాగం నీలాంబరి నీల+అంబరి నీలిరంగు వస్త్రము, ఆకాశము అనే అర్థాలు ఉన్నాయి నీలము అనగానే రాత్రి సమయం స్ఫురిస్తుంది.

పెద్దరాగం కాకపోయినా సుందరమైన నాజుకు రాగం తెలిసిపాడాలి అపురూప రాగాల కోవలోకి వస్తుంది. శ్రోతల మనస్సులో కదిలాడే రాగం స్రీరాగం స్త్రీల పాటలు మొదలైన జానపదసంగీతానికి అనువైనరాగం.

రాగాలాపన ఎక్కువ సేపు చేస్తే పునరుక్తి రావచ్చు. తగుమాత్రంగానే పాడాలి.

నెరవు స్వరకల్పన తానం పల్లవి పాడటానికి అంత అనుకూలమైనది, అవకాశము న్నది కాదు.

రంజక ప్రయోగసహిత సంక్షిప్తరాగాలాపన

సారిగమపాగామా ;; మగరిగమాపగాసా సారిరిసనీ ;; సా ;; రీగారిగమగమా ;; రీగారీపాగమా ;; గామాపా పానినిసానీప పాగమా ;; గమసానిదనిసా సనీప

పానిప పపమమగమా ;; గమాపదనిదానీప పాపమమగమా ;; గామాపాసాని స
గమగరిగమగసా నిసరిసనిదని సానీప పాదనిదానినిస దాప పపమమగమ
రిగమపదనిదపమగ రిగమపదపమగరిగమపమగరిగమగరిగాస.

రచనలు

అంబనీలాంబరి

ఎన్నగా మనసుకురాని ఆది త్యాగరాజు

శృంగారలహరి ఆది లింగరాజు

ఉయ్యాలలూగవయ్యా రూపకం త్యాగరాజు.

ప్రతాపవరాళి

ప్రతాపవరాళి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం.
మూర్ఛన ఆరో సరిమపదపస
అవరోహణ సదపమగరిస
స్వరస్థనాలు స,ప,గాక చరి, అంగ, శుమ, చద్రై.

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	.	.	స

ఉపాంగం అపూర్వరాగం రక్తిరాగం వక్రరాగం వర్జ్యరాగం ఆరోహణలో పద పసా వక్రం వక్రఔడవ షాడవరాగం

ఆరోహణలో గ, నిలు. అవరోహణలో 'ని' వర్జ్యాలు గరిరిస । మగరిరిస। మగగారిస । పస । దపసా అన్యేప్రయోగాలు రాగరంజకాలు.

మ న్యాసస్వరంకాదు. దీర్ఘంగా 'మా' స్వరాన్ని పట్టితే సామరాగచ్ఛాయలు వస్తాయి. అందుచేత దీర్ఘమధ్యమాన్ని పట్టకుండా ఉండాలి. మధ్యమానికి ప్రాముఖ్యం ఈయకూడదు.
నిషాధంవర్జ్యం కనుక ఈరాగాన్ని 29వ మేళకర్తగా కూడా భావించవచ్చు.
వాది స్వరం స
గ్రహ స్వరాలు స,ప

గాంధార మధ్యమాలు న్యాసస్వరాలు కావు సంవాదులు సప, రిద, పస,

ఈరాగానికి సరియైన నిర్థుష్టమై రూపం ఏర్పడలేదు ఈరాగం త్యాగయ్యగారి సృష్టి విన నాసగొని యున్నాను రా అనే త్యాగరాజ స్వామివారి కృతిని ఆధారం చేసుకొని ఈరాగం ఉన్నది.
రచన
వినానసగొని యున్నసురా ఆది త్యాగరాజు

పావని (కుంభిని)

పావని 41వమేళం 7వ ఋషిచక్రకంలో 5వ రాగం 'మ 'ప్రస్తారం. సంపూర్ణం వివాదిరాగం. పూర్వాంగం వివాది, ఉత్తరాంగ సువాది.

స్వరస్థానాలు సప, గాక, శురి, శుగా, ప్రమ, చద్రై, కాని.

స	రి	గ	.	.	.	మ	ప	.	ద	.	ని	స

సనిదపమగా మపదనిసా । నిసరినరీ ;గామాగా రీసా । నిసరీసనిసదాపమగమ: పదాపమపామగా రీసా । ఈ ప్రయోగాలు పాడాలి.

వెంకటముఖి వారి సంప్రదాయం (సంప్రదాయప్రదర్శిని) ప్రకారం ఈ రాగం కుంభిని।

మూర్ఛన సగరిగమపనిదనిసా । సానిపమగరిసా.

రాగాంగం షడ్జగ్రహం, ఆరోహణ యందు రిషభ ధైవతం వక్రం. అవరోహణ యందు దైవతం వర్జ్యం ఎల్లవేళలగానము సేయదగును.

రచనలు

1. లక్ష్యగీతం రత్నసింహాసనా వెంకటముఖి.
2. చిట్టితానం
3. కృతి సచ్చిదానందమయ ఆది దీక్షితర్
4. సంచారి ఏక సుబ్బరాయదీక్షితర్

జన్యరాగాలు

1. ప్రభావతి సరిమపదనిస సనిదమపమరిగరిస
2. చంద్రజ్యోతి సరిగమపదస సదపమగరిస
3. కోకిలస్వరావళి సరిగమదనిస సదమగరిస
4. నటనదీపరము సరిగమదనిస సనిదమగరిస
5. శ్యామనీలాంబరి సరిగమపదనిస సదనిదమగరిస
6. శుద్ధగీర్వాణి సరిగమపదనిస సదపమగరిస

పున్నాగవరాళి

పున్నాగవరాళి 8వ మేళకర్త హనుమత్తోడి జన్యం

మూర్ఛన

ఆరోహణ ని̤సరిగమపదని

అవరోహణ నిదపమగరిసని̤సా

భాషాంగం నిషాధాంత్యరాగం స్వరస్థానాలు స,శురి;చ రి; సాగాం; శుమ; పంచమం ; శుదై; కైని. చతుశ్శృతిరిషభం అన్య స్వరం

స	రి	రీ	గ	.	మ	.	ప	ద	.	ని	.	.

అన్య స్వరం మూర్ఛనలోనే ఆరోహణలో ఉంది అవరోహణలో స్వకీయ స్వరం అయిన శుద్ధరిషభం ఉంది.

జానపద సంగీతం లోంచి శాస్త్రీయ సంగీతం లోకి ఈ రాగం ప్రవేశపెట్టబడింది. స్త్రీల పాటలు, కావడిచిందు, తిరుపుగళ్ మొదలైన జానపద సంగీతానికి సంబంధించిన పాటలు ఈరాగంలో బాగుంటాయి. ఈరాగంలో కీర్తనలను మధ్యమశృతిలో పాడాలి అనగా సహజ శృతికి మధ్యమాన్ని షడ్జమం చేసుకొని పాడితే ఆకర్షణీయంగా ఉంటుంది.

భైరవి రాగానికి పంచమంగ్రహంచేస్తే పున్నాగవరాళి వస్తుంది.

గమకంగా మూర్ఛన

ఆరోహణ సని̤ స సరి రిగా, గాపమపమపమ పాద దనీ

ని̤ స రి గా మా పా ద దానీ

అవరోహణ ని దనిదా ప మ మరిగ గరిరీ సా సని̤ సా

ని ద ప మ గా రీ సా ని̤ సా

ఉదయం రాగం, భక్తి కరుణ, శాంత రసాలు కలుగ చేస్తుంది మధ్యమ కాలంలో పాడవచ్చు. గనుక శుద్ధమైన కర్ణాటకరాగం. కచ్చేరిలో చివరను, రాగమాలికల్లో ఒకరాగంగాను పాడవచ్చు. ఇది క్రియాంగ రాగాల కోవలోకి వస్తుంది. కచ్చేరీలలో కేవలసంగీతంగా (Absolute Music) గాక, సమయసందర్భాలలో (oceasion of applied music) రాణిస్తుంది. నిర్దుష్టమైన రూపం స్వభావాలు కలిగినరాగం.

వాదిస్వరాలు స,మ,ప.

సంవాదులు స ప; స మ; గ ని; చరి ప; శురి శుద్రై

జీవస్వరాలు స,మ,ప,గ,రి,ద,ని. శురి, శుద్రై, గాక. అన్ని స్వరాలు గ్రహన్యాసస్వరాలే.

సంక్షిప్తరాగాలాపన.

సారీరిసరీగరిగామాగగరిరీసా । సారిసనీనీసారిససారినిసా ।
మాపగారి । రిగాగమపాదమపా ॥ పానిదనిదాప । పమగా ॥
మగపమదపపమగాగరిరీరీపమ గారీసా । నినిసారినిసా । సామగగరిరీ;;సానిసా ।

చనలు

1. కనకశైల ఆది శ్యామశాస్త్రి
2. నినుచూచి త్రిపుట క్షేత్రయ్యపదం
3. గంధముపూయరుగా ఆది త్యాగరాజు
4. హరిహరినీయొక్క ఆది త్యాగరాజు
5. శివగంగానగరనివాసిని ఆది శివన్

పూర్ణచంద్రిక

పూర్ణచంద్రిక 29వ మేళకర్త ధీర శంకరాభరణం జన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిగమపదపసా

అవరోహణ సనిపమరిగమరిసా

స్వరస్థానాలు స్వ,గాక, చరి;అంగా;శుమ;చద్రై, కాని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	.	ని	స

గమకంగా మూర్ఛన

ఆరోహణ స గరి గ గాపమ ప సద దప పసా

స రి గ మ ప ద ప సా

అవరోహణ స సని ప పమ మరి గ మ మరి సా

స ని ప మ రి గ మ రి . సా

వాదిస్వరాలు స,ప.

సంవాదులు స–ప; రి–ప; స–మ ; రి–ద; గ–ని; ప–స; మ–స.

జీవస్వరాలు స,రి,మ,ప,ని.

గ్రహన్యాసస్వరాలు స,రి,ప,

గద,ని గ్రహన్యాసస్వరాలుకావు. రాగం, స్వరకల్పన కొంచెంసేపు పాడవచ్చు చిన్నరాగం రూపం కూడా చిన్నదే జనరంజని పూర్ణచంద్రిక దగ్గర దగ్గరగా ఉండి గుర్తుపట్టడం కష్టం చిన్న చిన్న తేడాలతో ఉంటాయి కనుక, అవకాశం కుడా చిన్నదే. అందుకే ఎక్కువ సేపు రాగం, స్వరకల్పన, పాడకపోతే బాగుంటుంది. తానం, నెరవు పల్లవి పాడతగిన రాగం కాదు. కష్టపడి సాధనచేసి పాడవచ్చు నేమోకాని వినటం వినుగుగా ఉంటుందిమో ఎందుకంటే పునరుక్తులు ఎక్కువగా ఉండవచ్చుకనుక. ఈరాగంలో కృతులు చాలా అందంగా ఒక రసాన్ని ప్రతిపాదిస్తుడున్నాయి.

భక్తిరసం ఈరాగం వ్యక్తం చేస్తుంది. రెండు స్థాయిలు అంటే మధ్యస్థాయి పంచమం నుండి తారస్థాయి పంచమం వరకు బాగుంటుంది మధ్యమ ద్రుతకాలంలో రాణిస్తుంది. మొత్తంమీద ఆకర్షణీయమైనరాగం.

సంక్షిప్తరాగాలాపన

సారిగమదపాసానిపమరీగమరీసా సారిసనిపానిసరీసరీరిగమపమరిగమారీసా రిగమపదాప మపదాప సానిప నిసరీరీరిగమాపమగమరిగమరీసా సనిసారి సనిపా నిపమరీ రిగమపమగమరిగమరీసా సనిసారిసనిపా దాపాసనిరీసనిపానిసరీసరీ గమపమగమరీసా

రచనలు

1. తెలిసిరామచింతనతో ఆది త్యాగరాజు.
2. పలుకవేమినాదైవమా " "

పూర్ణలలిత

పూర్ణలలిత 19వ మేళకర్త ఝుంకారధ్వని జన్యం.

ఆరోహణ స గ రి గ మ ప స

అవరోహణ స ని ద ప మ గ రి స

స్వరస్థానాల పేర్లు గాక, చరి, సాగా, శుమ, శుధై, శుని

స	.	రి	గ	.	మ	.	ప	ద	ని	.	.	స

వివాదిరాగం, ఉపాంగరాగం అపూర్వరాగం వక్రజౌడవ సంపూర్ణం. పూర్ణలలితరాగం, త్యాగరాజస్వామివారు కల్పించి, అందు ఒక రచన రచించిరి. అది "కలుగునా పద నీరజ సేవ " అనే ఆది తాళకృతి ఈ రాగము నందు ఈ కృతి తప్ప ఇతర రచనలు కనుపించుట లేదు. ఆరోహణ యందు ద,ని వర్జ్యం.

సంక్షిప్తరాగాలాపన.

సానగరిగమా । పమగరిస । ససిన్నిధ్దధ్ధాపాసా । సగాగరి । రీరీగమా । గమపా।
పా దాదపపా । పమమా । మాపగారిగామపా । పదనీదాపా । మపసా।
నీనిదపసా । పమపసా । సామగగరిరీగమపామగారిసా । సరిరిసనీదాపా ।
మపదపమపాగారీరీసా । సానీధ్దాపాసా. .

రచన

కలుగునా పదనీరజసేవ ఆది త్యాగరాజస్వామి.

పూర్ణషడ్జమము

22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం.

మూర్ఛన

ఆరోహణ నరిగమపమనిన

అవరోహణ ననిపమగరిన

స్వరస్థానాలు న,ప,లుగాక, చరి, సాగా, శుమ, కైని.

న	.	రి	గ	.	.	మ	.	ప	.	.	ని	.	న

ఉపాంగరాగం, అపూర్వరాగం వర్జ్యరాగం ఆరోహణ అవరోహణలలో దైవతం వర్జ్యం వక్ర షాడవషాడవరాగం.

వాది స్వరాలు న,ప

గ్రహస్వరం న. జీవస్వరాలు గ,నిలు

సంవాదులు న-ప ; న–మ; గ–ని; రి–ప; మ – సే; ప-సే;

గ్రహన్యాన స్వరాలు న,రి,మ,లు

'మని'ప్రయోగం కష్టంఅయినా రక్తిగా ఉంటంది. 'నగరిగమ'అనే ప్రయోగం కల ది.

ఈరాగం శ్రీత్యాగరాజస్వామివారి సృష్టి వీరి రచనలు తప్ప వేరే రచనలు లేవు.

రచనలు

1. లావణ్యరామ. రూపకం త్యాగయ్య

పూర్వీకళ్యాణీ

ఈరాగము 53వ మేళకర్త గమనశ్రమ జన్యం.

ఉపాంగరాగము రక్తిరాగం వక్రషాడవసంపూర్ణం.

సప లు గాక ఈ రాగమున వచ్చు స్వరస్థానములు శురి, అంగా, ప్రమ, చద్రి
(కాని.

మూర్ఛన ఆరోహణ సరిగమపదపస
అవరోహణ సనిదపమగరిస

స	రి	.	.	గ	.	మ	ప	.	ద	.	ని	స

గ్రహస్వరం, వాది షడ్జమం

సంవాదులు స ప; గ ద; గ ని; మ ని;

జీవస్వరాలు, రి,మ,గ,ద,ని

గ్రహన్యాసస్వరాలు స,ప,రి,గ,ద మ,ని, గ్రహన్యాసస్వరాలు కావు.

పంచమాన్ని వర్జ్యంచేసే ప్రయోగాలు రాగరంజకంగా ఉంటాయి. గమదమగా, గమ దసా, గమనిదమ, దమదసా సారిసారి ధసా

సంక్షిప్తరాగాలాపన

సారిధసారిగా । రిగరిసనిధా ధాసాపధాపసా । సారిగా । గమమరిగా ।
రిగమాదపపమగరీ । పమగరీసా । సారిగరిగరిగరిసనిధా । సారీమగామారిగా।
గానిదామాగారీ పమగరీసా । గమమరీగామాపా । దానిదపమ గరీ ।
రిగమదనీ । దపమగరీ । గమపదాపసా । సానిదపమగరిగమదసామదసామదసా।
సారిసారిదా । దసపదాపసా । సారిగా రిగరిసనిదాసారిగారిరీ సరిగా ।

రిగరిసనిదపమగరిగమదనిరిగా । గరిమాగారీసా । సారిగరిసనిదా;దసానిపదాప ।
దానిదపమగమగా । గమమరిగాగా । రిగమాదపపమమగగారిగమాగ । పామరీసా
। రిగరిసన్నిధా; । సాన్నిప ధాప్తసా;; ।

ఈ రాగమునందు గల అటతాళ వర్ణమును నేర్చుకొని 3 కాలములు సాధన చేసిన ఈరాగము యొక్క హృదయము బోధపడును. ఈ రాగమును ఆలావన, నెరవు స్వరకల్పన తానము పల్లవి పాడుటకు చాలా అనువైనది ఒక విధంగా పెద్దరాగమే ప్రతిమధ్యమరాగములలో ముఖ్యమైన రాగము. సావకాశము (Scope) ఎక్కువగానే ఉన్నది. దీర్ఘనిడివిగల ప్రయోగములు అందముగా ఉండును. పూర్వీకళ్యాణి, పూరీకళ్యాణి అనికూడా ఈరాగ నామములు. ముఖ్యరాగముగా, గాక, ఉప ముఖ్యముగా ఈ రాగమును కచ్చేరీలో పాడవచ్చు.

చనలు

1. పూర్వీకళ్యాణి అటతాళవర్ణం.
2. జ్ఞాన మొసగరాదా! త్యాగరాజస్వామి, ఆది.
3. మీనాక్షిమేముదం దీక్షితర్ ఆది
4. నిను వినగ చాపు శ్యామ
5. పరమ పావన రామ ఆది రాంనాడ్ శ్రీనివాసయ్యంగార్.

ఫరజు

ఫరజు 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం.

మూర్ఛన

ఆరోహణ స మ గ మ ద ని సో

స ని ద ప మ గ రి సా.

స్వరస్థానాలు స, ప, గాక, శురి, అంగా; శుమ; శుద్ధై, కాని

స	రి	.	.	గ	మ	.	ప	ద	.	.	ని	స

వక్రసంపూర్ణ సంపూర్ణం. ఉపాంగం, రక్తిరాగం. ఇది కొంతవరకు ప్రయోగ ప్రధానమైనరాగం.

వాది. స.

సంవాదులు స-ప; స–మ; మ-ని; గ-ని; రి ద; మ-స; ప-స;

జీవస్వరాలు ద,ప,మ.

గ్రహన్యాసస్వరాలు స,మ,ప,దా,

రాగరంజక ప్రయోగాల తోకూడిన సంక్షిప్తరాగాలాపన.

సనిదామపా । మాగరీసా । గమదనిసారిసని దపా మగమదా । నిసాగగమదనిసారి సనిదపా మగమదా । మగమదామ । దానీసా । దనిసారి సనిదనీ ద నిసా । సామగమాగరిసా । సనిదపామగమదామ మమగరీసా ;;; । సనిధనీసా ।

రాగంపాడడం కష్టం. మాయామాళవగౌళకు కొన్ని సందర్భాలలో పంచమం తీసేస్తే ఘరజు అవుతుంది. దీనిని పోలిన మరోకరాగం లలితపంచమం. అర్థంకూడా లలితకి అప్పుడప్పుడు పంచమం చేర్చటం. కృతిపాడితే రాగభావం. చక్కగా విదితం అవుతుంది.

చాలాచిన్నరాగం అయినా నిర్థుష్టరూపం ఉంది. సూక్ష్మమైన అపూరూపమైన రాగం భక్తిప్రధానమైనది.

1. శ్రీ శుక్రభగవంతమ్ నవగ్రహ కృతి దీక్షితర్
2. తధీంధీంతతననా తిల్లానా ఆది
3. తామోంతనతదిదిన తిల్లానా ఆది
4. స్మరసుందరాంగునికి జావళి ఆది

ఫలమంజరి

ఫలమంజరి 22వ మేళకర్త ఖరహరప్రియజన్యం.

మూర్ఛన

ఆరోహణ స గ మ ద స (సగమపమదస)

అవరోహణ స ని ధ ప మ గ మ రి స

స్వరస్థానములు స,ప,గాక, చ్చరి,సాగా, శుమ, చద్ధై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం, ఔడవ వక్రసంపూర్ణం.

అపూర్వరాగం, రసవంతమైనరాగం కానడ రాగమునకు దగ్గరగా ఉండురాగం.౨. వినువారు ఫలమంజరిని, కానడ అనుకొనుటకు అవకాశము కలదు.

తాళ్లపాకవారి రచనలయందు కొన్ని రాగిరేకులలో "పళవంజరము" అనివ్రాసి ఉన్నది. ఇది ప్రాచీనరాగమైనా. దీనిని ఉద్ధరించినవారు త్యాగరాజస్వామి వారే.

సంక్షిప్తరాగాలాపన.

సా । గమరిసన్నిధాసా । సగమపమగామారీసన్నిధ । సగమారిసన్నిధసాగామా । గమ దా । నీదపమగా । మదసనినిదదపపమగామరీ । సాగమపమగమదా । మదామదసా । సానిదపమగమదసా । దసగమరిస । సానీదా । నిదపమగా । మదానీదపమగా । మదరిసనిదపమగా । మదసనిదపమగా । మదపమగా మపమగమరిసరీ । సన్నిధాసా । సగమారీసన్నిధ । ధాసా. ।

రచనలు

1. సనాతనాపరమపావనా - ఆది - త్యాగరాజస్వామి.

2. శ్రీనారసింహ - ఆది - త్యాగరాజస్వామి.

బలహంస.

బలహంస 28వ మేళకర్త హరికాంభోజి జన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిమపదసో

అవరోహణ సనిదపమరిమగసా

స్వరస్థానాలు స,ప,గాక చరి; అంగా; శుమ; చధ్రై, కైని.

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం. వర్జ్యరాగం. అరోహణలో గ,ని, లు లేవు జౌడవవక్రసంపూర్ణరాగం రక్తిరాగం. చిన్నరాగం అయినా నిర్దుష్టమైనరూపం ఉంది. శృంగారం భక్తిరసాల కలుగచేస్తుంది. రాగం, స్వరకల్పన బాగాపాడవచ్చు. తక్కినవి అనగా నెరవు , తానం పల్లవి పాడవచ్చు కాని అంత అవకాశం లేదు. రెండుస్థాయిల్లో మధ్యమదురితకాల ల్లో ఈ రాగాన్ని పాడవచ్చు.

వాది స.

సంవాదులు స-ప ; స-మ ; రి-ప ; మ-ని ; మ-సే ; ప-సే.

జీవస్వరాలు. అన్నిజీవస్వరాలే

గ,ని తప్ప తక్కిన స్వరాలు అన్ని గ్రహన్యాసస్వరాలే . గ్రహన్యాసస్వరాలే.

సంక్షిప్తరాగాలాపన.

పదసోనీదపా । పానిదపమరీ । రీపమగసా । రిమాపాదా । పాదసో పాదాసోరీ; పామగసా సో । సరీసనిదపా । పదసానిదపా । పానిదపమమరీ రిపమగసా । ససన్ని దప్తా । పధసా.

రచనలు

1. తల్లిదండ్రులు-ఆది-త్యాగరాజు
2. ఎన్నడుదయవచ్చునో-రూపకం-పట్నంసుబ్రహ్మణ్యయ్యర్.

బహుదారి

బహుదారి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం.

మూర్ఛన

ఆరో నగమపదనిసా

అవరోహణ సనిదనిపమగసా (సనిపమగసా)

స్వరస్థానాలు స,ష గాక, అంగా; శుమ; చద్రై, కైని.

స	.	.	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం వర్జ్యరాగం, మూర్ఛనలో రి లేదు. షాడవరాగం. రక్తిరాగం బహుదారి రాగం కర్ణాటకసంగీతానికి త్యాగరాజస్వామి వారి భిక్ష.

1. షాడవవక్రషాడవం 2. షాడవ ఔడవం

వాది. స.

సంవాదులు స–ప; స–మ; గ–ద; మ–ని; ప–స; మ–స;

అన్నీ జీవస్వరాలే, నిషాధం తప్ప అన్నీగ్రహన్యాసస్వరాలే.

రంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

మగసాగసన్నిప్తా । ధ్నానిసా । నిసగాస । గామపమగసాగ నిసానిప్తా । సనిసగాసా । నిసగమపామాగా । గమపదనిపామాగా । మగాసా । మపదనిసాసనిదనిపా । పమనిపమగగామగా । మపదనిసగాసా । సనిసగాస గమగసగానిపా । దాని। సగాససనినినినిసానిపా । గమపదనిసానిపా । మమనిపమగాగమపమగన సాగా నిసాసనన్నిప్తా । ధ్నానిసా । సనిసగాస్తా. ।

చనలు

బ్రోవ భారమా – ఆది–త్యాగరాజు.

బంగాళా

బంగాళా, 29వ మేళకర్త ధీర శంకరాభరణం జన్యం

మూర్చన

ఆరోహణ సరిగమపమరిపసా

అవరోహణ సనిపమరిగరిస

స్వరస్థానాలు స,ప,లు గాక, చరి, అంగా, శుమ, చద్రై, కాని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	.	ని	స

ఉపాంగం, వర్జ్యరాగం, ఆరోహణలో ద,ని, లేవు.

అవరోహణలో, ద లేదు.

వక్రజౌడవ వక్రషాడవరాగం. అర్ధకంపితరాగం

అపూర్వరాగం. చిన్నరాగం, నిర్దుష్టమైనరూపం లేదు. రాగం మొదలైన మనోధర్మసంగీత రీతులకు అనుకూలమైనరాగం కాదు.

రచనలు

1. గిరిరాజ సుతా–ఆది–త్యాగరాజు.

బిందుమాలిని

బిందుమాలిని 16వ మేళకర్త చక్రవాక జన్యం

సగరిగమపనిస

సనిసదపగరిస.

స్వరస్థానములు స,ప,లుగాక, శురి, అంగా, శుమ, చద్తై, కైని

స	రి	.	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం. ఉభయవక్రషాడవం వర్జ్యరాగం ఆరోహణ యందు 'ద', అవరోహణ యందు 'మ' వర్జ్యం కరుణరస ప్రధానరాగం. ఈరాగము త్యాగరాజస్వామివారి సృష్టి. కృతిని బట్టి ప్రయోగములతో రాగమును పాడవలెను.

సంక్షిప్తరాగాలాపన

సా గారిగ్గమాపగారీసా । నిసరిసారినిసదథా । పనిసరీసా । నిసగారిగమపగారీసా। గారిగమపా । పానిసేదాపా । దపగరిగమపా । పాసేనిసా । నిసగా । రీగమ పగరీసా । సానిసరిసనిసాదాపా । పానిసదాపా । దపగరిగమాపగరిసా । నిసరిసా రినిసదాపా । పాసనిసా. ।

రచనలు

1. ఎంతముద్దో ఎంతసొగసో - ఆది-త్యాగరాజస్వామి.

బిలహరి

బిలహరి రాగం 29వ మేళకర్త ధీర శంకరాభరణ జన్యం భాషాంగం ఔడవసం పూర్ణం. రక్తిరాగం ప్రసిద్ధరాగం. నిర్దుష్టమైనరూపం రసం ఉన్నరాగం. శృంగార భక్తిరసాలు వ్యక్తం చేస్తుంది కైశికనిషాధం. అన్యస్వరం ప్రయోగాల్లో ఉంది.

మూర్ఛన సరిగపదసౕ ఆరోహణ

సౕనిదపమగరిస అవరోహణ.

స్వరస్థానాలు స,ప, గాక చరి; అంగా; శు.మ; చద్రై; కైని; కాని.

		చరి	అంగా శుమ	చద్రై	కాని	
స్వరస్థానాలు	స .	రి .	గ మ .	ప . ద .	ని	సౕ

అన్యస్వరం అయిన కైశికనిషాధం గల ప్రయోగాలు పాడక పోయినా ఈ రాగం రాణిస్తుంది. ఉపాంగంగా పాడినారాగభావానికి లోటు ఉండదు. కైశికనిషాధ ప్రయోగాలు చిన్నఅలంకారం వలె(లేక) భూషణంవలె ఉంటుంది. రాగం, నెరవు . స్వరకల్పన ఈ రాగంలో పాడవచ్చు. తానం, పల్లవి కూడా పాడవచ్చు.). మరీ విస్తృతంగా (కళ్యాణీ, తోడి మొదలైన 5, 6 రాగాల్లాకాకుండా) కాక, మధ్యరకంగా (గంటకాలానికి) బదులు) అరగంటకాలం పాడవచ్చు. రాగమాలికా శ్లోకంలో ఒకరాగంగా చాలాబాగుంటుంది. ఎక్కువ కాలం కాకపోయినా కొంచెం తక్కువ సేపు పాడటానికైనా చాలా అందమైనరాగం చాలా రుచికరం అయిన రాగం. కోమలంగా సుకుమారం కలిగినరాగం. త్రిస్థాయిరాగం మంద్ర పంచమనుండి తారపంచమంవరకు మధ్యమ ధృతకాలాల్లో పాడవచ్చు.

పూర్వం 'దేశాక్షి' రాగం వాడుకలో ఉండేది. ఇప్పుడు అది వాడుకలో లేదు. బిలహరికి దేశాక్షికి చాలా పోలికలు ఉన్నాయి. బిలహరిరాగం ప్రబలంగా వాడుక లోకి వచ్చి దేశాక్షిని కాలచక్రం క్రింద తోసేసి కనుమరుగుచేసింది. 'సావేరి" వచ్చి "మలహరి"ని అలాగే కనుమరుగుచేసింది.

గమకంగా బిలహరి మూర్ఛన

ఆరోహణ స <u>సగరీ</u> గ ప <u>పసదా</u> స

స రి గ ప ద స

అవరోహణ <u>సాసని</u> <u>నిదాని</u> <u>దపా</u> <u>పపమగ</u> <u>గారిగ</u> <u>రిసా</u>,

స ని ద మగ రి స

అపురూపప్రయోగాలు

దనిసనిదపా । నిసనిదపా । పదమగరీ । దామగ । గగదానిదపా । రిగమగరిస । గపదసా మా మమగరి । గరినిద । రినిదప । పరీగపా । సనిరిససనినిదదాసా ।

కైశికనిషాధం (అన్యస్వరం) ప్రయోగాలు.

దానిదపాదపమగ । పదనిదదపమగ । నిదదసమగ । పానిదదపః గపదసా ।

వాదిస్వరాలు స,ప.

సంవాదులు స-ప; రి-ప; గ-ద; గ-ని; ప-స; స-మ మ-స;

అంశ (లేక) జీవస్వరాలు స,ప,రి,గ,ద,ని,మ అన్నీ జీవస్వరాలే.

గ్రహస్వరాలు / న్యాసస్వరాలు } స, ప, గ, ద, రి

మ,ని.లు గ్రహన్యాసాలుకావు. అన్యస్వరమైన కైశికనిషాధం కూడా గ్రహన్యాస స్వరంకాదు.

రాగరంజక ప్రయోగాలతో చేరిన సంక్షిప్తరాగాలాపన

గాపాదాసా । సనినిదదా పదసా । సానిదనిపా । పాదదపమగరిగారి గాపదపమ గరీగరిసన్నిధసా । సరిగపాపమమామగారి । గపదసానిదపదా పాదసారిగామగ రిసనిదాపా. దారిసనిదాసనినిద । పానిదదాపమగరి । గపదసరిగారిసనిదసా । సరిగప పమగరిగారిరిసనిదా దానరిగారిరిగమగామరిస సరిగరిసనిధాప పాదసానిపదాపపమగరిగారి । గదదపమగరిగసరిగపాదాసామామగా । గదపదాప పదదమామగారి । గదపమాగగరీగరిసనిధరిధాసా. ।

బిలహరిలో గల ప్రసిద్ధ రచనలలో కొన్ని.

1. గీతం పాలయనాగేశ్వర
2. తానవర్ణం - ఇంతచౌక సేయ - వీణకుప్ప
3. పరిదానమిచ్చితే - ఖండచాపు - (ఝంప) - పట్నంసుబ్రహ్మణ్యాఅయ్యర్
4. ఇంతకన్నానందమేమిరా - రూపకం - త్యాగరాజు
5. కనుగొంటిని - ఆది - త్యాగరాజు
6. నాజీవాధారా - ఆది - " "
7. శ్రీబాలసుబ్రహ్మణ్య - చాపు - దీక్షితర్
8. స్మరసదామానస - ఆది - స్వాతితిరునాళ్.
9. ఏకదంతం భజేహం చాపు దీక్షితార్
10. దొరకునా ఇటువంటి ఆది త్యాగరాజు

బగడ

బేగడరాగం 29వ మేళకర్త ధీరశంకరాభరణ జన్యం భాషాంగరాగము కైశికని షాధం. అన్యస్వరం ధీర్ఘనిషాధం, పదనీదప, సనీదప అను ప్రయోగాలలో కైశికనిషాధం. సనిదప, అనునప్పుడు కాకాలినిషాధం

మూర్ఛన

ఆరోహణ సగరిగమపదపస

అవరోహణ సనిదపమగరిస సనీదపమాగరిస

స్వరస్థానాలు

స.	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	ని	స.

వక్రషాడవసంపూర్ణం, రక్తిరాగము, ప్రసిద్ధరాగము వర్జ్యరాగం. బేగడ మీగడ వలె నుండును అనులోకోక్తి కలదు.

స్వరస్థానములు స,ప,లు గాక, చరి, అంగా, శుమ, చద్రై, కాని, కైని.

బేగడమధ్యమము శుద్ధమధ్యమమునకు ఒక శృతిహెచ్చుగా పలుకును శృతుల పరిభాషలో ఈ మధ్యమమును తీవ్రమధ్యమము అని అందురు. దీనిని బేగడ మధ్యమము అని కూడా అందురు. ఆరోహణ మందు నిషాధము వర్జ్యము. బేగడ ఆది తాళం తానవర్ణమునందు దనిసరీస అను ప్రయోగము కలదు.

ఈ రాగములకు నిర్ధుష్టమైనరూపం, రస, భావములు కలవు. మనోధర్మసంగీతమునకు, అనగా, రాగాలాపన, స్వరకల్పన, నెరవు ,తానము, పల్లవిపాడుటకు అనువైనరాగము. పాండిత్యం వ్యక్తముచేయురాగం విశ్రాంతిగా, దీర్ఘకాలము పాడుటకు అవకాశము కలిగినరాగము.

జనప్రియమైనరాగము, కర్ణాటకశుద్ధమైన రాగము. రిషభ, మధ్యమ, నిషాధములు కంపితములు

గ్రహస్వరములు,గ,మ,ని,స,ప.

న్యాసస్వరములు స,గ,మ,ప,ని.

జీవస్వరములు మ,ని.

వాదిస్వరము, గ్రహస్వరము స.

సంవాదులు స-ప; రి-ద; గ-ని; మ-ని; ప-స;

బేగడ రాగరంజక ప్రయోగములు

నిసగరిగా । సనిగరిగా । మపదపసా । పదనీదప । మాగరిస । దరినీదప
నిసగరిగా, సనిగరిగా, అనేప్రయోగాలలో కాకలి, కైశిక నిషాధములు రెండును బాగుగనే ఉండును. రిసనిస అను ప్రయోగమున కైశికనిషాధము బాగుండును.

అపూరూపప్రయోగములు,

దనిసరీస ఇందు కాకలినిషాధము పలుకును.

రిసనిసపదాప । దపమపగరిసా । గమమదదరిరిసనీదప ।.

బేగడ ఆదితాళతానవర్ణము నేర్చి అవగాహన చేసుకొనిన ఈరాగమునందు గ ప్రయోగములు బాగుగా తెలియును.

సంక్షిప్తరాగాలాపన

నిపగరిగా । మా;;; దపమగరీస । రిసనిసానిపదాపసా;;; । గామా
దా పమమ గరీ;;। గమపదాప । పదనీదా దానిదపా । మా;; దపమగగాపమమా
గమప దాపసా । రిసనిసేదపదాపసా । నిసగామగరీ రీగరిసా
సారిసనిసేదపదాప । పదారీ;; రిసనీదాపా మామాదాపమగ । గాపమమారిగ
గామాదారీ రీగరిస నీదపా । మాగరీ సా । రిసనిసదపసా;; ।

రచనలు

1. ఆదితాళవర్ణం ఇంత చలము
2. వల్లభనాయకస్య-రూపకం-దీక్షితర్
3. నీవేరాకులధనము-చాపు-త్యాగరాజు
4. నాదోపాసన - ఆది-త్యాగరాజు
5. త్యాగరాజాయ నమస్తే-రూపకం-దీక్షితర్
6. శంకరినీవని-రూపకం-సుబ్బరాయశాస్త్రి
7. మననున నెరనమ్మితిని-రూపకం- పట్నం సుబ్రహ్మణ్యయ్యర్
8. అనుదినమును కావుమయ్య-రూపకం
9. అభిమానమెన్నడుకల్గు రామ-రూపకం - రామ్నాడ్ శ్రీనివాసఅయ్యంగార్

బేహగ్

బేహగ్ 65వ మేళకర్త మేచకళ్యాణి జన్యం.

మూర్ఛన

ఆరోహణ సగమపనిదనిసా

అవరోహణ సనిదపమగమగారిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి;అంగా;ప్రమ;చధై;కాని;

శు.మ. అన్యస్వరం మూర్ఛనలోనే అవరోహణలో ఉంది. ద్విఅన్యస్వరభాషాంగ రాగం (అన్య) దేశీయరాగం. దీని బ్యాగ్, బిహగ్ అని కూడా అంటారు. దేశీయ రాగాల్లో కొన్నిటికి పూర్తిగా గమకాలు ఉండవు. ఇది అర్ధకంపితరాగం. కైశికనిషాధం కూడా అన్య స్వరంగా ప్రయోగాలలో వస్తుంది.

స		రి	.	గ	మ	మ	ప	.	ద	.	ని	స

వాదిస్వరాలు స,ప,

సంవాదులు స-మ; స-ప; రి – ప; రి–ద; గ–ని ; ప–స; మ–ని;

జీవస్వరాలు స,ప,మ,మ,ని..

గ్రహన్యాసస్వరాలు స,గ,ప,ని రి,ద,మ,మ, గ్రహన్యాసాలు కావు.

ఈ రాగాం కర్ణాటక శుద్ధమైనరాగం కాదు. హిందూస్థానీ సంగీతంలో నుండి కర్ణాటక సంగీత పద్ధతికి తీసుకొని రాబడింది. కచ్చేరీలో ముఖ్యమైనరాగంగా గాని, ఉపముఖ్యరాగంగా గాని పాడటం ఆచారంకాదు, రాగమాలికలో చివరరాగాలలో ఒకటిగా, పాడవచ్చు. జావళీలు, భక్తిసంగీతరచనలు ఈ రాగంలో ఉంటాయి. రాగాలాపన కొంచెం చేయవచ్చు. లలిత సంగీత రచనలు ఈ రాగంలో బాగుంటాయి.

ఈరాగం యొక్క మండలం

ఆరోహణ నిసగమపనిదనిసనినిగమప

అవరోహణ పమగమగరిసనిదపమగమరిసనిసా

మం(దనిషాదం నుండి తారపంచమంవరకు రంజకంగా ఉంటుంది. చాలా రక్తి అయిన రాగం. ఆకర్షణీయమైనరాగం నిర్దుష్టమైనరూపం, ఉంది. శృంగార భక్తిరసాలు ఈ రాగంలో రాణిస్తాయి. సాయంకాలం పాడదగినది. కర్ణాటక సంగీతంలో చేర్చబడిన కొన్ని దేశీయరాగాల్లో ముఖ్యమైనది. దీనిలో స్వరకల్పన కూడా పాడవచ్చును కాని తానం పల్లవి నెరవు పాడటం ఆచారం కాదు.

రాగరంజక (పయోగాలు

గమపనిసా ; గమపనిసా ; నిదనిసానిదపమ ; మపదగమగా ; మపరీగమాగా ; గమపదనిదపమపమగ

రంజక (పయోగాలతో సంక్షిప్తరాగాలాపన

నిసగమపాగమగా । గారిసా । గమపనిదనిసాని । దపమపదపమదపమాగా। మమగరి సానీసా । మపమపారి గమదపమగా। గమపదనీదాదాపాదమపామాగా గమపనిదనిసానిద పమ । పాదాపమదపమగా । గమపనిదనిసా ; నిసగమపామగమరిగా । మమగరిసా నిసరిసాదపా । మపదగమగా। గారిసానిదనిరిదసా ।

రచనలు

1. దూరమాడవరేనే

2. వగలాడిబోధనలకు.

బృందావనసారంగ

బృందావనసారంగ 22 వ మేళకర్త ఖరహరప్రియజన్యం

మూర్చన ఆరోహణ సరిమపనిస

అవరోహణ సని పమరిస

స్వరస్థానాలు స, ప, గాక, చరి, సాగా, శమ, చధై, కైని.

స	.	రి	.	మ	.	ప	.	ని	.	స

భాషాంగరాగం ఆరోహణలోగల కాకలివిషాభం అన్యస్వరం, వర్జ్యరాగం మూర్చనలో గ, ద, లేవు ఔఢవరాగం దేశీయరాగం హిందూస్థానీ సంగీతంనుండి కర్ణాటక సంగీతంలోకి చొప్పించబడినట్లు తోస్తుంది. రక్తిరాగాల్లో రెండవ తరహాకి చెందిన రాగం. అపూర్వరాగాల కోవలోకి వస్తుంది.

ఈ రాగానికి రెండు విధాల సంప్రదాయాలు ఉన్నవని తోస్తోంది. ఒకటి నిషాధాన్ని కైశికకి కాకలికి మధ్యగా పట్టడం అనగా రెండు కాకుండా పట్టడం. (జారుగమకంతో హిందూస్థానీ గమకంగా పట్టడం) శ్రీరాగపురవిహార కృతిలో వలె పాడటం. రెండవ విధం త్యాగరాజస్వామి కృతి కమలాప్తకుల కృతిలో వలె. ఆరోహణలో కాకలి నిషాభం అవరోహణలో కైశిక నిషాధం వాడటం. ఈ రెండు విధాల రాగాల రూపాలు వాడుకలో ఉన్నాడు.

వాది. స.

సంవాదులు

స ప; స మ; రి ప; మ ని

; మ స; స స.

రాగాలాపన పాడటానికి అనుకూలమైనది కాదు.

రచనలు

1. రాగపురవిహార రూపకం దీక్షితర్
2. సౌదరరాజం ఆశ్రయే ఝంపకా "
3. స్వామినాథేన ఆది "
4. సరసీరంహావన ఆది పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్
5. కమలాప్తకుల ఆది త్యాగరాజ
6. బాలియేఃసంజన్ మే ఆది స్వాతితిరునాళ్

భవప్రియ 44వ మేళరాగం. 8వ వసుచక్రంలో రెండవరాగం శ్రీప్రస్తారం రాగం గం, సంపూర్ణం. సువాది రాగం.

స్వరస్థానాలు స.ప,గాక, శురి. సాగా, ప్రమ, శుద్రై, కైని

స	రి	.	.	గ	.	.	మ	.	ప	.	ద		ని	.	స

పూర్వాంగుత్తరాగం స్వరాలలో, సరిగ,పదనిలు సమానంతరాలు కలిగి ఉన్నాయి. సరి.గ పద,ని ఇది మేళ దశకు మించిరాగస్థాయికు చేరుకున్నది. త్యాగరాజస్వామివారి "శ్రీకాంతనీయెడల బలాతిబల" అనే కృతిని రచించి దీన్ని రాగంగా రూపొందించారు.

వాది గ్రహం స

సంవాదులు స–ప; రి–ద; గ–ద; గ–ని; మ–ని; ప–మ,

అన్ని గ్రహన్యాసస్వరాలే గాంధారనిషాదాలు జీవస్వరాలు తోడి రాగానికి ప్రతి మధ్యమంవేస్తే భవప్రియ అవుతుంది అన్నిప్రయోగాలు బాగానే అందంగానే ఉంటాయి. కరుణ రసప్రధానం.

వెంకటముఖి వారి సంప్రదాయాన్ని బట్టి. ఈరాగం పేరు భవాని. మూర్ఛన సరిగమపదపనిస సానిదపమగారిస ఈ రాగం సంపూర్ణం, షడ్జగ్రహం ఎల్లప్పుడు గానము సేయదగును.

గా,నీ, లు రంజకస్వరములు గపదప, గాదప, పనిస విశేషప్రయోగాలు.

రచనలు

1.లక్ష్యగీతం ప్రణతజనమందార, ఝుంప, వెంకటముఖి

2.చిట్టతానం

3.కృతి జయంతి శివభవాని త్రిసేక, దీక్షితర్

4.సంచారి. మర్త్య సుబ్బరామదీక్షితర్.

5.శ్రీకాంత (కృతి) ఆది త్యాగరాజు.

ఇది మూర్ఛనకారకమేళరాగం. ఈరాగ 'గ'ని గ్రహంచేస్త 34వ మేళం వాగధీస్వరి వస్తుంది. " ద ని గ్రహంచేస్తే 30వ మేళం నాగానందిని వస్తుంది.

ఇందు జన్యరాగాలు

1. భవాని సరిగమదనిస సనిదమగరిస

2.సరసీరహము సరిగమదనిదస సనిదమగరిస

3.సామంత కేళావళి సరిగమదపదస సదనిపమగరిస

4.సారంగమారువ సరిగమదనిస సనిదమపగరిస

భిన్నషడ్జమము (ధుని భిన్నషడ్జమము)

భిన్నషడ్జమము 9వ మేళకర్త ధేనుక జన్యం.

అసంపూర్ణమేళములయందు వేంకటముఖి సంప్రదాయమునందు

ఈరాగమను ధుని భిన్నషడ్జమమని చెప్పియున్నారు.

ఆరోహణ సరిగరిపమపనిస

అవరోహణ సదపమగరిస.

స్వరస్థానములు: స,ప,గాక, శురి, సాగా, శుమ, శుదై, కాని

స	రి	.	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

వక్రషాడవం వర్జ్యరాగం ఆరోహణలో 'ద' అవరోహణలో 'ని' వర్జ్యములు ఉపాంగరాగము. వక్రముర్ఛన కారణంగా పాడటానికి కష్టం అయినా మెలుకవుగా తేలివిని ఉపయోగించి పాడితే అందంగా ఉంటుంది.

కృతిని ఆధారంగా రాగాన్ని పాడటానికి ప్రయత్నించాలి.

సంక్షిప్తరాగాలాపన.

సారిసనిసధాసనిసా | నిసరిగారీసా | సరిగారిరీ | రిపపమమాగరిసా | సరిగా రీ | మాగారీ | పమగారీసా గగరిరీసా | రిగారిరీపామాపనీసరీసా నిసరిసదా పా | మపనిసాదాపా | మపదాపమా | మపదపపమమా | మమపామపదాప | దదపప మగారిస | సరిపమరిసా | సారిసనిసధాప నీసరిసరీ;; రిససా. |

రచనలు

సరివారిలోన చౌకచాలదాయనా ఆది త్యాగరాజు

భూపాలం

భూపాలం 8వ మేళకర్త హనుమత్తోడి జన్యం

మూర్ఛన

సరిగపదసా ఆరోహణ

సదాపగరిసా అవరోహణ

స్వరస్థానాలు స,ప,గాక, శురి, సాగా, శుధై.

స	రి	.	గ	.	.	.	.	ప	ద	.	.	.	.	స	

ఉపాంగం, వర్జ్యరాగం. మూర్ఛనలో మ,ని, లేవు.

ఔడవరాగం కరుణ భక్తిరస ప్రధానమైనరాగం.

తెల్లవారుఝామున పాడదగినరాగం.: జానపదసంగీతానికి అనువైనరాగం.

వాది స. సంవాదులు స–ప; రి–ద; ప–స;

జీవస్వరాలు స,గ,ద.

గ్రహన్యాసాదులు స,ప,గ,ద.

రాగం పాడవచ్చు చిన్నరాగం. రాగమాలికలో ఒకరాగంగా పాడవచ్చు.

మూర్ఛననుబట్టి రాగం స్వరకల్పన మొదలైన మనోధర్మసంగీత రీ పాడవచ్చు. తానం పల్లవి పాడదగినంత పెద్దరాగం కాదు.

రచనలు

రజనావన శ్రీరామా ఆది త్యాగరాజు.

భూషావళి

భూషావళి 64వ మేళకర్త వాచస్పతి జన్యం.

ఆరోహణ సరిగమపదసా

అవరోహణ సనిదపమగరిసా

స్వరస్థానములు స,ప,గాక చరి, అంగా, ప్రమ, చద్రై, కైని.

స	.	రి	.	గ	.	మ	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగము అపూర్వరాగమైనను రక్తిరాగముల కోవలో చేర్చదగినరాగము పూర్వారాగము కాదు. షాడవ సంపూర్ణము

ఈరాగము స్వరకల్పన మొదలైన మనోధర్మసంగీతము విస్తృతముగా పాడుటకు అనుకూలమైనరాగము. ఇది ప్రతి మధ్యమ కాంభోజిగా భావింపతగినది అయిననూ అంత ప్రసిద్ధము కాలేదు. ఈ రాగమున స్వాతితిరునాళ్ రచన ఒకటి తప్ప ఇతర రచనలు కనుపించుటలేదు. ఈ రాగము త్యాగరాజస్వామి ఉద్ధరించినరాగము.

సంక్షిప్తరాగాలాపన

సా | సరిగమపమగరీసా | సారిసనీధపాపాధమసా | ధసరిగ | గమరీ | గమపా పామగరిసా | సారిగారీసా | గమరీ | గామాపా | గమపదాప | పదనీదాపా | పమగరిగమపా | మపదాప | పదనిదనీదపమ | పాదసానీదా | పదరిసని పదసారిగారిసా | సారిసనీదాపా | పదసారీ | రిసనిదపమపదసరిగారి స మపమగారిసా | సారిరిసనిదపమ | పదనిపమగారిసా సారిగారేసా | సదరిసని పదసనిదపమ పదనీదపమా నిదపమాగారి గమపదానిదపమగారీసా పదసనిపమగరీసా సారిగారీసా సదరిసని దపమపదసా

రచన

తనమీదనే చెప్పుకోవలె ఆది త్యాగయ్య.

భైరవం

భైరవం 17 వ మేళకర్త సూర్యకాంతం జన్యం

ఆరోహణ సరిగమపదనిస

అవరోహణ సదపమగరిస

స్వరస్థానాలు స. ప, గాక, శురి, అంగా, శుమ, చధై, కాని.

స	రి	.	.	గ	మ	. .	ప	.	ద	.	ని	స

ఉపాంగరాగం అపూర్వరాగం, ప్రాచీనరాగం. సంపూర్ణషాడవరాగం ఈ రాగంలో ఒకే ఒక కీర్తన త్యాగరాజస్వామి రచించి ఈ రాగాన్ని ఉద్ధరించారు.

సంక్షిప్తరాగాలాపన

సరిగమగరిసా సదనిసాదాపా దనిసరిసరీ గమగరీసా సరిగమపా దనిసదా పామా మపదాపపదనిసా సరిగమగారీసా రిసనిసదాపామా దనిసారిస నిసదాపామా మాపదాపమగరీ సరిగమాగ రిసా సాదాపామాపదనిసాదానీసా

రచన

ఎరియాచగాదయా ఆది త్యాగరాజస్వామి.

భైరవి

భైరవి రాగం 20 వ మేళకర్త నఠభైరవి జన్యం. ఈ 72 మేళకర్తల పథకం రాకపూర్వమే భైరవి ప్రసిద్ధరాగంగా కర్ణాటక సంగీతంలో ఉంది. 72 మేళకర్తలు ప్రస్థరించిన తరువాత, ఈ రాగం 20 వ మేళకర్తగా ప్రస్థారాన్ని అనుసరించి 72 మేళకర్తల ఒడిలోకి వచ్చేసింది. కటపయాది సూత్రం ప్రకారం 20 వ మేళంగా ఉండటానికి భైరవి ముందు నఠ చేర్చారు. భైరవి రాగంలో ప్రకృతి సిద్ధంగానే ఆరోహణలో చతుశ్శృతిధైవతం అన్యస్వరంగా ఉండడం మూలంగా భాషాంగరాగంగా భైరవిని పేర్కొన్నారు. శుద్ధధైవతం తన సహజస్వరం కనుక ఇది 20 వ మేళకర్త. నఠభైరవి జన్యం అయింది.

మూర్ఛన

ఆరోహణ స.రిగ.మ.ప.దని.స

అవరోహణ స.ని.దప.మ.గరి.స

స్వరస్థానాలు

స,ప లు గాక చ.రి; సా.గా ; శు.మ ; శు.ధై ; చ.ధై (అన్యస్వరం) కై.ని..

అన్యస్వరం (చ.ధై) మూర్ఛనలోనే, (ఆరోహణలో) ఉండడం విశేషం.

భైరవి అని పార్వతికి పేరు. భైరవుడు అనగా శివుడు. ఈరాగానికి అంబ పేరు పెద్దలు పెట్టారు. కళ్యాణి అన్న అమ్మవారి పేరే. చాలా వరకు దేవుళ్ల పేర్లే మనరాగాలకి ఉన్నాయి. మన సంప్రదాయం కళలు అన్ని దేవాలయాలలోనూ దేవాలయం చుట్టూ పెన వేసుకొని పుట్టి, అభివృద్ధి చెందటమే ఇందుకు కారణం. గమకములతో ఆరోహణ అవరోహణలు దిగువనుదహరించబడింది.

ఆరోహణ

స	రి	రిగరిగ	గాపమపమపమ	మపా	దపదా	నినిసని	స
స	రి	గ	మ	ప	ద	ని	స

అవరోహణ

స	దాసదాసద	నిదా	ప	మ	మరిగా	రిస
స	ని	ద	ప	మ	గ	రిస

ఈ రాగం మొదలు పెట్టడం స తో గాక ని తో మొదలు పెడుతుంది. (పకడ్ అంటారు హిందుస్థాని సంగీతంలో)

నీ గారి గా మా పా

భైరవి వర్ణం 'నీసారీ, గసారీ' అని మొదలు పెట్టింది. దీక్షితర్ కృతి పల్లవి తోనే మొదలయింది.

నీ ; గా ; రీ ; రీగరి గాపమపా ; దా

బాలగోపాల పా ...... ల

పూర్వాంగమైన 'సరిగమ' అనే స్వరాల్లో భైరవి కి, ఖరహరప్రియకి భేదం రెండింటి సరిగమస్వరస్థానాలు ఒక్కటే అవడం మూలంగా.

కాని గమకం ఈయడంలో భేదం ఉండటం మూలంగా పూర్వాంగం (సరిగమ) ఈ రెండురాగాలు భిన్నమైన రూపాలను నిర్దుష్టంగా పొందేయి.

సాని	నీగారీ	రీగరి	గాపమ	భైరవి
సాని	గారి	గా	మా	

స	రి	మా, గమా,	గ	మ	ఖరహరప్రియ
స		రి	గ	మ	

ఈరాగంలో చతుశ్రుతి ధైవతం అన్యస్వరం అని శుద్ధధైవతం స్వకీయస్వరం ముందుగానే వ్రాయబడింది కదా. అన్యస్వరం అయిన చతుశ్రుతి ఏ సందర్భాల్లో వాడ బడుతుందో చూద్దాం.

· ధైవతాన్ని న్యాసం చేసినప్పుడు ; = సానీదా ;

2. నిషాధాన్ని న్యాసం చేసినప్పుడు ; = దనీ ; పదనిదనీ ; పదసీ ; సనీదసీ

3. తారషడ్జమంపైనగాని ఆప్రాంతాల్లోగాని పాడుతోన్నప్పుడు ; సానిదసిసా గరిరిసః

అవరోహణ ప్రయోగాల్లో సహజ స్వరమైన శుద్ధ ధైవతమే వస్తుంది. శుద్ధై ప్రయోగాలు

ప దనీదాపా దపమపదాపా

పాదపాదమాపా మపదపదా

సానీసీదదాపా నీ ; నిదదదాపా

దపమగరీగమపదాపా

శుద్ధదైవతం న్యాసం చేయకూడదు శుద్ధదైవతం తరువాత పంచమంలో ఆపాలి.

భైరవిరాగంలో స్వకీయస్వరమైన శుద్ధదైవతానికి అన్యస్వరమైన చతుశృతి దైవ సమానమైన ప్రాధాన్యతుంది. సాధారణంగా అన్యస్వరానికి తక్కువ ప్రాధాన్యత ఉ

ఈరాగంలో గాంధారాన్ని గ్రహం చేసి కొన్ని సంగతులు క్లుప్తంగా పాడగ బేహగ్‌వలెను. మధ్యమాన్ని గ్రహం చేసి క్లుప్తంగా సంగతులు పాడితే పున్నా గ వలె వినిపించేటట్లు పాడవచ్చును.

ఇది నిర్దుష్టమైన రూపాన్ని రస, భావాల్ని కలిగినరాగం, కరుణ, భక్తి, శాంతరసాల ఈ రాగంలో వ్యక్తం చేయబడతాయి. అంతకంటే కూడా సంగీతరసం లేక రాగానందంన్ని పొందవచ్చు.

మనోధర్మసంగీత శాఖలైన రాగాలాపన, నెరవు, స్వరకల్పన, తానం, పల్లవి రాగం పాడటానికి అనువైన రాగం మంచి అవకాశం (Scope) కలిగినరాగం. పద్య, శ్లో పఠనానికి వర్ణనకు అనుకూలమైనరాగం. రెండు స్థాయిలు కలిగినరాగం. అ మంద్రమధ్యమం నుండి తార పంచమం వరకు దీని నిడివి (Range) వాద్యాలపై స్థాయిలు వాయించవచ్చు.

విళంబ, మధ్యదృతలయల్లో అన్నింటిలోనూ ఈ రాగం రాణిస్తుంది. అం మధ్యలయల్లోనే చాలా బాగుంటుంది. కచేరీలో ముఖ్యరాగంగా తీసుకొని. గంటన్నరకాలం రాగంతానం పల్లవిగాని, కాగా, కీర్తన, నెరవు, స్వరకల్పన గాని చేయ

ఇది ఉదయ రాగం అయినా ఎల్లవేళలా పాడవచ్చు.

రీతిగౌళ, ఆనందభైరవి, ఈ రాగానికి దగ్గరగా, రసభావల్లో (Mood) ఉంట

భైరవిలో ఒక స్వరమే అన్యస్వరంగ (ద) ఉండుట చేత ఇది ఏకాన్య భాషాంగరాగం.

విశేషప్రయోగాలు

పగారి : సనిపగారి దానిసనీపదాపగారిస దనిసపా గరిసరిసిసపా నినిదదా నిదదమా రిసీనిద నిదనిపదని సరినిద

వాది స్వరాలు స పమని

సంవాదిస్వరాలు స ప; రి ద; గ ని; మ స; స మ; రి ష
గ ద; మ స;

ఇది సర్వస్వరగమక వరీకరక్తిరాగా లతరగతికి, చెందినదే అయినప్పటికీ చతుశృతి రిషభ చతుశృతిధైవతాలకి గమకం ఈయటానికి వీలులేదు.

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన

సారిసనీదనీ ;; నీదాదాపా ; పాదనీదదనీసా నిసరీగరీ రీగా ;; మాపాదా పా పాదపమపామగారీ రిగాగగమపదపాదమ నీనీనీనీనీదాదాపా పాదని దపమా పాదస దదానీసా సారినినిదదాప్తా మపదనిసా సానినిదపా దానీ సా నిసరిగరిగసారీగా ;; గపా మగారీ రీగరిసరీమగరిసా సారినిపాప పాదమా పదదారిననీద దనిసా మపదనిస ంనిపాప మపదనిసానినిదపా పాదనిదపమ మాపదపాదపమాప గారీ గా ;;
మమగారి రిసరీమగరిసా సాగరిసనీద దానీ ; సా

ఈరాగంలో గల ప్రసిద్ధరచనలలో కొన్ని.

1. విరబోణి తానవర్ణ ఆటతాళం వీణకుప్పయ్యర్
2. ఉపచారము చేసేవారు రూపకతాళం త్యాగరాజు
3. ఉపచారములను ఆది త్యాగరాజు
4. కొలువమరెగదా " "
5. ఏనాటి నోము ఫలమో "
6. కామాక్షి స్వరజతి చాపు శ్యామశాస్త్రి

బాలగోపాల ఆది దీక్షితర్

తనయుని బ్రోవ ఆది త్యాగరాజు

రక్షబెట్టరే "

చింతయమాం రూపకం దీక్షితర్

భౌళి 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం

మూర్ఛన

ఆరోహణ సరిగపదసా

అవరోహణ సనిదపగరిసా ఔడవషాడవం.

(ఉపాంగవర్జ్యరాగం) ఆరోహణలోమ,ని లేవు అవరోహణలో 'మ' లేదు. ఘనరాగం ద్వితీయ ఘనరాగ పంచకంలో ఒకటి. స్వర స్థానాలు స,ప,గాక, శు.రి;అంగా;శుద్ధై;కాని;

స	రి	.	.	గ	.	.	ప	ద	.	.	ని	స

గమకంగా మూర్ఛన

ఆరోహణ

స సరి పగ గపా పదా దసా

స రి గ ప ద స

అవరోహణ

స సని పద ప పగ సరి సా

స ని ద ప గ రి స

ఉదయంరాగం, మేలుకొల్పులు ఈరాగంలో చాలాఉన్నాయి. మేలుకొల్పురాగంగా చాలాప్రసిద్ధిగాంచింది.

దీనిలో రి,ద,లు ద్విశృతి పలుకు తాయి. వీటిని దీర్ఘంగా గమకంలేకుండా కొన్ని సందర్భాల్లో పట్టవచ్చు. ఉంటుంది. 4,5,గంటలకు ఈరాగాన్ని మురళీమీద వాయిస్తో ఉంటే చాలా హాయిగా ఉం టుంది.

వాదిస్వరాలు స,ప,

సంవాదులు స-ప; రి-ద; ని-గ; ప-సా. అన్నీ జీవస్వరాలే నిషాదంతప్ప అన్నీ గ్రహన్యాసస్వరాలే.స

భౌళికి భూపాలకి రేగుప్తి చాలా దగ్గర సంబంధం ఉండటం బట్టి చిన్న విద్వాంసులు కూడా కొంతమంది వాటిని ఒకదానికి ఒకటి అనుకుంటారు కాని అట్లాంటి సందేహాలకు కారణం లేదు. (రేగుప్తికి) రేగుప్తికి నిషాధం లేదు.

ఆరోహణ

స	రి	.	.	గ	.	.	ప	ద	.	.	.	స

అవరోహణ

భూపాల 8 వ మేళకర్త హనుమత్తోడిజన్యం అనగా రేగుప్తికి సాధారణ గాంధారం

ఆరోహణ

స	రి	.	గ	.	.	.	ప	ద	.	.	.	స

అవరోహణ

కచ్చేరిలో రాగమాలికలో పాడవచ్చు. రాగాలాపన మొదలైనవి అంతగా పాడరు పాడితే అంత ఆకర్షణీయంగా ఉండదు ఈరాగం క్రియాంగరాగాల కోవలోకి వస్తుంది. ఒక నిర్ణీతమైన సమయంలో ఒక సందర్భానికి పనికి వచ్చే రాగం (Applied music forms) కి పనికివచ్చే రాగం. కేవల సంగీతానికి (Absolute music forms) అంతగా రాణించదు. భక్తి రసాన్ని కలుగజేస్తుంది. విళంబమధ్యలయల్లో ఆధార షడ్జమం నుండి తారస్థాయి గాంధారం వరకు బాగుంటుంది.

సంక్షిప్తరాగాలాపన

సరిగాపాగా । గపదా దపాగ సా । సారీగాగాపా । గపదాదాదనినిదదపా పదాసానిసిద । దనినిదాప । గపదిసరిగా రీసాసా । సానినిదపా। గపదాదాపా । గపగరీ సా ।

రచనలు

1. మేలుకోవయ్యా ఝంప త్యాగరాజు
2. పార్వతినాయక ఆది స్వాతి తిరునాళ్
3. ఇప్పుడిటుకలగంటి ఝంప అన్నమాచార్య.

మధ్యమావతి

మధ్యమావతి 28వ మేళకర్త హరికాంభోజిజన్యం.

మూర్ఛన

ఆరోహణ స.రి..మ.ప..ని.స

అవరోహణ స.ని..ప.మ..రి.స

ఇందు వచ్చుస్వరస్థానాలు ,స,ప,లు గాక చరి,శుమ్మ,కైని
జౌడవరాగం. వర్జ్యరాగం. గాంధార దైవతములు వర్జ్యం. మూర్ఛనక

మేళం

సరిమపనిస మధ్యమావతి

నిసగమదని హిందోళ

పదసరిమప శుద్ధసావేరి

మపనిసగమ ఉదయరవిచంద్రిక

రిగపదసరి మోహన.

అనగా మధ్యమావతి యొక్క రిషభం గ్రహంచేస్తే హిందోళ.

" " మధ్యమం " శుద్ధసావేరి

" " పంచమం " ఉదయరవిచంద్రిక .

" " నిషాధం గ్రహంచేస్తే మోహన వస్తాయి అందుచేత ఈమధ్యమావతిరాగమును మూర్ఛనకారక రాగము అంటారు .

పైన ఉదహరించిన అయిదు రాగములు మూర్ఛన కారక రాగములే.

రాగాలాపనకు మంచి వకాశము కలదు. అటులనే స్వరకల్పనకుకూడాను. నెరవునకు కూడా మంచిఅవకాశముకలదు. కచ్చేరీయందు ఉపముఖ్యరాగము గా పాడవచ్చును

.శుభప్రదమైనరాగము. కచ్చేరీ చివర ఈరాగము పాడుట సంప్రదాయము కచ్చేరీలో ప్రమాదముున వచ్చు అపస్వరదోషము చివర ఈ రాగము పాడిన హరించును. అను పెద్దల నానుడి కలదు. నిర్దుష్టమైనరాగ భావము రాగరూపము కలదు.

దీనియందు వచ్చు కైశికనిషాధము ఒక్కఛాయ కొన్ని సందర్భములలో తక్కు పలుకును. పరిసనీ, అన్యప్రయోగమునందు. భక్తి,కరుణ, రసములు ఈరాగవ యొక్క ప్రధానరసములు.

అన్నిస్వరములు, గ్రహ, అంశ, న్యాసస్వరములే.

వాదిస్వరము 'స'

సంవాదులు స–మ; రి–ప; మ–ని; ప–స; స–ప; మ–స;

ఎల్లవేళలపాడవచ్చును. రాత్రిరాగం. రాగరంజకప్రయోగములు రీమపమరీ నిసరిమపనీప। నిపమా। పనిమా। పని సరినీస। పానిమాప।రీపమరీస। నిసరిమ రిసనీ। అపురూపప్రయోగాలు రిరిమమ నిని రిరి మా రిమ మని నిరి మా రి నిప నిసా।

సంక్షిప్తరాగాలాపన :–

సా;; రిమపమరీ, సా, । సనిరిసనిపా । పసానిసా । నిసరిమరిసనిపా । పనిసరీ; ;సా । రీమపామరీ,స \। నిసరిమారిసనిపా । పనిసారిస సనినీపనిసా నిసరిమారి సనిపానీసా రిమపనీపమపా ; నినిపమరిమరిసనిప పనిసరిమపనీపా నినిపా;నిని మామపామరీ। రిమపనిసానిపామరీసా । మరిపమనిప సనిసారిసనిప । పసానిసా । నిసరిమరీసా । సనిరిసనిప నినిమా పనిసరీసస । రిమపమరీసా । నిసరిమా రిమరి సరిసనిపనిసా । మపనిసరీసా । సనిపమరీస రీపమమరీమ సరీసనా । సనిరిసనిపపాసానిసా

రచనలు

.. తానవర్ణం-ఆది

2. అలకలల్లలాడగగని- రూపకం- త్యాగరాజు

3. పాలించుకామాక్షి – ఆది -శ్యామశాస్త్రి

4. రామకథానుదా -ఆది- త్యాగరాజు

. నాదుపైపలికేరు ఝంప – "

6. వెంకటేశానిను–ఆది – "

7. ఏనాయకునివలెను -ఆది – "

మందారి

మందారి 51వ మేళకర్త కామవర్ధని జన్యం

మూర్ఛన

ఆరోహణ సరిగమపనిస

అవరోహణ సనిపమగరిస

స్వరస్థానాలు స,ప,గాక, శురి, అంగా, ప్రమ, కాని.

స	రి	.	.	గ	.	మ	ప	.	.	.	ని	స

ఉపాంగం, వర్జ్యరాగం, మూర్ఛన యందు 'ద' లేదు. షాడవ షాడవరాగం.

వాది. స .

సంవాదులు స–ప; గ–ని; మ–ని; ప–స

జీవస్వరాలు , ప,వ,మ,ని,గ,

గ్రహన్యాసస్వరాలు స,ప,గ,ని. రిమలు గ్రహన్యాసస్వరాలుకావు.

గమకంగా మూర్ఛన

ఆరోహణ ససరి గ పమ ప సని సా

సరి గ మ ప ని సా

అవరోహణ స సని ప పమ గ సరి సా

స ని ప మ గ రి సా

అపూర్వరాగం అయినా పాడితే రక్తిగా ఉంటుంది. రాగం మొదలైన అయిదు మనోధర్మగీత శాఖలు అంశాలు పాడవచ్చు.

రెండు స్థాయిల్లోను, మధ్యదురితలయల్లో పాడవచ్చు. ఈ రాగానికి ధ చేరిస్తే కామవర్ధని అవుతుంది 'రి'తీసివేస్తే అమృతవర్షిణి అవుతుంది. బాగాపాడితే, ఇంకా కొన్నిరచనలు చేస్తే దీనికి ఇంకా నిర్దుష్టమైన రూపం వచ్చి మంచి

రక్తిరాగంగా రూపొందుతుంది.

సంక్షిప్తరాగాలాపన

సారిగాగమపమగమగారిసా । సారిగరిసనిప । నిసరిగా । గమపనిప
పమనిపపమమగగా । మపనిసరిసనిపా నిసా । నిసరిగా । గరీమ గరిసా
సానిసారిగరిసనిపా । పమగమగాపమగరీ । మగరిసా । సనిపానిసా. ।

రచనలు

పరలోకభయ –ఆది –త్యాగరాజు

మంజరి

మంజరి 22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం.

ఆరోహణ సగరిగమపనిదనిస

సనిదనిపమరిగరిస

స్వరస్థానాలు స,ప,గాక, చరి, సాగా, శుమ, చద్రై, కైని

ఉపాంగరాగం, ఉభయవక్రసంపూర్ణరాగం అపూర్వరాగం.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఖరహరప్రియరాగాన్ని వక్రప్రయోగాలతో పాడితే

ఈ రాగం అవుతుంది ఈ రాగం త్యాగరాజస్వామి వారిసృష్టి. ఈరాగంలో ఇతర వాగ్గేయ కారుల రచనలు కనుపించుటలేదు

సంక్షిప్తరాగాలాపన

సా । సాగారిగామ । మారిగారిసా । సానిధనిషా । నిసనిసా । గరిగమపా।
పమరి గరిస । నిదనిపదనిసా । పాగారిగమపానీదపమా । పానిదనిసా।
సనిదనిపమ పనిదనిసా । నిదనిసా । సాగారిగమా । పామరిగారిసా । సానిదనిపా।
పామరిగా రిసా । సారిసనిధనిపానిదనిసా. ।

రచన

1. పట్టి విడువరాదు ఆది త్యాగరాజస్వామి.

మణిరంగు

మణిరంగు 22వ మేళకర్త జన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిమపనిస

అవరోహణ సనిపమగరిస

స్వరస్థానాలు స,ప,లుగాక, చరి, సాగా శుమ, కైని

స	.	రి	గ	.	మ	.	ప	..	.	ని̣	.	స

ఉపాంగరాగం రక్తిరాగం. వర్జ్యంరాగం ఆరోహణలో గ,దలు అవరోహణలో ద వర్జ్య వషాడవరాగం ప్రాచీనరాగం మంచి అందమైనరాగం. కరుణ, భక్తి రసాలకు వాలమైనరాగం.

గ్రహస్వరం స.

వాదిస్వరాలు గ,ని లు

జీవస్వరాలు రి,గ,మ,ని,లు

సంవాదులు స – ప; రి — మ; మా-స; ప-స. గాంధారం న్యాసంకాదు.

మణిరంగు;శ్రీరాగం సోదరరాగాలు పమగరిస మణిరంగు;పమరిగరిస శ్రీరాగం భేదాలు తప్ప. తక్కిన ప్రయోగాలు ఈ రెండురాగాలకు ఒకేవిధంగా ఉంటాయి. ాలాపన, స్వరకల్పన విస్తృతంగా చేయవచ్చు.

సంక్షిప్తరాగాలాపన

రీపమగరిస। సారిగరిసనిప | పనిస్తరీ | రిమనీపగారి, రిపమగరిస। రిమపనిసా
నిపమగారి | సరిపమగరిసనిసరీగరి సనిపపాసనిసా | రిమపనిసనిపమపనిసా।
పానిసారీసరిగారిసా పనిసరిమాగరిసా సనిగరిసనిపా | నీపమగారి
సరిపమగరిససనిపపసానిసా

I

రచనలు

1. రానిదిరాదు - ఆది త్యాగరాజు
2. నీకు సరి ఎవరురా - ఝంప - " "
3. మామవపట్టాభిరామ — చాపు - దీక్షితర్
4. జయజయ పద్మనాభ ఆది స్వాతితిరునాళ్.

మనోరంజని

5వ మేళకర్త మానవతి జన్యం.

ఆరోహణ సరిమపదనిస

అవరోహణ సనిదపమగరిస

స్వరస్థానాలు స, ప, గాక శురి, శుగా, శుమ, చద్రై, కాని

స	రి	గ	.	.	మ	.	ప	.	ద	.	ని	స

ఉపాంగరాగం, షాడవ, సంపూర్ణం, వివాదిరాగం.

త్యాగరాజస్వామివారు ప్రకాశింప చేసిన రాగము. వీరికృతి తప్ప ఈరాగమున ఇంకొక కృతి కానవచ్చుటలేదు.

కృతినిపాఠం చేసినతరువాత అందుగల ప్రయోగములు, నడకలననుసరిం రాగము స్వరకల్పన పాడవచ్చును.

సంక్షిప్తరాగాలాపన

సరిమాగారీసా । సారిసనిధనిస్సా । సరిమపదాప । పాదదపమగారీసారీ మప దనిసారిస నిదాపా । పాదానీసా । సారిమా । గారీసా । దరిసనిద మపదాప । దపప మగారీసా ।

రచనలు

1. అటుకారాదనిపల్క-ఆది-త్యాగరాజ స్వామి.

మనోహరి

22వ మేళకర్త ఖరహరప్రియజన్యం

మూర్ఛన

ఆరోహణ సగరిగమపదస

అవరోహణ సదపమగరిస

స్వరస్థానాలు స,ప,లు గాక చరి, సాగా, శుమ, చద్వై

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	.	.	స

ఉపాంగరాగం అపూర్వరాగం. వర్జ్యరాగం మూర్ఛనలో నిషాధంలేదు. వక్రషాడవ షాడవం, రక్తిరాగం.

గ్రహస్వరం స.

వాదిస్వరాలు జీవస్వరాలు గ,ద,లు

సంవాదులు సప; సమ; రిప; రిద; మస; పస; కరుణరసప్రధానం రాగాలాపన స్వరకల్పన చేయవచ్చును. విద్వాంసులు పూనుకోన్నచో ఈరాగము ప్రసిద్ధము అగుటకు అవకాశము కల దు.

ఈరాగమును త్యాగయ్యవారు సృష్టించారు. త్యాగరాజస్వామి మనోహరి రాగంలో ఒక ముఖ్యమైన కరుణ రసప్రధానమైన కృతిని రచించారు. తన జీవితము సమాప్తమగుటకు పదిరోజులకు ముందు ఒక తన్మయావస్థలో ఈ కీర్తనను రచించి పాడిరి.

చరణములో వరమగు బంగారు యొడలో మెరయుచు పదిపూటలపై కరుణించెదన నుచును త్యాగరాజునితో

పల్లవి పరితాపముగని యాడినమాటలు మరచితివో - రూపకం.

మలయమారుతం

మలయమారుతం 16వ మేళకర్త చక్రవాకం జన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిగపదనిసా

అవరోహణ సనిదపగరిస

స్వరస్థానాలు స,ప,గాక, శురి;అంగా;చద్రై;కై.ని

స	రి	.	.	గ	.	.	ప	.	ద	ని	.	స

వాదిస్వరం స

సంవాదులు స–ప; గ–ద; ప–స;

జీవస్వరాలు స,ప,రిని

అన్నిగ్రహన్యాసస్వరాలే

ఉపాంగం;వర్జ్యరాగం మూర్ఛనలో 'మ'వర్జ్యం. షాడవరాగం ఉదయంరాగం కరుణ రసాన్ని కలుగచేస్తుంది.

గమకంగా మూర్ఛన.

ఆరోహణ స సరి గ ప ద దని నిసా

స రి గ ప ద ని సా

అవరోహణ స సని దని ప పగ గరి సా

స ని ద ప గ రి సా

రక్తిరాగం రాగాలాపన స్వరకల్పన, మొదలైన మనోధర్మసంగీత అంశాలు ఆ యిందింటినీపాడవచ్చు. కరుణ రసం కొంచెం ఎక్కువగానే వినిపిస్తుంది ఈరాగం లో అందు చేత ఆకర్షణ తక్కువగా ఉండవచ్చు. కరుణరసానికి కారణం త క్కిన స్వరాలు జతతో శుద్ధరిషభం. కారణం, మధ్యమ దురిత కాలాల్లో మూ డు స్థాయిల్లోనూపాడవచ్చు

క్లుప్తంగా రాగాలాపన

గపరీసానిన్నిధపాధనిస్సా । సారిగాపా । గపదనీదపా । గదపగరీసా ।
సారీగగాపా । గపదానీదా । దానీదాపా । గపదనిపదగపా । నిదదపగరీ । గపగరీసా ।
గపద · నీనిదదా నిదపగాపదాపదనిసా దనిసారిసరీరీరీ గపగరీసా సనిరిసనిదపా
గపదనిదాపా గదపగరీసా

రచనలు

మనసాఎటులోర్తునే –రూపకం–త్యాగరాజు.

మలహరి

మలహరి 15వ మేళకర్త మాయామాళవగౌళజన్యం

రస్థానాలు స,ప,గాక, శురి, అంగ, శుమ, శుదై.

స	రి	.	.	గ	మ	.	ప	ద	.		.		.	స

ూర్ఛన

రోహణ సరిమపదస

ఀవరోహణ సదపమగరిస

ఉపాంగరాగం ఔడవషాడవరాగం వర్జ్యరాగం పూర్వం వాడుకలో ఉన్నరాగం ౕనికంగా అంతగా వాడుకలోలేదు.పురందరదాసులవారు అభ్యానగాన రచనలు చేసి ్రాటకసంగీతపితామహుడు వారు పిళ్లయారి (వినాయకుడు) గీతములు రచించార ్రీగణనాథం 2 కుందగౌర 3 కేరయనీరను 4 పదుమనాభ అనేగీతములు మలహరి ాగమునందే రచించారు. వారుఈ గీతములు రచించిన కాలమునందు మలహరిరాగమ ్రసిద్ధంగా నుండి యుండవచ్చును. ఈ రాగముస్థానే ప్రస్తుతం సావేరిరాగం ప్రసిద్ధంగ ్నది. ఈ రెండురాగములకు అవరోహణ యందు నిషాధము మాత్రమే భేదము.

మలహరి అవరోహణ సదపమగరిస

సావేరి " సనిదపమగరిస

సావేరివాడుకలో నికి వచ్చిమలహరి రాగమును గ్రహణము పట్టించినది.

మలహరి అనగా మలినమును పోగొట్టురాగము అని అర్ధము శుభప్రధమైన ాగము

వాది, గ్రహస్వరములు స,మ,ద

సంవాదులు స - ప;రిద;సమ;సప;మస;పస;

ఈరాగమును ఇప్పుడు ఆలాపన చేసినచో వినికిడిజ్ఞానము మాత్రమే కలిగినవారు. సావేరి అని అనుకోనుటకు అవకాశము కలదు.

రచనలు

1. పంచమాతంగముఖ-గణపతినా-దీక్షితర్

మానవతి (మనోరంజని)

మానవతి 72వ మేళకర్తల పథకమునందు మొదటి ఇందు చక్రమున

అయిదవమేళము మ ప్రస్థారము స,ర,గ,మ,ప,ది,ను సంపూర్ణసంపూర్ణ కటపయసూత్రము ననుసరించి న=0, మ-5 5వ మేళం

శుద్ధగాంధారం ఉంది కనుక ఇది వివాదిరాగం.

పూర్వాంగం సరిగమ కనకాంగి, ఉత్తరాంగం పదనిస శంకరాభరణం స్వరస్థానములు స,ప,గాక, శురి,శుగా, శుమ, చద్రై, కాని

స	రి	గ	.	.	మ	.	ప	.	ద	.	ని	స

సనిదనిసా సరిస గమాపదనిసారిసా సనిదమగమగరిసా అనిపాడితే వి దిత్వంఉండదు.

ఇది మూర్ఛనకారకమేళం

దీని మధ్యమం గ్రహించేస్తే 61వ మేళం కాంతామణి వస్తుంది ఈరాగానికి వెం టముఖి సంప్రదాయంలో మనోరంజని అనిపేరు. కటపయాది సూత్రనికి సరి తుంది. 5వ మేళం అవుతుంది.

మనూరంజని అసంపూర్ణమేళం సరిమపదనీస సనిదపమరిగరిస

రచనలు

1. గీతం ఉరుళిత త్రిపుట వెంకటముఖి
2. తానం
3. కీర్తనం బాలాంబికే పాహి మత్య దీక్షితర్
4. సంచారి ఏకతాళం సబ్బురాయదీక్షితర్

ఇందు జన్యరాగం.

ఘనశ్యామల సగమపదస సనిదపమగరిస

ఈరాగ మధ్యమాన్ని గ్రహించేస్తే 61వ మేళం కాంతామణివస్తుంది.

మాయామాళవ గౌళ

మాయామాళవగౌళ 15వ మేళకర్త 3వ అగ్నిచక్రం లో 3వరాగం 'గో'ప్రస్తారం రాగాంగరాగము, షడ్జగ్రహము

స్వరస్థానాలు స,ప,గాక, శురి;అంగా;శుమ;శుదై;కాని సంపూర్ణం

మూర్ఛన

ఆరో సరిగమపదనిస

అవరోహణ సనిదపమగరిస

స	రి	.	.	గ	మ	.	ప	ద	.	ని	ని	స

అనెక జన్యరాగములు కలిగిన మేళరాగము. ఈ మేళము మేళదశను అధిగమించి రాగదశకు చాలాకాలము క్రిందటే చేరినది. నిర్ధుష్టరూపము కలిగినరాగము. శాంత, భక్తి, కరుణరసములను వ్యక్తీకరించురాగము పూర్వాంగ ఉత్తరాంగములకు సరియైనసంపూర్ణమైన జవాబు (Symmetry) గలదు.

అది ఎటులనిన

పూర్వాంగము స రి . . గ మ

ఉత్తరాంగం ప ద . . ని స

అందువలన సంవాదులు చాల కలవు ఎక్కువ సంవాదులు గల రాగము సంగీతవిలువల అత్యంతము కలిగి శ్రావ్యతను ఇతోధికముగా పొందును.

కర్ణాటక సంగీతపితామహుడు అను బిరుదు పొందిన శ్రీపురందరదాసువారు ఈరాగమున, సరళీవరుసనలు జంటవరుసలు, అలంకారమలు ఇందు జన్య మైన మలహరి రాగము నందు రచించి శిష్యులకు శిక్షణనిచ్చి. బహుళ ప్రచార మును గావించిరి.

ఈరాగములోగల శురి, అంగా, శుమ, శుదై, కాని స్వరములు వికృతిచెందక స్వకీయవిలువలు కలిగి ప్రకాశించుచున్నవి. సరి, గమ, పద, నిస, ఇవి ప్రక్కప్రక్క

స్వరములు గానుండి, కవలస్వరములుగా ప్రసిద్ధిగాంచినవి అందుచేత స్వరములను। పాడుటకు సులభమని పూర్వాచార్యులు భావించిరి.

వాదీ స.

సంవాదులు స-ప స మ రి ద గని మస

గ్రహన్యాసాలు స,గ,ప. ఇది మూర్ఛన కారకమేళం. మాయామాళవగౌళ రిషభ గ్రహంచేస్తే 72వ మేళకర్త రసికప్రియ, మద్యమం గ్రహంచేస్తే 57వ మేళకర్త సింహేంద్రమధ్యమం వస్తుంది.

దీని జన్యం అయిన సావేరి ఈరాగంకంటే ప్రసిద్ధం అవడంచేత

సావేరి పాడడం ముందుగా వస్తుంది. సావేరిలో రి,ద,మా, గ్రహన్యాసస్వరాలు మాయామాళవగౌళ పాడాలంటే, స,ప,గ, గ్రహన్యాసాలు చేసుకుంటే రాగభావాన్ని బాగాతీసు కురావచ్చు.

క్లుప్తంగా రాగం.

సారినిసరిగామగపమగరీ । రిగరిససా । సారిగమపమగరిసా । సరిగమపదాపా పాదపమగమపా దపమగమగమపామ। పదనీపదమపా । గమపదనిదపమగ గామ పామపదాపదానీదసానిసా । నిసరిగారి రీసారిరిసస । సారిగమపమగరీరిసరీ। సా సానీపాదమపా । మగమపమపమగరిరీరిగరిగరిససా । ఈరాగాంలో జన్యాలు వాటి మూర్ఛనలు

సావేరి	సరిమపదస సనిదపమగరిస
జగన్మోహిని	సగమపనిస సనిపమగరిస
గౌళ	సరిగమపనిస సనిపమగరిమరిస
భౌళి	సరిగపదసా సనిపగరిస
సారంగనాట	సరిమపదస సనిసదపమగరిస
నాదనామక్రియ	సరిగమపదని నిదపమగరిస
మేచభౌళి	సరిగపదస సనిదపగరిస

గుమ్మకాంభోజి సరిగపదనిస సదనిపమగరిస
రేగుప్తి సరిగపదస సదపగరిస
మలహరి సరిమపదస సదపమగరిస
సాళంగనాట సరిమపదస సదపసనిసగపమగరిస
మంగళకైశిక సమగమపమదనిస సనిదపమగరిస
లలితపంచమం సరిమదనిస సనిదపమపమగరిస
మారువ సగమపదనిదపస సనిదపమగమపమగరిస.
శుద్ధక్రియ సరిపమపదస సదపమగరిస
మేఘరంజి సరిగమపనిస సనిమగరిస
పాడి సరిమపనిస సనిపదపమరిస
పూర్ణపంచమం సరిగమపద దపమగరిస
ఘనసింధు సమగమపదనిదస సనిదపమగరిస
సురసింధు సమగమపదనిదస
దేశ్యగౌళ సరిసపదనిస సనిదపసరిస
గౌరి సరిమనిస సనిదపమగరిస
సింధురామక్రియ సగమపదనిస సనిపదపమగస
గౌళీపంతు సరిగరిమపదపనిస సనిదపమగరిస
సౌరాష్ట్రము సరిగమపదనిస సనిదపమగరిస
ఆర్ద్రదేశిక సరిగమపదనిస సదపమగరిస
మూర్ఛరి సరిగమపదనిస సదనిపమగరిస
గుండక్రియ సరిమపనిస సనిపదపమగరిస
ఫరజు సరిగమపదనిస సనిదపమగరిస
లలిత సరిగమదనిస సనిదమగరిస
కమలామనోహరి సగమపనిస సనిదపమగస.

ఈ రాగమునందు గల రచనలు

1. మాయాతీతస్వరూపిణి తంజావురు పొన్నయ్య.
2. మేరుసమాన ఆది త్యాగరాజు
3. విధులకు మ్రొక్కద ఆది త్యాగరాజు
4. లక్ష్యగీతము రవికోటితేజ మఠ్య వెంకటమఖి
5. శ్రీనాథగురుగుహోజయతి ఆది ముద్దుస్వామి

ఈరాగం రిషభాన్ని గ్రహించేస్తే 72ల మేళం రసిక ప్రియ వస్తుంది.

" మధ్యమం " 57 " సింహేంద్రమధ్యమం.

మారరంజని (శరావతి)

మారరంజని 25వ మేళకర్త 5వ బాణచక్రంలో మొదటి రాగం 'ప'ప్రస్తారం స్వరస్థానాలు స,ప,గాక, చరి, అంగా శుమ, శుధై, శుని

స	.	రి	.	గ	మ	.	ప	ద	ని	.	.	స

పూర్వాంగం శంకరాభరణం, ఉత్తరాంగం కనకాంగి. పూర్వాంగ ఉత్తరాగంస్వరాలను కలిపి పాడాలి నిసరిమపదపా ఇలా పాడితే వివాదిత్వం పోతుంది.

సంక్షిప్తరాగాలాపన

గమపదాపా | మాగారీగమపాదదపపమమా పాదపదనీననీ పా | దపమమపదాపాదప నీసా | సానీదాపా | పాదాపనీ;సారీస | సరిగమపరిగసా నీసరీసానిదాపా | మపదమపా మగరీమగరిసా నీదాపానీసా ఈ మేళం మూర్ఛనకారకం పంచమం గ్రహంచేస్తే 4వ మేళకర్త వనస్పతి వస్తుంది.

వెంకటముఖి సంప్రదాయంలో ఈరాగం శరావతి మూర్ఛన సమగమ పదనిదస స నిదపమగరిస

రాగాంగం సంపూర్ణం, షడ్జగ్రహం ఎల్లప్పుడును పాడదగును.

రచనలు

1. లక్ష్యగీతం రిపుచాపు రూపకం వెంఖటముఖి,
2. చిట్టితానం
3. కీర్తన శరావతీతటవాసిని త్రిసేక దీక్షితర్
4. సంచారి త్రిపుట సుబ్బరాయదీక్షితర్

ఇంయు

మూర్ఛనలు కల్లోలసావేరి సరిమపధస సనిదపమగరిస

కేసరి సరిగమపదపస సదనిదపమగరిస

దేశముఖారి సరిగమపదనిదస సదనిదపమగరిస

దేవసాళగము సగపదనిస సపదనిదపమగరిస

భానుప్రతాపము సరిగమపదస సదపమగరిస

రమ్యపంచమం సరిగమపదనిస సదపమగరిస

శరద్యుతి సరిగమపదనిస దసనిదపమగరిస

సింహాళవసంతం సరిగమపదనిస సగపమగరిస

మారువధన్యాసి

మారువధన్యాసి 22వ మేళకర్త ఖరహరప్రియజన్యం

మూర్ఛన ఆరోహణ సగమపదసా

అవరోహణ సనిదపమదమగరిసా

స్వరస్థానాలు స ,ప,గాక, చరి;సాగా;శుమ;చద్రై;కైని

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	.	ని	స

అపూర్వప్రయోగం మపనిస వాది స

సంవాదులు సప సమ రిప గని రిద ప స మస

జీవస్వరాలు స,ప,గ,రి,ద,ని మ

నిషాధం గాందారం తప్ప అన్నిగ్రహన్యాసస్వరాలే

చాలా వక్రంగా ఉండడం మూలంగా రాగం పాడటానికి వీలుతక్కువ అపూ రాగం. ఉపాంగం వర్జ్యరాగం ఆరోహణలో రి,ని, లేవు జౌడవ వక్రసంపూర్ణం ఈరా త్యాగరాజస్వామివారి సృష్టి

ఈరాగం కృతిని ఆశ్రయించుకొని ఉన్నది. నిర్దష్టరూపం శ్రోతలలో ఇంకా రూపొందలేదు.

పెద్దవిద్వాంసుడు కల్పనాచాతుర్యం సంప్రదాయదృష్టి ఉండి ఈరాగాన్ని ప్రసి ద్ధించేయవచ్చు. రచనలు మృదుభాషణా ఆది త్యాగరాజు.

మార్గహిందోళ

మర్గహింధోళ 20వ మేళకర్త నఠభైరవి జన్యం

మూర్ఛన

ఆరోహణ సరిగమపదనిసా

అవరోహణ సనిదపమగరిగరిస

స్వరస్థానాలు స,ప,గాక, చరి,కసాగ, శుమ, శుధై, కైని

స	.	రి	.		గ	.	మ	.	ప	ద	.	ని	.	స

ఉపాంగం, సంపూర్ణం వ్రకసంపూర్ణరాగం

రక్తిరాగాల్లో రెండవశ్రేణిలోకి చేరినది. రాగం స్వరం పాడటానికి వీల్లులేదు ;నిర్ధుష్టమైన రూపం లేదు గనుక కీర్తన మీద ఆధారపడినరాగం ఇది నఠభైవరవి రాగమే ఆరోహణలో వక్రం 'దమ' అనేప్రయోగం వినా నఠభైరవికే రూపం లేదు. రూపంలేఃపోయినా రసంరసం ఉంది. కరుణరసం

వాది స

సంవాదులు స-ప; న-ము; రి-ప; గ-ని; మ-ని;

జీవస్వరాలు స గ ని మ.

గ్రహన్యాసాదులుులు స రి, మ,

రచనలు చలమేలరా సాకేతరామ ఆది త్యాగరాజు

మాళవి

మాళవి 28వ మేళకర్త హరికాంభోజిజన్యం

మూర్ఛన

ఆరోహణ సరిగమపనిమదనిస

అవరోహణ సనిదనిపమగమరిస

స్వరస్థానాలు స,ప,గాక, చరి, అంగా, శుమ, చద్రై, కైని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	.ని	.	స

వక్రసంపూర్ణం, ఉపాంగం, అపూర్వరాగం

రాగంమొదలైన మనోధర్మసంగీతరీతులను పాడటానికి అనువైనరాగం కాదు. దు. చిన్నరాగం కృతి ఆధారంగా ఉన్నరాగం. ఈరాగం త్యాగరాజస్వామివారి భిక్ష.

వాది స

సంవాదులు స – ప ; స–మ; రి–ద; గ–ద; మ–ని; మస; పస

జీవస్వరాలు, స,మ,ని

గ్రహన్యాసాలులు స,మ,ద,ని

రచనలు

నెనరుంచినాను. ఆది త్యాగరాజు.

మాళవశ్రీ

మాళవ శ్రీ 22వ మేళకర్త ఖరహరప్రియజన్యం

ఆరోహణ మనిదనిపదనిసగమప

అవరోహణ పగమగసనిదనిపమ

స్వరస్థానాలు స,ప,గాక, సాగా, శుమ, చద్రై, కైని

స	..	.	గ	.	మ	.	ప.	ద	ద	ని	స

ఉపాంగరాగం అపూర్వరాగం చిన్నరాగం

ఉభయవక్రషాడవరాగం రి వర్జ్యస్థాయి మధ్యమమునుండి మధ్యస్థాయి పంచమమువరకు (మంద్రండున్నది). దీక్షితర్ కృతి కూడా ఇంతవరకే ఉన్నది ఈరెండుకృతునలనుబట్టి వాటియందు గల ప్రయోగములను బట్టి స్థాయి పరిమితినిబట్టి, చూచిన ఈరాగము మధ్యమశృతిలో పాడదగినది అని తోచుచున్నది. (జంఝూటి పున్నాగవరాళి) వలె) పంచమాంత్యరాగం. ఈరాగము గానపదసంగీతసంప్రదాయమునుండి గ్రహింపబడియున్నది.

ఉభయ వక్రం అగుటవలన రాగంపాడుట అసాధ్యము. ఈ రాగము కీర్తనను ఆధారముగ చేసుకొని నామమాత్రముగా జీవించుచున్నది. దీనికి రరాగరూపము లేదు.

రచన

ఎన్నాళ్లుతిరిగేది ఆది త్యాగరాజు.

మఖారి

మూఖారిరాగం 20వ మేళకర్తనఠభైరవి జన్యం భాషాంగరాగం వర్జ్యరాగం ౕాడవసంపూర్ణం. పూరాతనరాగం కరుణరసప్రధానరాగం

స్వరస్థానాలు స్వప, గాక చరి, సాని, శుమ, శుధై (చద్రై) కైని

చతుశృతి దైవేతం అన్యస్వరం.

స	.	రి	గ	.	మ	.	ప	ద	ద	ని	స

మూర్ఛన
ఆరోహణ సరిమపదస
అవరోహణ సనిదపమగరిస

మూర్ఛన యందు ఆరోహణ యందు అన్యస్వరముకలదు. భైరవిరాగము నందు
రి. ఆరోహణ యందు గ, ని, లు లేవు.

అపూరూప సంచారాలు నిదమపదసా | మగరిగసా సనిదపదసా |

సంక్షిప్తరాగాలాపన

రీపమ గరిరీగసా । సారిస్నిధాస్తా । దనరిమాగరిగసా । రిమపాదపమాపమ గరీసా
ుపాసనినిదామ పాదసానినిదపా । పదసరీ;; రీగసారీపమగరిరీగ సా సానిదపమాపమ
రీగసా।రిపపాదరిసనీదాపా।రిమపాదపమాపమగరి సరీపమగరిరీగసా । ససన్నిధామఫధాసా
రిరీగసా సనన్నిధామపధాస్తా ।

మేచకళ్యాణి (శాంతకళ్యాణి)

మేచకళ్యాణి 65వ మేళకర్త 11వ రుద్రచక్రంలో 5వ రాగం 'మ'ప్రస్తారం రాగాంగం, సంపూర్ణం సువాది ప్రసిద్ధం

మేచ అనుపదము కళ్యాణికి చేర్చబడి కటపయాది సూత్రమునకు సరిపోవునట్లుగా రూపొందించబడినది.

మేచకళ్యాణిరాగము అతిప్రసిద్ధమైనరాగం. ప్రాచీన మైనకళ్యాణిరాగము 72వ మేళకర్తల పధకమున 65 మేళముగా స్వరస్థానముల విన్యాసమునందు లెక్కకు సరిపోయినది. లక్షణ విషయముల

కళ్యాణిరాగ లక్షణమున వివరింపబడినవి.

వేంకటముఖి సంప్రదాయమున ఈరాగము 'శాంతకళ్యాణి' గ,రి, జీవస్వరములు. రచనలు

1. లక్ష్యగీతం రేరేత్రిశూలిని త్రిపుట వెంకటముఖి
2. కృతి భజరేచిత్తబాలాంభికాం త్రిసఏక ముద్దుస్వామిదీక్షితర్
3. కమలాంబాంభజరే ఆది దీక్షితర్

   శ్రీమంగళాంబికే ఆది దీక్షితర్
4. కాంతిమతి కరుణమీర రూపకం దీక్షితర్
5. పదము దాని ప్రాయము పదారేండ్లు ఆది సారంగపాణి.
6. తానవర్ణ వనజాక్షి ఆట పల్లవి గోపాయ్యా
7. కృతివేణుగోపాలం ధాతు మిశ్ర ఏక కృష్ణస్వామి అయ్యర్
8. స్వరస్థానపదం మిశ్ర ఏక ధాతు సుబ్బరాయదీక్షితర్ మాతు నారాయణస్వామి అయ్యర్ పారిక్కన్నిసదా.

   సాహిత్యార్థము తమిళ విద్వాంసుల వద్ద నేర్చుకొనవలెను.
9. సంచారి రగణమత్య తాళం సుబ్బరామదీక్షితర్

వాదిస్వరం మ.

గ్రహస్వరం స

సంవాదులు స ప; సమ; రిప; రిద; గద; గని; మస; పస;

జీవస్వరాలు రి,గ,మ,ద,ని, స,ప.

గ్రహన్యాసస్వరాలు స,రి,మ,ప,గ,ద,ని న్యాసస్వరాలు గ్రహస్వరాలకావు.

ఎ) రాగాలాపన... స్వరకల్పనకు అనుకూలమైనరాగం. చిన్నరాగమైనా నిర్దుష్టమైన రూపం (కరుణ) రసం ఉన్నరాగం. రక్తిరాగం. గా,మా,నీ, లకు కంపిత గమకం కలదు. దీనివిడివి మంద్రపంచమం నుండి తారపంచమంవరకు కలదు. ముఖ+అరి = ముఖారి. మూఖానికి శత్రుపు అనగా ఈరాగము శోకభావమును వ్యక్తీకరించును. 'గను క ముఖము వికృతముగానుండునని అర్థము అయిఉండవచ్చును: ఈ రాగముపాడిన తరువాత, మధ్యమాంతగాని, సురటిగాని శ్రీరాగం, కళ్యాణిగాని పాడితే దోషము పోవును.

రచనలు

1. ఆది తాళవర్ణం
2. ఎంతనినేవర్ణంతునురూపకం త్యాగరాజుస్వామి
3. క్షీణమైతిరుగ ఆది త్యాగరాస్వామి
4. ఏమనినే చాపు సుబ్బరాయశాస్త్రి.

ఇందుజన్యరాగములు

1.కౌమోద సరిగమనిస | సనిమగరిస

2.యమునా కల్యాణి సరిగపమపదస | సదపమపగరిస

3.కుంతలకుసుమావళి సగమపదనిస | సనిపమగరిస

5.మైత్రిభావిని సరిగమపదనిస | సదపమగరిస

6.హమిర్ కళ్యాణి సపమపదనిస | సనిదదపగమరిస

మోహన

మోహన 29వ మేళకర్త ధీరశంకరాభరణ జన్యం

ఉపాంగరాగం, వర్జ్యరాగం, ఔడవరాగం, బహుళప్రసిద్ధమైనరాగం. ప్రపం

పంచమున అన్ని సంగీతరీతులలోనూ ఈ రాగము ఉన్నది దేశదేశములందుగల జానపద సంగీతమున ఈ రాగము బహుళప్రచారముగ ఉన్నది.

మూర్ఛన

ఆరోహణ సరిగపదస

అవరోహణ సదపగరిస

ఇందు మధ్యమనిషాధములు వర్జ్యము.

స్వరస్థానములు షడ్జ, పంచమములుగాక చతుశ్రుతిరిషభం;
అంతరగాంధారం;చతుశ్రుతిధైవతం.

స్వరస్థానములు

స	.	రి	.	గ	.	.		ప	.	ద	.	.	స

ఇది చాలా అవకాశముగలరాగము. ప్రసిద్ధరాగము నిర్దుష్టమైన రూపం, రస, భావములు కలిగినరాగము, రాగాలాపన, నెరవు, స్వరకల్పన, తానం, పల్లవి పాడుటకు అనువైనరాగం. త్రిస్థాయిరాగం **విళంబమధ్యధృతలయలుగా** గలరాగముఉ. అన్నివేళలయందు పాడతగురాగము. శృంగార, భక్తి శాంత, వీరరసప్రధానమైనరాగము. శ్రోతలకు సులభముగా **బోధపడు**రాగము **పాడుట**ట సులభము **ఆస్వాదించుట** సులభము. తక్కువస్వరములే ఉన్నను ఎక్కువ రక్తికలిగినరాము. గానకచ్చేరీ యందు ముఖ్యరాగముగా పాడుటకు యోగ్యమై నరాగము. సమ్మోహనమైనది, మోహనకరమైనది, అందమైనరాగము. రాగము.

మధ్యమనిషాధములు లేనికారణంగా స్వరకల్పన ధృతకాలమున చేయుటకు కష్టపడవలసి యుండును. నాటకపద్యాలు పద్య, శ్లోకపఠనానికి, వర్ణనలు

అనుకూలమైనరాగము, ఎక్కువ సంఖ్యరచనలను గల రాగము. జానపదకీర్తనలు, భజన కీర్తనలు ఈ రాగంలో ఉంటాయి.

హిందూస్థానీ సంగీతంలో మోహనను భూప్, భూపాల్, దేశికార్ అని అంటారు.

ఈ రాగంసర్వస్వర మూర్ఛనకారక రాగం.

మోహన సరిగ..ప.ద..స
మధ్యమావతి ని.స.రి..మ.ప..ని
హిందోళ ద.ని.స..గ.మ..ద
శుద్ధసావేరి మ.ప..ద..స.రి..మ
ఉదయరవిచంద్రిక గ.మ.ప..ని.స..గ

మోహన రిషభాన్ని	గ్రహంచేస్తే	మధ్యమావతి
" గాంధారాన్ని	"	హిందోళ
" పంచమాన్ని	"	శుద్ధసావేరి
" ధైవతాన్ని	"	ఉదయరవిచంద్రిక వస్తాయి.

వాదిస్వరంస,ప.

సంవాదులు స-ప; రి-ద; రి-ప; గ-ద; ప-స;

జీవస్వరాలు అన్ని జీవస్వరాలే

గ్రహన్యాసస్వరాలు అన్ని స్వరాలు గ్రహన్యాసస్వరాలే.

రాగరంజక ప్రయోగాలతో కలిసిన సంక్షిప్తరాగాలాపన

గాదాపదాప గరీ సరీదాపసా \ సారిగాపరీరిగారిసదసా | గాగాపాపాపా
పగదపగపగరీస\ గపదాసదదపపా\ గగపదాప గపదాసా దపపా గరీస రీదాసా
సాగరీపగాద పాసదసా \ సదరిసదపాదాగాపాదసా | దాదసదాపా గాదాపదాపగరీ

గపదాగపదా | దారిసదపదా | దపగరిగపదా | దాసాసా సద.సా|
దపగరిగపదా | దాసాపాసదసా | దాసారీరీ సాగరిరీస సా
గపరిసారిగారిరి ససదప ద్రాప్తదసా | దసదపగ రిగరిగాపద
దాపగారి రీగాసాపా రీదాసపాపాదసా రిగపరీసా
దాపపాదపపాగారీరిరీగపాగరిరీసారీదాసా.|

రచనలు

1. నిన్ను కోరి – తానవర్ణం ఆది
2.ఎవరురా చాపు త్యాగరాజు
3.ననుపాలింప – ఆది త్యాగరాజు
4. రామానిన్నేనమ్మి "
5.మోహనరామ "
6. భవనుతనాహృదయము "
7. నాగలింగం – దీక్షితర్
8.రారారాజీవలోచన – చాపు త్యాగరాజు
10.వేదవాక్యమని – చాపు- త్యాగరాజు.

మోహనకళ్యాణి

మోహనకళ్యాణి 65వ మేళకర్త మేచకళ్యాణి జన్యం.

మూర్ఛన ఆరోహణ సరిగపదస

అవరోహణ సనిదపమగరిస

స్వరస్థానాలు స,ప,గాక,చరి, అంగ, ప్రమ, చద్రై,కాని.

స	.	రి	.	గ	.	మ	ప	.	ద	.	ని	స

ఉపాంగం. వర్జ్యరాగం. ఆరోహణలో మ,ని, లేవు.

జౌడవ సంపూర్ణం.

ఆరోహణ మోహన అవరోహణ కళ్యాణి

ఈ విషయం పేరులోనే ఉంది. పేరు మూర్ఛనని స్ఫురింప చేస్తోంది బలహరికి ఈ రాగానికి మధ్యమమేభేదం.

రక్తిరాగం నేర్చుకావాలి పాడటానికి. పాడటానికి అలవాటుకావాలి విని రసించటానికి, తేలిస్తే ఆనందం ఎక్కువగదా!

రాగం, స్వరంపాడవచ్చు. పెద్దరాగంకాదు నిర్దుష్టమైనరూపం ఇంక ఎందుకోరాలేదు.

మూర్ఛననిబట్టి, కృతిని ఆధారం చేసుకొనిరాగం, స్వరం పాడవచ్చు.

వాది స

సంవాదులు స-ప; రి-ప; గ-ధ; ప-స; ని-మ; ని-గ;

జీవస్వరాలు స,ప,మ,

గ్రహన్యాసాలు మ,ని, లు తప్ప అన్ని

రచనలు

1. సేవే శ్రీకాంతం.

యదుకులకాంభోజి

ఈ రాగం, 28వ మేళకర్త హరికాంభోజి జన్యం. భాషాంగం. ఔడవ సంపూర్ణ వర్జ్యరాగం. ఆరోహణ యందు గ, ని, లు వర్జ్యం అవరోహణసంపూర్ణం.

మూర్ఛన

ఆరో సరిమపదసా

అవ సనిదపమగరిస

స్వరస్థానాలు స,ప,గాక చతుశ్శృతిరిషభం, అంతరగాంధారం, శుద్ధమధ్యమ చతుశ్శృతిధైవతం, కైశికనిషాధం.

దనిసారి సనిసనీద గమపాదపమపమాగ

అపూరూపమైనరాగరంజక ప్రయోగాలు దనిస;గమప మూర్ఛనలో లేవు ఈరాగం కొంతవరకు ప్రయోగప్రధానమైనరాగం. సనిషా అనే ప్రయోగంలో కాకలినిషాధం వస్తుంది; కాంభోజిలోవలె. విళంబంలో రాణిస్తుంది. మంద్రపంచమంనుండి తారపంచమం వరకు రెండుస్థాయిలో రాణిస్తుంది. భక్తిశాంతరసాలు ఈ రాగానికి సరిపోతాయి. అనుభవంతో ఈ రాగం పాడాలి. రాగం పెద్దదికాకపోయినా నిర్దుష్టరూపం ఉంది. దీనిలో కృతులు తక్కువే. ఇది అపూరూపరాగాల కోవలోకివస్తుంది. క్తిరాగం కర్ణాటక శుద్ధమైన శైలి కలిగినరాగం. ఎక్కడా కాంభోజి స్ఫురించకుండా పాడటం కష్టం. కాంభోజి, యదుకులకాంభోజి సోదరరాగాలు. రాగం ఎక్కువ సేపు పాడితేషపునరుక్తికి అవకాశం ఉంది స్వరకల్పన, నెరవు, రాగాలాపన పాడడానికి అనువైనరాగం కాదు. రాగం కొంతసేపు పాడవచ్చు. చాలా అందమైనరాగం రాగమాలిక శ్లోకాల్లో ఒకరాగంగా బాగుంటుంది. రాగం కృతి పాడి ఆపితే బాగుంటుంది.

గమకంగా మూర్ఛన

ఆరోహణ స సగరీ రీపమపమపమ ప పాసదసదసాథ సదసా

స రి మా ప దా స.

అవరోహణ స సనీస దా,ని ప పమాప గ గామరి రీసా రి సా

స నీ దా పా మా రీ సా

రెండవఅవరోహణ స నిసనీ ద్,ని ప మపమా గ గామా రీసా
న నీ దా ప మా గ రీ సా.

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

సారీమాపామాగాగామరిరీ రీమరీసా । సనిపధాసారిగానరీ రిమపదాపమపమాగ గామగగ రీరిమరీసా । సారీపామ పాదసనీదా దానిద పదాసనిదపా పాదప మగ గామగరీ । సారిగాగాగామపాదపమపమాగగామ రిరీ సారీ రిమపదా;దనిసారి సనిసనీదా దపాదసనిదప పాదపమా;పాదసా నీదదానిదప పాదపమా పాదమప దారిసస దపా, మాపాదాసారిగరీసా స నిపదాసామాపాదసదాపా పాదపమగ గామగ రీన సారీ రీదాప పపమగ గా మగగరీ; సారిమరిమరీసా । సనిపాదాసా;. ।

యదుకుల కాంభోజిలోని శ్యామశాస్త్రివారి స్వరజతి ఒక రత్నం. అది పాఠం చేస్తే యదుకుల కాంభోజిరాగం చక్కగా అవగాహన అవుతుంది. ఈ స్వరజతి లక్ష్యప్రబంధం. ఒక రసగుళిక.

రచనలు

1. కామాక్షి చాపు శ్యామశాస్త్రి;
2. హెచ్చరికగా ఝంప త్యాగరాజు
3. శ్రీరామ జయరామ " "
4. లలితేమాంపాహి రూపకం చంగల్వరాయశాస్త్రి.
5. చెలిమిని జలజాక్షు ఆది త్యాగరాజు
6. ఎంతనుచు సైరింతు ఆది త్యాగరాజు
7. ఏతావున నేర్చితివో " "
8. ఆడువారమెల్ల చాపు "
9. నీదయచే రామ ఆది "
10. దయసేయవయ్యా " "

యమునాకళ్యాణి

యమునాకళ్యాణి 65మేళకర్త మేచకల్యాణి జన్యం.

మూర్ఛన

ఆరోహణ నిరిగమదనిసా

అవరోహణ సనిదపమగమగారిసా సనిదపమపమగరిస

స్వరస్థానాలు స,ప,గాక, చరి;అంగా;ప్రమ;చద్రై; కాని. శు.మ అన్యస్వరం భాషాంగరాగం.

ఇది ప్రయోగప్రధానరాగం. మూర్ఛనప్రకారం పాడినంత మాత్రాన రాగస్వరూపం పూర్తిగా వ్యక్తం అవదు.

స	.	రి	.	గ	మ	మ	ప	.	ద	.	ని	స

కొంతమంది శాస్త్రకారుల ప్రకారం అన్యస్వరం అయినశుద్ధమధ్యమం మూర్ఛనలో లేదు. ప్రయోగాలలో ఉంది. ప్రయోగరాగాలకి మూర్ఛనని నిర్ణయించడం ఇబ్బంది. ఏదో ఒక మూర్ఛనుండాలి కనుక నిర్ణయించడం తప్ప నిజానికి దానిపల్ల ప్రయోజనం అంతగా ఉండదు. ప్రయోగాలు అన్నీరాస్తేనే రాగం గురించి సరియైన అభిప్రాయం వస్తుంది ఆరాగంలో గల కృతులు, వర్ణాలలోగల ప్రయోగాలను ఎత్తి చూపిస్తే ప్రయోజనం చక్కగా ఉంటుంది.

యమునాకళ్యాణి లోగల జావళి 'అదినీపైమరలుకొన్నది'. దీనిలోని ప్రయోగాలు ఇతర కృతులలో ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన

నిరిగపమమగరిస్గా సనిపదసా నిరిగాగాగారిగమపామగమరిగా గరిసనిదా నిరీదాసా గమదపమాగరీసనిదనీదా నిరీనిరిగారిరిగమపామ గమరిగారి గగరిసనిదనిరిదసా పాగమాపాపా మపా దాదాని మగనిసాని దపమ మా;; గ గాగారీరిగమపారీ గరిగపమ మగరీసా సనిదానీసా నీదానిరీ దదపమ గాపాపా; పమదాదాదా మదనిసానిదపమగా, మాగారీరి సనిదా నీరీరీ పమదీ సాసా నిదనిరీదాసా.

ఉత్తరాంగంలో ప్రయోగాలుతక్కువ. పూర్వాంగప్రధానరాగం. అందుచేత మధ్య
తిలోపాడితే చాలారక్తిగా ఉంటుంది.

ఈ రాగ మండలనిడివి (Range) మంద్రపంచమంనుండి తారషడ్జమంతో ఆఖరు
యోగాలన్ని మంద్రపంచమం నుండి మధ్యధైవతం వరకు ఎక్కువగా ఉంటాయి.
ధం తారషడ్జమం స్పృశించి వెనక్కిరావడమే పరిపాటి. ఈరాగంలో స,ప,రి,గ,ద,నిలు
ఖ్యమైన జీవస్వరాలు. శుమ;ప్రమ . స్వరాలుకూడా జీవస్వరాలే. మొత్తంమీద అన్ని
స్వరాలే 'సానిదపమగా "అనే ప్రయోగంలో దిగుజారుగమకం చాలాహాయిగా ఉంది
ములాకళ్యాణికి పతాకప్రయోగంగా ఉంటుంది. "దనిరి " "నిరిగ" అన్నేప్రయోగాలు
పదసా" అన్నేప్రయోగం చాలా అందంగా ఉండి, రాగభావాన్ని ఇనుమడిస్తాయి.
మా మాగా" అనే వరుస స్వరస్థానాలు జోరుగాపాడితే ఆకర్షణీయంగా కొంచెంతేలికగా
లలితంగా ఆకర్షణీయంగా ఉంటుంది. రాగాలాపన కొంచెంసేపు చేయవచ్చు.
న మనోధర్మగానాంశాలు ఈ రాగంలో బాగుండవు. ఇది దేశీయ రాగం కనుక.
మునా కళ్యాణి అనగా యమునా ,తీరప్రాంత ప్రజలలో ప్రచారంలో ఉండేమన
్యాణికి పోలినరాగం కనుక ఆపేరు మన పూర్వులే పెట్టారు. హిందూస్థానీ
గీతంలో యమన్ అంటారు. ఆ యమున్‌కి 'కళ్యాణి' అని పదాన్ని చేర్చిదాన్ని
చెం లలితంగా రూపొందించి మనవాళ్ళు యమునా కళ్యాణి అని పిలవటం
దలు పెట్టారు. ఈ రాగంలో జావళీలు; కొన్ని భజనకృతులు, బృందగానాలకి
పోయే సాంఘిక, దేశభక్తి గేయాలు బాగుంటాయి. కచ్చేరీ చివరి భాగంలో
డవలసినరాగం.

చనలు

ఆది నీపైమరులు కొన్నిదిరా. ఆదితాళం జావళి

హరిదాసులు " త్యాగరాజు

భావయేపవమాననందనం " రామదాసు.

ఇందు. జన్యరాగాలు

1. కలహంస సరిమపదనిస సనిదనిపమగరిస

2. నాగగంధర్వం సరిమపదనిస సదనిపమరిస

3. హిందోళకన్నడ సగమదనిస సనిపదమగస.

యాగప్రియ (కలావతి)

యాగప్రియ 31వ మేళకర్త 6వ ఋతుచక్రంలో మొదటి మేళకర్త 'ప' ప్రస్తారం సంపూర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక షరి, అంగా, శుమ, శుధై, శుని

స	.	.	రి	గ	మ	.	ప	ద	ని	.	.	స

పూర్వాంగంలో రిగలు అతి తీవ్రాలు, ఉత్తరాంగంలో దనిలు అతికోమలాలు. ఈ రాగాన్ని పాడటం చాలాకష్టం. చాలా సాధన చేయాలి.

పూర్వాంగం నాటస్వరాలు, ఉత్తరాంగం కనకాంగి స్వరాలు ఈ మేళంరాగం కాదు గాలేదు కూడాను. ఇది వివాది మయం. పూర్వాంగంలో రి, ఉత్తరాంగలో ని, వివాదిస్వరాలు. షట్స్రుతిరిషభం అంటే సాధారణ గాంధారమే, సాధారణగాంధారం, అంతరగాంధారం, శుద్ధమధ్యమం వరుస స్వరాలు కనుకనే పాడటం కష్టం.ఉత్తరాంగంలో లల శుద్ధనిషాధం అంటే చతుశృతిరిషభమై వరుసగా శుద్ధధైవతం, చతుశృతిధైవతాన్ని పాడటం కూడా కష్టమే. ఈ వివాదిరాగంలో సంగీతవిలువలు తక్కువ ఉంటాయి. ఒకప్పుడు అసలు ఉండవు. వివాదిత్వం అంటే అదీ అర్థం.

వేంకటమఖి సాంప్రదాయంలో ఈరాగానికి కలావతిఅని పేరు. మూర్ఛన సారిగమపదనిపదసా సనీదపమరిగమరిస రాగాంగం. సంపూర్ణం, షడ్జగ్రహం, ఎల్లప్పుడును గానముసేయదగును.

రచనలు

1. లక్ష్యగీతం అరేక్రూరదానవ ఝంప వెంకటముఖి
2. చిట్టితానం
3. కళావతీ కమలాసన యువతీ ఆది దీక్షితర్
4. సంచారి మత్య సుబ్బరామదీక్షితర్ ఇది మూర్ఛనకారకమేళం కాదు.

42.రఘుప్రియ. (రవిక్రియ)

రఘుప్రియ 42వ మేళం 7వ ఋషి చక్రమునందు ఆర రాగం 'ష' ప్రస్తారం. సంపూర్ణం. వివాదిరాగం.

పూర్వాంగంలోనూ ఉత్తరాంగంలోనూ కూడా వివాదిస్వరాలు శుగ,షద్రై, ఉన్నా
స్వరస్థానాలు స, ప, గాక, శురి, శుగ, ప్రమ, షద్రై, కాని,

స	రి	గ	.	.	.	మ	ప	.	.	ద	ని	స

పూర్వాంగంలో రిగ అతి కోమలం,

ఉత్తరాగంగంలో ద, ని, అది తీవ్రాలు.

పమగామపాదాప । నిసరిరిసా । సరినిసా । పదమపాగమా । గానరిసా ।

అనేప్రయోగాలు పాడితే వివాదీతల తగ్గుతుంది. ఈరాగ పాడుట కష్టతరం.

వేంకటమఖి వారి సంప్రదాయప్రదర్శిని ప్రకారం ఈ రాగం రవిక్రియ

మూర్ఛన

స రి గ మ ప ని ద ని స ఆరో

స ని ప ప మ గా రి రి స అవ

ఎల్లప్పుడు పాడదగును. రాగాంగం, సంపూర్ణం, షడ్జగ్రహం,

రచనలు

1. లక్ష్యగీతం. అరేరాగనాయక ఝంప వేకటముఖి
2. కృతి హిమగిరికుమారి ఆది దీక్షితర్
3. సంచారి రూపకం సబ్బరాయదీక్షితర్

జన్యరాగాలు

1.	రఘులీల	సమరిపమగమపమరిమపనిస । సనిదనిపమగగమరిమగరిస
2.	ఇందు కీర్వాణి	సరిగమపస । సనిపదనిపమగ
3.	గంధర్వము	మపదనిసరిగరిస । నిపమపదనిస
4.	హంసహేలావళి	సరిగమపదనిస । సనిపమగరిస
5.	గోమతి	సరిగమపదని । పమరిగరిస
6.	ఆనందభోగి	సరిగమపనిదని । దపమగరిసనిస

రంజని

రంజని 59వ మేళకర్త ధర్మవతి జన్యం.

మూర్ఛన
ఆరోహణ స రి గ మ ద సా
అవరోహణ స ని ద మ గ స రి స

స్వరస్థానాలు షడ్జమం, చరి ; సాగా ; ప్రమ ; చద్రై ; కాని.

స	.	రి	గ	.	.	మ	.	.	ద	.	ని	స

ఉపాంగం రక్తిరాగం, వర్జ్యరాగం. ఆరోహణలో పంచమనిషాదాలు లే అవరోహణలో పంచమంలేదు.

ఔడవ వక్రషాడవ రాగం. ప్రతిమధ్యమరాగాల్లో ముఖ్యమైన ఆకర్షణీయమైన రాగం. త్యాగరాజస్వామి ఈరాగాన్ని ప్రచారంలోకి తీసుకువచ్చా ఈరాగం పాడటంకష్టం; గ, మ, ద, ని, లు దూరంగా ఉండటంచే త్యాగరాజస్వామి దుర్మార్గచరాధముల దొరనీవనజాలరా " అనేకీర్తన రచించార తరువాత వాగ్గేయకారులు ఒకటి రెండు కీర్తనలు దీనిలో రచించారు ఈరాగ బాగా ప్రచారంలోకి ఏభై ఏండ్ల క్రితం వచ్చింది.

గమకంగా మూర్ఛన
ఆరోహణ సరిగా గమా మానిదా, దసా,
సరి గా మా దా, సా.
అవరోహణ ససని నిద దమ మగ గస రి స
సని. ద. మ. గ స రి
వాది స.
సంవాదులు రి ద; మ ని;
అన్నిస్వరాలు జీవస్వరాలు
గ్రహన్యాసాలు స . రి . గ , ద . మ . ని

'ని' గ్రహన్యాసస్వరంకాదు చాలా రంజకంగా ఉంటుంది కాబట్టి ఈ రాగానికి రంజని అనిపేరు పెట్టారు. వీరరస ప్రధానమైనది నిర్దుష్టమైనరూపం కలది. మంద్రధైవతంనుండి తార మధ్యమంవరకు, మధ్య ధ్రుతకాలాల్లో పాడితే ఈరాగం బాగుంటుంది. కచ్చేరిలో ప్రముఖ్యరాగంగా రాణిస్తుంది, రాగాలాపన, స్వరకల్పన నెరవు, తానం పల్లవి కూడా పాడవచ్చు పెద్దరాగం కాకపోయినా పెద్దరాగం అంతరాగం.

సంక్షిప్తరాగాలాపన.

స్తా రీగాసా రీసారిసనిధా । ధసరిగమరీ । ;; దసరిగనరీ ;; । సారిరిసనిధా ।
ధా సామానధాసా । రీగరీగసారీ । సనిధసరిగనరీ । గాస్తా ।
రిసనిధా । దాసారీగా మా గాసా । గామదామగాగాసా । గమదమమగగాగగమదా ।
దాదానీమాదాగా । మాసా । సరిగమద గమా దానిమా నిదసా । సనినిదాదామదాసా
మామాదదాసా । సారిసనిదాసారీ । దారిరిసననినిదదా మదనీదసరీ । దసరిగసరీస ।
సనిదాదాసరిగామాగాసా । సరిగసరీసనిదా । దాసాదమగా । గమదనీదమాగా ।
గమదామగా । గమమగసా । సరిగాసరీస । రిసనినిదాదదసా ।

రచనలు

1.దుర్మార్గచరా రూపకం త్యాగరాజు

2.రంజని నిరంజని జి. ఎన్. బి.

రత్నాంగి ఫేనద్యుతి.

రత్నాంగి 1.వ ఇందు చక్రంలో శ్రీప్రస్థారం కలిగిన రెండవ మేళకర్త. రత్నాంగి అనేపేరులో ర అక్షం 2వ అంకెను న అక్షరం సున్నను కటపయాది సూత్రం ప్రకారం చెపుతుంది. సంపూర్ణం

స్వరస్థానాలు - స, రి, గ, మ, ప, ద, ని.

స, ప, గాక - శురి, శుగ, శు, శుదై, కైని

స	రి	గ	.	.	మ	.	ప	ద	.	ని	.	స

ఇది వివాది మేళం(రాగం) శుద్ధగాంధారం ఉంది గనుక

పూర్వాగంకనకాంగి, ఉత్తరాంగం తోడి

దీనికే వేంకటమఖివారు ఇచ్చిన పేరు ఫేనద్యుతి.

ఫ = 2 ; న = 0 = (02). 2 వ మేళం

స ని ద ప మ గమ । స రి స ని సా ।

ప ద ని స రి స । మ గ మ స రి స ।

అని పాడితేవివాది (కష్టం) దోషం తొలగుతుంది సుకరం అవుతుంది. ఇ మూర్ఛనకారక మేళం.

1) 'రి' గ్రహంచేస్తే 53వ మేళం అవుతుంది.

2.) మ గ్రహం చేస్తే 19వ మేళం అవుతుంది.

ఈ మేళంలో జన్యాలు

1. పుష్పవసంతం - సరిగపమపదనిస __ సదనిపమగరిస

2. శ్రీమణి - సరిగపదస —— సనిదపగరిస

3. ఘంటారావము - సగమపనిస __ సనిదపమగరిస.

ఫేనద్యుతి అసంపూర్ణ మేళం. - సమపదనిస __ సనిదమగరి

రచనలు

1. లక్ష్యగీతం. (లక్షణగీతం) మఠ్యతాళం వేంకటముఖి.
2. చిట్టతానము - వేంకటముఖి
3. కీర్తనము - శ్రీదక్షిణామూర్తిమీశం. ఆది దీక్షితర్
4. సంచారి. మఠ్యతాళం -సుబ్బరామ దీక్షితర్.

రమామనోహరి

రమామనోహరి 52వ మేళకర్త రామప్రియ జన్యం

ఆరోహణ స గ మ ప ని స

అవరోహణ స ని ద ప మ గ స

స్వస్థానాలు న, ప, గాక, అంగా, ప్రమ, చద్రై, కైని.

స	.	.	.	గ	.	మ	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం జౌడవ షాడవం వేంకటముఖి సంప్రదాయంలో 52వ మేళానికి రమామనోహరి లేక రామమనోహరి అనిపేరు. ఇది సంపూర్ణమేళం.

త్యాగరాజస్వామి బహుశః ఆపేరుతోనే ఈరాగాన్ని పాడుకొని దానియందు రచన చేసి ఉంటారు. ఈ రాగమందు ఇతర వాగ్గేయ కారులు రచనలు కనిపించుటలేదు. ఈరాగము త్యాగయ్యవారి సృష్టియేకావచ్చును. అపూర్వరాగం అయినా, ఈరాగం,స్వరకల్పన, విరివిగా, సులభంగా పాడటానికి అవకాశలు ఉన్న రాగం.

సంక్షిప్తరాగాలాపన

సా । సగమపమగాసా । సానిదపసనిసా । నిసగా । సగమా। మపమగా మగసా గమపా । నిదపమ । గమపనిదపమ । పనిదపమ । దపమ । గమగసగమాప । నిదపనిసా । నిదప । పనిసనిదప । పసనిదప । నిదపమ । నపమగమగా । గమపనిసగా । మగసానిదపా । మగసా । గమపనిసానిదపమగ । ।మపమగమగసా । మగసగాస । నిసనిదపనిసా ।

।చన •

౦తామనోహర రామ ఆది త్యాగరాజస్వామి.

రవిచంద్రిక

28వ మేళకర్త హరికాంభోజి జన్యం

మూర్ఛన

ఆరోహణ స రి గ మ ద స

అవరోహణ స ని ద మ గ రి స

స్వరస్థానాలు స, ప గాక , చరి, అంగా; శుమ;చధై;కైని

స	.	రి	.	గ	మ	.	.	.	ద	ని	.	స

ఉపాంగం, వర్జ్యంరాగం. ఆరోహణలో ప, ని లేవు.

అవరోహణలో 'ప' లేదు.

రాగం, స్వరం పాడవచ్చు రక్తిరాగాల్లో రెండవతరహాకి చెందినది. ఆకర్షణీ యమైనరాగం. కొంచెంసేపుమాత్రం రాగం, స్వలరకల్పన పాడవచ్చు. శృంగారరస ప్రధానం

వాది స.

సంవాదులు స-మ ; రి-ద; గ-ద ; మ-ని ; మ-స. ప-స.

జీవ స్వరాలు స, మ, ని, ద .

గ్రహన్యాసస్వరాలు ; స, మ, ద.

మూర్ఛనను బట్టే కృతిలో ఉండేప్రయోగాలు ఆధారంగా రాగం స్వరం పాడవ చ్చు. రెండుస్థాయిల్లో మధ్య దురిత కాలాల్లో రాగం పాడవచ్చు.

రచనలు

1. నిరవధిసుఖదా - ఆది త్యాగరాజు
2. మాకేలరా విచారము "

రసాళి (వనాళి)

రసాళి 4వ .మేళకర్త వనస్పతి జన్యం.

ఆరోహణ స రి మ ప ద ని సం

అవరోహణ సం ద ప మ రి స

స్వరస్థానాలు స, ప, లుగాక ,శురి, శుమ, చద్రైకైని.

స	రి	.	.	.	మ	.	ప	.	ద	ని	.	సం

ఈరాగంలో గాంధారం లేదుగనుక ఈరాగం చక్రవాకం జన్యంగాని లేక నాట క్రప్రియజన్యంగా గాని అనవచ్చు. ఈ రసాళి రాగన్ని వనస్పతి జన్యంగా ఎవరు ఎందుకు నిర్ణయించారో తెలియదు. ఇది అసమంజసం.

ఈరాగం అందంగా ఉంటుంది. భావంగా పాడవచ్చు. ఉపాంగరాగం, షాడవ ఔడవరాగం. అపూర్వరాగం అయినా రక్తిరాగం. రాగం, స్వరకల్పన నెరవు కూడ పాడవచ్చు. ఈరాగనికి రెండుపేర్లు ఉన్నాయి. రసాళి, వనాళి.

సంక్షిప్తరాగాలాపన

స్గా । పధ్పపధ్నిసరీసా । సారిమరీసా । రిమపామరిస । ధ్పధ్నిసరిమ నరిమారిసా । సాదాపామా । దదపమరిస । మమరినధ్గాపా । ధ్ని సరిమా రిమ పమరీసా ।

ఈరాగం శ్రీత్యాగరాజస్వామి వారి సృష్టింయే అనాలి. కృతిని బట్టి రాగం ొక్క నడకలు తెలుస్తాయి. ఈరాగంలో ఒక్క కృతి మాత్రం కన్పిస్తోంది.

ౌచనలు –

అపరాధముల నోర్వ ఆది త్యాగరాజస్వామి.

రసికప్రియ (రసమంజరి)

రసికప్రియ **72**వ మేళకర్త **12**వ ఆదిత్యచక్రంలో **6**వరాగం. 'ష' ప్రస్తారం సం పూర్ణం వివాదిరాగం.

స	.	.	రి	గ	.	మ	ప	.	.	ద	ని	స

మూర్ఛనలో షరి, షద్రై. ఉన్నాయి కనుక వివాది రాగం.
వాది స
సంవాదులు స – ప; రి – ద; గ – ని; మ – ని; ప-స
పాడటం కష్టం అయినా అందంగా ఉంటుంది సాధించి పాడవచ్చు.

సారీసా । రీగా । గరిగా । మపమగా । మపదాప । పమగమగా । మగారి సరీసా । గారిగమపా । దాప । మపదాప । పదనీసా । సానిదాపాదామప । గమాగరిగారిసరీసా । సనిదాప । పదానిసారిసా ।

ఈప్రయోగాలు పాడాలి

పూర్వాంగ ఉత్తరాంగాలకు సమమైత్రి ఉన్నది

స . . రి గ

ప . . ద ని

వేంకటమఖి సంప్రదాయమున ఈరాగం రసమంజరి. షడ్జగ్రహం రాగాంగం సంపూర్ణం ఎల్లప్పుడును గానము సేయదగును

రచనలు
1.లక్ష్యగీతం - శృతిద్వావింశతీ ఝంప వేంకటముఖి
2.కృతి శృంగారరసమంజరీ త్రిస ఏక దీక్షితర్

3.సంచారి మత్య సబ్బురామదీక్షితర్

ఈరాగ గ గ్రహంచేసిన, 57వ మేళం సింహేంద్రమధ్యమము
" ని " 15 " మాయామాళవగౌళ వచ్చును.

ఇందు జన్యరాగము. కనుకజ్యోతిష్మతి స మ ప ద ని స | న ని ద ప మ స

రాగవర్ధని (రాగచుడామణి)

రాగవర్ధని 32వ మేళకర్త 6వ రుతు చక్రంలో రెండవరాగం శ్రీప్రస్థారం, సంపూర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక, షరి, అంగా, శుమ, శుధై, కైని

స	.	.	రి	గ	మ	.	ప	ద	.	ని	.	స

పూర్వాంగం నాట, ఉత్తరాంగం తోడి స్వరాలను కలిగియున్న మేళం. వివాదిరాగం.

గమపదనిసా । సరీస । పదనిసరీస । గమపదపమగమ । నరీస । నిసరిరిసా । సనిధపనిసా । అనిపాడితే వివాదిత్వం తగ్గుతుంది పాడటం సులభం. వినేవారికి కూడా శ్రావ్యంగా ఉంటుంది

దీని మధ్యమం గ్రహం చేస్తే 24వ మేళకర్త వరుణప్రియవస్తుంది

వేంకటమఖివారి వారి సంప్రదాయంలో ఈరాగానికి 'రాగచూడామణి' అనిపేరు.

మూర్చన

సామరిగమపపనిసాసా

సానిదపమమరిస.రాగంగ సంపూర్ణం షడ్జగ్రహం ,ఎల్లప్పుడు ను గానముసేయదగును.

రచనలు

లక్ష్యగీతం - రూపకలుపిత, రగణమర్త్య వెంకటముఖి

2.తానము .

3.కీర్తన . శ్వేతగణపతిం వందే త్రిపుట దీక్షితర్

4. సంచారి . ధృవ తాళం సుబ్బరామదీక్షితర్

జన్యరాగలు

1.రాగచ్చూడామణి • సరిగమపనిస / సనిదపమరిస

2.సామంతజింగ్లా . సరిగమపదనిస / సనిపదనిపమగరమరిస

3.హిందోళకాపీ . సరిగమపమపస /సనిదపమరిస

4.హిందోళదర్బారు . సగమపస / సనిదపమరిస

5.హిందోళసారంగ . సరిగమపసనిస / సనిదపనిధమగమరిస.

రాగపంజరం

రాగపంజరం 28 వ మేళకర్త హరికాంభోజి జన్యం

మూర్ఛన

ఆరోహణ సరిమపనిదస

అవరోహణ సనిదమరిస

స్వరస్థానాలు స, ప, గాక, చరి, శుమ, చధై, కైని.

స	.	రి	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం అపూర్వరాగం, రక్తిరాగం, చిన్నరాగం,వర్జ్యరాగం, గాంధారం వర్జ్యం అవరోహణలో పంచమం వర్జ్యం. వక్రషాడవ ఔడవరాగం

ఈరాగం త్యాగరాజస్వామి వారు సృష్టించినదే ప్రయత్నం చేస్తే రాగం స్వరకల్పన పాడవచ్చు కొద్దిసేపు

వాది. స.

గ్రహస్వరం స.

జీవస్వరాలు స రి మ ప ద ని

నిషాధం న్యాయస్వరంకాదు.

రచనలు

1. వరదానవనీతాశ పాహి చాపు
2. సార్వభౌమసాకేత రామ ఆది

రామప్రియ (రమామనోహరి)

రామప్రియ 52వ మేళకర్త. 9 వ బ్రహ్మచక్రంలో 4.వరాగం.భూ ప్రస్థారం సంపూర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక, శురి, అంగా, ప్రమ, చద్రై, కైని.

స	రి	.	.	గ	.	మ	ప	.	ద	ని	.	ṡ

పూర్వాంగం (రిగమ) కామవర్ధని ఉత్తరాంగం (ధని) ఖరహరప్రియ స్వరాలు కలిగి ఉంది.

పూర్వాంగ ఉత్తరాగంలు కలిపి నిడివి సంగతులతో ఈరాగాన్ని పాడితే రక్తిగా ఉంటుంది.

అన్ని గ్రహ, న్యాస, స్వరములే, వాది స. సంవాదులు జీస్వరములు ప్రసిద్ధిరాగాలకు, రక్తిరాగాలకుకు మాత్రమే ఉంటాయి.

వేంకటముఖివారి సంప్రదాయంలో ఈరాగం రమామనోహరి

మూర్ఛన

స రి గ మ ప ద ని

ṡ ని ద ప మ గ రి స

రాగాంగం సంపూర్ణం, షడ్జగ్రహం, ఎల్లప్పుడు గానముసేయదగును పదసా, పానినిస, పరిసనిప, సనిపమగరిసా ఇవి విశేషప్రయోగములు అని సంప్రదాయ ప్రదర్శనిలో ఉన్నది.

రచనలు

1. లక్ష్యగీతం అరేరణవీర ఝంప, వెంకటముఖి.
2. కృతి శ్రీరాజరాజేశ్వరి. అదితాళం. పొన్నయ్యా
3. సంచారి. త్రిపుట సుబ్బరాయదీక్షితర్

కొన్ని జన్యరాగమూర్ఛములు

1 .రమామనోహరి	సరిగమపదనిస	।	సనిదపమగరిస
2. కళాభరణం	సగరిగమపనిదని	।	దపమగరిసనిస
3. జటాధరి	సగరిమపదనిస	।	సనిదపగరిస
4. తపస్విని	సగమపనిస	।	సనిదపమగస

రిషభప్రియ (రతిప్రియ)

రిషభప్రియ 62వ మేళకర్త 11వ రుద్రచక్రం లో 2వ మేళం శ్రీప్రస్తారం ంపూర్ణం .

స్వరస్థానాలు స, ప. గాక. చరి అంగా. ప్రమ శుద్ధై, కైని

స	.	రి	.	గ	. .	మ	ప	ద	.	ని	.	స

పూర్వాంగం కళ్యాణి స్వరాలు ఉత్తారాంగం తోడిస్వరాలు ఈ మేళంలో న్నాయి

పూర్వాంగ ఉత్తరాంగాలు కలిపిపాడాలి,

ఇది ఈనాటివరకు ప్రసిద్ధరాగం కాకపోయినా ఏనాటికైనా ప్రసిద్ధం కావడం న్యం. మహిమ దక్కించుకోవయ్యా అనే త్యాగరాజస్వామివారి కృతి ద్వారా ఈరాగం సిద్ధం కావడానికి ప్రారంభం అయింది.

వాది, గ్రహస్వరం స

సంవాదులు స — ప ; రి – ప ; ప – స

పాదనిదపమగరీ । సరిగారిసనిదసాద । దనిసా । గమపాపదనీదనీదపమ । మపదానిసా | రీగారిరీ | నరిసనీద నీదపమ | పమగారిగారిసా, | సారిగా పనిదనీద | దనిసా | ఈ ప్రయోగాలు ముఖ్యంగా పాడాలి.

వేంకటముఖి సంప్రదాయంలో ఈరాగం 'రతిప్రియ' రాగాంగం సంపూర్ణం షడ్జ పం ఎల్లప్పుడును పాడవచ్చును.

మూర్ఛన

స రి గ మ ప ద ని స

స ని ద ప మ గ రి సా

రచనలు

1.లక్ష్యగీతం కృపాకరి, త్రిపుట వేంకటముఖి

2.కృతి మారరతిప్రియ ఆది ముద్దుస్వామి దీక్షితర్

3.సంచారి మఠ్య సుబ్బరాయ దీక్షితర్

ఈరాగం యొక్క ప్రగ్రహం చేస్తే 11వ మేళం కోకిల ప్రియ వస్తుం

ఇందు జన్యంరాగమూర్ఛనలు

1.రత్నభాను సరిమగరిమపనిదనిస సనిదపమగరిస

2.కనకనానామణి. సరిగరిమపదనిస సనిదపమగరిస

3.రుచిరమణి సగమపదనిదస సదపమగరిస

4.విజయగోత్రారి సరిగమపదనిస సనిదపమగారిస

5.శుద్ధసారంగ సగమపనిస సదపమగరిస.

రీతిగౌళ

రీతిగౌళ 22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం. ఒకప్పుడు ఈ రాగం 20వ మేళకర్త జన్యంగా వాడుకలో ఉందని లక్షణగ్రంథాల్లో ఉన్నది. కాని ప్రస్తుతం లక్ష్యం మారింది కనుక లక్షణం కూడా మారాలి ; మారింది.

ఉపాంగ రాగం అపురూప రాగం, కోమలమై, పాండితీ ప్రతిభకు ఆలవాలమైన రాగం. నిర్దుష్టమైన రూప, రసాలుకలిగిన రాగం. భక్తి రసప్రధానమైన రాగం. స్వరస్థానములు స, ప, గాక, చరి, సాగా ; శుమ ; చద్రై ; కైని.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

మూర్ఛన

ఆరోహణ 1. స గ రి గ మ ని ద మ ని ని సా

2. స గ రి గ మ ని ని సా

అవరోహణ 1. స ని ద మ గ మ ప మ గ రి స

2. స ని ద మ గ రి స

పంచమం (అరుదుగా ప్రయోగించబడుతుంది) అల్పం.

పంచమప్రయోగాలు పమగరిసా ॥ గమపామాగారిసా । సనిపనినిసా । సనిపాపానిదమ । పంచమప్రయోగాలలో అపురూపప్రయోగాలు పాదదమగమా । పానిదమా । పాసానిదమా । పగరిసనిదమా । పరిసనిదమా

నీదమా అను ప్రయోగంలో 'ద' దుర్బలస్వరం. అనగా నీనిదమా అనిపలుకుతుంది ఆవిధంగానే, గారిసా అనే ప్రయోగంలో రిషభం దుర్బలం అనగా గాగరిసా అనిపలుకుతుంది.

రిషభ ధైవతాలు కొన్ని సందర్భాలలో దుర్బల స్వరాలు. రి, ద, లు గ్రహన్యాసాలుకావు. గ్రహన్యాసాలు స ; మ ; ప ; స.

మూర్ఛనలో నిని జంటస్వరము ఉండుట ఈ రాగం విశేషం. గగమా నినిసా అన్నవి సమానప్రయోగములు

జీవస్వరములు గ, మ, ని,
వాదిస్వరం స.
గ్రహస్వరం స.
సంవాదులు స ప; రి ద ; గ ని ; మ స ; మ ని ; ప స .

ఉభయవక్రషాడవ సంపూర్ణ రాగం.

ఈ రాగముయొక్కనిడివి మంద్ర మధ్యమము వద్దనుండి తారపంచమము వరకు కలదు.

రాగాలాపన, స్వరకల్పన, పాడుటకు చాలా అనుకూలమైన రాగం. రక్తిరాగం. తగుమాత్రంగా పాడుటకు అనువైన చిన్న రాగం.

వర్జ్యరాగం, వక్రరాగం, వక్రషాడవ, సంపూర్ణరాగం.

రాగరంజక ప్రయోగములతో సంక్షిప్తరాగాలాపన.

గమగారిసా నిపనినిసా । ససనినీదమా । నినిసా । నిగారిగా । నిసగగమా ।
గమపామగారిసా । నిసగరిసా । గరిసనినీ నిసనినీదమా । నినిసానిసా । గగమాగారీ
నిసగగమా । గమనిదమా । నినిసా । నిసనినీప । నినిసా నిసగరిరిసా । నిసగగమా ।
గమగగారిసా । సనిరిసనిదపదనీదామా । నిదమా । గమాపానిదమా ।
గమపామగారిసా । నిసగరిసా । సనిరిసనిదమనినిసానిగారిసా ।

రచనలు

1. అటతాళవర్ణం వనజాక్షి.
2. జననీ చాపు సుబ్బరాయశాస్త్రి
3. నన్ను విడచి కదలకురా చాపు త్యాగరాజు
4. రాగరత్నమాలికచే రూపకం "
5. ద్వైతము సుఖమా ఆది "
6. తత్వమరియతరమా " శివన్.

రూపవతి

రూపవతి 72వ మేళకర్త పథకమునందు 12వ మేళకర్త రెండవ నేత్ర చక్రమునందు ఆరవ మేళరాగము. షట్పస్థానము.

స్వరస్థానములు.

స, ప, గాక, శురి, సాగా, శుమ, షద్రై, కాని.

స	రి	.	గ	.	మ	.	ప	.	.	ద	. ని	స

ఇందు షట్శృతి ధైవతము ఉండుటచే దీనిని వివాదిరాగము అందురు.

పూర్వాంగము తోడి, ఉత్తరాంగము నాట అనుకొని, స్వరస్థానములను స్వాధీనము చేసుకొని సాధకము చేసిన పాడుట సులభము.

వివాదిత్వము పోవుటకు, దీనిని ప్రత్యేకరూపము నిచ్చి పాడుటకు పూర్వాంగ ఉత్తరాంగ స్వరములు కలుపుచు, షద్రై, కాని, స్వరములు విడివిడిగా కలిపినప్పుడు ధైవతము దీర్ఘముగా ఒడిసిపట్టుచుపాడవలెను.

ఉదాహరణకు

సానిదాప । పాపదనిసా । పదపనిసా । సరిగమగామపా । దాపమగా । గమపదాప । పదాపనిస । పపదనీసా । నిసరిగమగారిస । సానిపదాప । పమగా గపమగారి సనిపదాపనిసా

వేంకటమఖి సంప్రదాయమున కూడా ఈ రాగమును రూపవతి అందురు. అసంపూర్ణ మేళకర్త.

మూర్ఛన

సరిమపసా సనిదనిపమగస

రచనలు

1. గీతము రమణీయాకృతి ఏక వేంకటముఖి.
2. తానము "
3. కృతి శ్రీకృష్ణం భజరే త్రిపుటి ముద్దుస్వామిదీక్షితర్
4. సంచారి ఆది సుబ్బరామదీక్షితర్.

జన్యరాగాలు

1. రౌప్యనగము సమపదనిస సదనిపమగరిస
2. ప్రతాపవసంతము సమరిగమపనిస సనిపమరిస
3. పూర్ణస్వరావళి సగమపదనిస సదనిదపమరిగస
4. భానుకోకిలం సమపదనిస సదనిపమగస
5. భోగవరాళి సరిగమపనిస సనిపమగరిస
6. రేఖావతి సరిగమపనిదస సనిదపమగరిస
7. సామకురంజి సగపదనిస సనిదనిపమగరిస
8. సోమభైరవి సరిగమపస ససాపదనిపమగరిస

రేగుప్తి

రేవగుప్తి లేక రేగుప్తి 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం

మూర్ఛన

ఆరోహణ స రి గ ప ద సా

అవరోహణ స ద ప గ రి సా

స్వరస్థానాలు స, ప, గాక, శురి, అంగా, శుధై.

స	రి	.	.	గ	.	.	ప	ద	.	.	.	స

ఉపాంగం వర్జ్యరాగం. మూర్ఛనలో, మ, ని, లేవు. ఔడవం

అపూర్వ రాగం. దీనికి భూపాలానికి 'గ' మాత్రం భేదం. దీనికి 'ని' అవరోహణలో చేరిస్తే భౌళి అవుతుంది.

వాది. స.

సంవాదులు స ప ; రి ద ; ప స.

జీవస్వరాలు రి, గ, ద

గ్రహన్యాసస్వరాలు స, రి, గ, ప, ద.

ఈ రాగం ఆధునిక యుగంలో అంతగా వాడుకలో లేదు చిన్నరాగం. మంచి రాగం. కరుణ భక్తిరసప్రధానమైనది ఉదయరాగం. సాయంకాలరాగం కూడాను.

రచనలు

1. నీవెరగనిదిలేదు ఆది అన్నమాచార్య

2. సదావినతసాదరే రూపకం దీక్షితర్

3. శరణభవగురుగుహం " "

4. గ్రహబలమేమి ఆది త్యాగరాజు.

24/4/94

About the Author

'Sangeetha Mahamahopadhyaya'
Dr. Nookala Chinna Satyanarayana
Principal S.V. Music College, Tirupathi

Gurus : Mother, Mangelampalli Pattabhiramayya garu, Dwaram Venkataswamy Naidu Garu, Dr. Pinakapanigaru.

Posts Held

Professor, Vijayanagaram Maharaja's Govt. Music College, Principal, Govt. Music Colleges : Secunderabad, Hyderabad, Vijayawada.

Professor & Head of the Dept. of Music Telugu University, Hyd

Honours, Titles etc.

Asthana Vidwan, T.T.D. Tirupati, S. V. Devasthanam, Pittsburgh, USA.
KanchiKamakoti Asthanam, Sangeetha Nataka Academy award,
Senior fellow of cultural Dept. Govt. of India.

Member

S. V. University Academic Senate, S. P. Mahila University Board of Studies.
Madras Music Academy, Chairman Board of Studies in Music, S. V. University.
Top Class Artist of AIR & T.V.

Titles

1. Sangeetha Maha Mahopadhyaya, 2. Sangeetha Sudharnava
3. Telugu Velugu, 4. Sangeetha Vidya Sagara, 5. Sangeetha Sudhakara
6. Gandharava Vidya Visaradha, 7. Lakshya Lakshana Marthanda

Books

Raga Lakshana Sangraham, Monograph on Tyagaraja's Pancha Ratnas
An Introduction to the Science of Art of Music

Innovations

Non Formal Education of Music.

International Professional Multi Tours

To

USA, Canada, U.K., Malaysia, Singapore